విశాలాంధ్ర చందా వివరాలు	ఏజెంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

VISALAANDHRA Phone No. 75301 **** Regd. No. H/V. 47

విశాలాంధ్ర

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌసుకు
కొత్త టెలిఫోను
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, చంద్రం బిల్డింగ్స్, విజయవాడకు కొత్త ఫోన్ నెం: 61529 ఏర్పాటు చేయబడింది. కనుక ఖాతాదారులందరు ఇకమీదట ఈ ఫోన్ద్వారా సంప్రదించ గోర్తాము.
మేనేజరు.

703437

సంపుటి 26 సంచిక 281 | విజయవాడ 6—2—1977 ఆదివారం | 8 పేజీలు 35 పైసలు

ఎంపిక చేసిన 33 మంది రాష్ట్ర కాంగ్రెస్ అభ్యర్థుల్లో 24 మంది పాతవారికి స్థానం

నరసరావుపేటనుండి శ్రీ బ్రహ్మానందరెడ్డి, గుంటూరు నుండి శ్రీ రఘురామయ్య, హనుమకొండ నుండి శ్రీ పి.వి.నరసింహారావు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 4

ఆంధ్ర ప్రదేశ్ లోని నరసరావు పేట నియోజకవర్గంనుండి కేంద్రహోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గుంటూరు నియోజకవర్గంనుండి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య హనుమకొండనియోజకవర్గంనుండి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావులు పోటీ చేసారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రస్తుత రాజ్యసభ సభ్యులు

కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ జి వెంకటస్వామి సిద్దిపేటనుండి పోటీ చేస్తారు

ఆంధ్రప్రదేశ్ నుండి రానున్న లోక్ సభకు పోటీచేసేందుకు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఈ క్రింది అభ్యర్థులను ఎంపిక చేసింది

నియోజకవర్గం	అభ్యర్థి	గతంలో ఆయన పోటీ చేసిన నియోజకవర్గం
1. శ్రీకాకుళం	బి. రాజగోపాలరావు	శ్రీకాకుళం
2. పార్వతీపురం (ఎస్ టి)	కె సి ఎస్ ఎస్ దేవ్	—
3 బొబ్బిలి	పి వి, జి రాజు	విశాఖపట్నం
4 విశాఖపట్నం	ద్రోణంరాజు సత్యనారాయణరావు	—
5 భద్రాచలం (ఎస్ టి)	శ్రీమతి రాధాబాయి ఆనందరావు	భద్రాచలం
6 అనకాపల్లి	ఎస్ ఆర్ ఎ. ఎస్ అప్పలనాయుడు	అనకాపల్లి
7 కాకినాడ	ఎమ్. ఎస్. సంజీవరావు	కాకినాడ
8 రాజమండ్రి	ఎస్. బి పి పట్టాభిరామారావు	రాజమండ్రి
9 అమలాపురం (ఎస్. సి)	కుసుమ కృష్ణమూర్తి	—
10 నర్సాపురం	అల్లూరి సుభాష్ చంద్రబోస్	—
11 ఏలూరు	కొమ్మారెడ్డి సూర్యనారాయణ	ఏలూరు
12 విజయవాడ	ప్రకటించలేదు	—
13 మచిలీపట్నం	మాగంటి అంకినీడు	గుడివాడ
14 ఒంగోలు	పులి వెంకటరెడ్డి	కావలి
15 గుంటూరు	కొత్త రఘురామయ్య	గుంటూరు
16 నరసరావుపేట	కాసు బ్రహ్మానందరెడ్డి	—
17 తెనాలి	మేడూరి నాగేశ్వరరావు	మచిలీపట్నం
18 బాపట్ల	పి ఎ ప్రసాదరావు	ఒంగోలు
19 నెల్లూరు (ఎస్ సి)	డి కామాక్షయ్య	నెల్లూరు
20 తిరుపతి (ఎస్ సి)	టి బాలకృష్ణయ్య	తిరుపతి
21 చిత్తూరు	పి నర్సింహారెడ్డి	చిత్తూరు
22 రాజంపేట	పి పార్థసారధి	రాజంపేట
23 కడప	ప్రకటించలేదు	—
24 హిందూపూర్	ప్రకటించలేదు	—
25 అనంతపూర్	ప్రకటించలేదు	—
26 కర్నూలు	కె విజయభాస్కరరెడ్డి	—
27 నంద్యాల	పి వెంకటసుబ్బయ్య	నంద్యాల
28 నాగర్ కర్నూలు (ఎస్ సి)	ఎమ్ భీష్మదేవ్	నాగర్ కర్నూలు
29 మహబూబ్ నగర్	జె రామేశ్వరరావు	మహబూబ్ నగర్
30 హైదరాబాదు	ప్రకటించలేదు	—
31 సికిందరాబాద్	ప్రకటించలేదు	—
32 సిద్దిపేట (ఎస్ సి)	జి వెంకటస్వామి	సిద్దిపేట
33 మెదక్	ప్రకటించలేదు	—
34 నిజామాబాద్	ఎం రామ్ గోపాల్ రెడ్డి	నిజామాబాద్
35 ఆదిలాబాద్	జి నర్సింహారెడ్డి	—
36 పెద్దపల్లి (ఎస్ సి)	వి తులసీరాం	పెద్దపల్లి
37 కరీంనగర్	ఎమ్ సత్యనారాయణరావు	కరీంనగర్
38 హనుమకొండ	పి వి నరసింహారావు	—
39 వరంగల్	ఎస్ బి గిరి	వరంగల్
40 ఖమ్మం	జలగం కొండలరావు	—
41 నల్లగొండ	ప్రకటించలేదు	—
42 మిర్యాలగూడ	ప్రకటించలేదు	—

నరసరావుపేటనుండి శ్రీ బ్రహ్మానందరెడ్డి పోటీకి వీలుగా శ్రీ మద్ది సుదర్శనం నిష్క్రమించారు

ఆంధ్రప్రదేశ్ లో 42 స్థానాలలో 33 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను కేంద్ర ఎన్నికలసంఘం నేటి సాయంత్రం ఎంపిక చేసింది

శ్రీ పి వి జి రాజు బొబ్బిలి నుండి పోటీ చేస్తారు గతంలో ఆయన విశాఖపట్నం నుండి పోటీ చేశారు

శ్రీ పి అంకినీడు ప్రసాదరావు బాపట్ల నుండి పోటీచేస్తారు గతంలో ఆయన ఒంగోలు నుండి పోటీ చేశారు

తెనాలి నుండి శ్రీ మేడూరి నాగేశ్వరరావు పోటీ చేస్తారు.

శ్రీ మాగంటి అంకినీడు బందరు నుండి పోటీ చేస్తారు గతంలో ఆయన గుడివాడ నుండి పోటీ చేశారు

టిక్కెట్లు లభించనివారు

ప్రస్తుత సభ్యులయిన క్రింది వారు జాబితాలో లేరు

శ్రీయుతులు బి ఎస్ మూర్తి [అమలాపురం], టి సత్యనారాయణ [పార్వతీపురం] కె కోదండరామిరెడ్డి [కర్నూలు] శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం) కె నారాయణరావు [బొబ్బిలి]. ఎం టి రాజు [నర్సాపురం], పి. గంగారెడ్డి (ఆదిలాబాదు).

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ జనతాపార్టీలో చేరారు.

శ్రీహరికోటలో "భూశాస్త్ర" పరిశోధనా ప్రాజెక్టు

తిరుపతి, ఫిబ్రవరి 5

ఇక్కడికి సమీపంలోని శ్రీహరికోటలో 'భూ జ్ఞాన పరిశోధన' ప్రాజెక్టును నెలకొల్పుతున్నారు

మూడు సంవత్సరాల కొరకు ఉద్దేశించిన ఈ ప్రాజెక్టుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రూ. 7 లక్షలు మంజూరు చేసింది

దీని అధిపతిగా శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ భూగర్భశాస్త్ర విభాగ రీడర్ డాక్టర్ ప్రసాద్ వుంటారు

విజయవాడ నుండి జనతాపార్టీ పోటీ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ ఫిబ్రవరి 5

విజయవాడ లోక్ సభ స్థానం నుండి జనతా పార్టీ పోటీ చేయనున్నది

విజయవాడ స్థానం తమకు చాలా బలీయమైనదని "ఇక్కడ విజయాన్ని తప్పనిసరిగా సాధిస్తామని" ఆ పార్టీ నాయకులు నేడిక్కడ తెలిపారు జనతాపార్టీ ఢిల్లీ సిటీ బ్యూరో సభ్యులు శ్రీ తుమ్మల చౌదరి, శ్రీ ముంకర సత్యనారాయణ శ్రీ కొమరగిరి కృష్ణమోహన్ రావులు నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్టిలో ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ లో 22 సీట్లు సాధించగలమని అన్నారు దాదాపుగా అన్ని సీట్లలో పోటీ చేస్తామని, ముక్కోణపు పోటీని సాధ్యమైనంతవరకు నివారిస్తామని వారు చెప్పారు.

మార్క్సిస్టు పార్టీ కొన్ని సీట్లు ప్రకటించిన సీట్లలో జనతా పార్టీ పోటీ చేయదా అని ప్రశ్నించగా తుది నిర్ణయం ఇంకా తీసుకొనలేదన్నారు ఈ నెల 9 వ తేదీకి జనతా పార్టీ జిల్లా సదస్సులు పూర్తి చేస్తామని విజయవాడలో త్వరలో ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం కాగలదని చెప్పారు.

సీట్ల పంపిణీపై కేరళ ఐక్యసంఘటన పార్టీలమధ్య చర్చలు

తిరువనంతపురం ఫిబ్రవరి 5

కేరళ ఐక్యసంఘటన పార్టీల మధ్య సీట్ల పంపిణీ విషయమై నిన్న తిరిగి చర్చలు ప్రారంభమయ్యాయి

మొదటి దఫా చర్చలు గత సోమవారం జరిగాక కొన్ని పార్టీల సమావేశాలు జరిగి తమ తమ వైఖరులను నిర్ణయించాయి

నిన్న కొచ్చిన్ లో జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు ఉన్నతస్థాయి నాయకుల సమావేశం చర్చలలో సాగిన పురోగతిని కూడా సమీక్షించింది

ఐక్యసంఘటన పార్టీల మధ్య ద్వివక్ష సంయుక్త సంప్రదింపులు జరుగుతున్నాయి

చర్చల పురోగతినిగురించి హోంమంత్రి శ్రీ కరుణాకరన్ ను ప్రశ్నించగా చర్చలు కొనసాగుతున్నాయని వచ్చే ఎన్నికల్లో ఐక్య సంఘటనపార్టీలు ఐక్యంగా నిలబడతాయని దృఢంగా తెలిపారు

కేంద్ర నాయకులతో చర్చించడానికి శ్రీ కరుణాకరన్ ఫిబ్రవరి 6 న ఢిల్లీ వెళతారు

ఐక్య సంఘటనపార్టీలు ఎన్నికల ప్రణాళికను సిద్ధంచేయుటకు పూనుకొన్నాయి

సంధానకమిటీ ఇందుకొరకు ఏర్పాటు చేసిన సబ్ కమిటీ నిన్న సమావేశమయ్యింది

ఇది ఇలావుండగా రెండు రోజులపాటు జరిగే మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం నేడు ప్రారంభమయ్యింది.

ప్రతిపక్ష పార్టీలమధ్య చర్చలనిర్ణయాలు ఆదివారం నాటికి తెలియ వచ్చును.

ప్రతిపక్షకూటమితో కొనసాగాలని నిర్ణయించుకొన్న ముస్లింలీగు అసమ్మతివర్గం నాయకులు మార్క్సిస్టు నాయకులతో ఇష్టాగోష్టి చర్చలు జరిపారు

కొత్తగా ఏర్పాటైన రాష్ట్ర జనతాపార్టీ, మార్క్సిస్టు నాయకులతోను, ఇతర ప్రతిపక్షాలతోను ఆదివారం చర్చలు జరుపుతుంది

జనతా పార్టీ, మార్క్సిస్టుల ప్రాథమిక చర్చలు

పశ్చిమ బెంగాల్ లో

కలకత్తా ఫిబ్రవరి 5

పశ్చిమ బెంగాల్ లో లోక్ సభ సీట్ల సర్దుబాటు విషయమై జనతాపార్టీ, మార్క్సిస్టు పార్టీలు నిన్న ఇక్కడ ప్రాథమిక చర్చలు జరిపాయి.

చర్చలు ప్రధానంగా, ముక్కోణపు పోటీని నివారించి మొత్తం 42 సీట్లకు కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోటీచేసే విషయంపైనా కేంద్రీకరింపబడినట్లు ఈ పార్టీల ప్రతినిధి ఒకరు చెప్పారు

ఫిబ్రవరి ఆరవ తేదీన తిరిగి చర్చలు జరుగుతాయని. సమావేశంలో శ్రీయుతులు జ్యోతిబాసు, ప్రమోద్ దాస్ గుప్తా అశోక్ ఘోష్ (ఫార్వర్డ్ బ్లాకు) జనతాపార్టీ తరపున శ్రీ మహిలదార్ శ్రీ అశోక్ కృష్ణ దత్ లు పాల్గొంటారని తెలిపారు.

శ్రీమతి నందినీశతపథిపై త్వరలో విచారణ కమిషన్

ఒరిస్సా ప్రభుత్వ నిర్ణయం

భువనేశ్వర్ ఫిబ్రవరి 5

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథిపై వచ్చిన వివిధ ఆరోపణలపై విచారణ జరిపేందుకు విచారణ కమిషన్ను ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది

1952 విచారణ కమిషన్ చట్టం క్రింద విచారణ కమిషన్ను నియమిస్తూ అధికార ప్రకటన త్వరలో వెలువడవచ్చునని తెలుస్తోంది

ప్రభుత్వ ప్రత్యేక విభాగం జరిపిన పరిశీలనల ఆధారంగా ఈ విచారణ కమిటీని నియమిస్తున్నారు.

ఎన్నికల ప్రచారానికి సంజయ్ కు పంజాబ్ కాంగ్రెస్ ఆహ్వానం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 5

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మొహీందర్ సింగ్ గిల్, ప్రధాన కార్యదర్శి శ్రీ సత్ పాల్ మిత్తల్ లు నేడు శ్రీ సంజయ్ గాంధీని కలుసుకుని పంజాబ్ లో కాంగ్రెస్ విజయావకాశాలను చర్చించారు

ఫిబ్రవరి 28 న పార్టీ ఎన్నికల ప్రచారానికి ప్రారంభోత్సవం చేయాల్సిందిగా వారు అందచేసిన ఆహ్వానాన్ని శ్రీ సంజయ్ గాంధీ అంగీకరించారు ఆరోజు ఆయన సంగ్రూర్, లూథియానా జలంధర్ హోషియార్ పూర్, అమృత్ సర్ లలో ప్రసంగిస్తారు.

7 గురు డిటెన్యూల విడుదల

ఖలీలాబాద్ ఫిబ్రవరి 5

జనసంఘ్ శాసన సభ్యులు శ్రీ చంద్రశేఖర్ సింగ్ తో సహా ఏడుగురు రాజకీయ డిటెన్యూలను నిన్న విడుదల చేశారు వీరిపై మీసా ఉత్తర్వులను తొలగించారు

నైనిటాల్ ప్రాంతంలో మంచు తుపాను

నైనిటాల్, ఫిబ్రవరి 5

నైనిటాల్ వినోదయాత్రా సరస్సు ప్రాంతమంతా నిన్న సాయంకాలం మంచు తుపానుకు గురైంది మంచు తుపాను రెండు గంటలు కురిసింది అనంతరం వడగండ్లతో కూడిన వర్షం కురిసింది ఆ ప్రాంతమంత మంచు మయమైపోయింది.

మొజాంబిక్ లో రొడీషియా దళాల విధ్వంసక చర్యలు

మపుటో ఫిబ్రవరి 5

మొజాంబిక్ విముక్తిసంఘటన (ఫ్రెలిమో) తృతీయ మహాసభ మొన్న ఇక్కడ ప్రారంభమయినందున రొడీషియా సైనిక దళాలు ఒక గనిని, రైల్వేస్టేషన్ను ధ్వంసంచేశాయి రొడీషియా దళాలు 10నెలల్లో జరిపినదాడుల్లో యిది 33వ దాడి

ఇయాన్ స్మిత్ పదాతిదళం మొన్న చికోలా ప్రాంతంలో ప్రవేశించి రైల్వేస్టేషన్ను ఒక గనిని భస్మీపటలంచేశాయి ఈ దాడిలో హెలికాప్టర్లు సాయుధ వాహనాలు కూడా పాల్గొన్నాయి ఈ సందర్భంగా ఇద్దరు మరణించారు. నలుగురికి గాయాలు తగిలాయి

రొడీషియా దళాల విధ్వంసకర చర్యల దృష్ట్యా మొజాంబిక్ లో నెలకొన్న పరిస్థితిపై మహాసభలో హాజరయిన 230 మంది రైతు కార్మిక, సైనిక ప్రతినిధులు, 37 మంది విదేశీ ప్రతినిధులు చర్చలు ప్రారంభించారు

1975 జూన్ 25 న మొజాంబిక్ స్వాతంత్ర్యం సాధించుకున్న విషయం పాఠకులకు తెలిసిందే

ఈ మహాసభలో చర్చించనున్న మొదటి అంశం వ్యవసాయ అభివృద్ధి మొజాంబిక్ లో 90శాతం రైతులే అందువల్ల దీనికి అత్యంత ప్రాధాన్యత యివ్వనున్నారు

అధ్యక్షుడు సమోరామిచెల్ ప్రారంభోపన్యాసం చేస్తూ, మొజాంబిక్ విప్లవానికి 'ఫ్రెలిమో' అగ్రగామి దళమని ఈ విప్లవ లక్ష్యం మార్క్సిస్టు లెనినిస్టు మహత్తర సూత్రాల మార్గ దర్శకత్వంలో కార్మిక, రైతాంగాధికారాన్ని అధికతరం చేయడమేనని అన్నారు.

అభ్యర్థుల విజయానికి తోడ్పడే దృష్టితో అన్నివర్గాలకు ఆమోదమైన నిర్ణయం

కాంగ్రెస్ పార్టీ జాబితా ఖరారుపై ముఖ్యమంత్రి వ్యాఖ్య

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు ఫిబ్రవరి 5

కాంగ్రెసు పార్టీ ఐక్యంగా పని చేసే విధంగా లోక్ సభ అభ్యర్థుల జాబితాను నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఢిల్లీనుండి యిక్కడకు రాగానే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించారు

రాష్ట్ర అభ్యర్థుల జాబితాను మా నలుగురం [బ్రహ్మానందరెడ్డి వెంగళరావు వి బి రాజు కాదేపల్లి ముసలయ్య] కూర్చొని సిద్ధంచేసిన 15 నిముషాలలోనే అధిష్టానవర్గం ముందు జాబితా నిర్ణయమైందని శ్రీ వెంగళరావు చెప్పారు

గత 20 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎన్నడూ ఇంత సామరస్య పూర్వకమైన లిస్టు తయారు కాలేదని ఐక్యంగా అభ్యర్థుల విజయానికై కృషి చేయడానికి యిది ఉపయోగకరమని ముఖ్యమంత్రి వెల్లడించారు

ఢిల్లీ నుండి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కేంద్రమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి రాష్ట్రమంత్రులు లెజిస్లేచర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు అంతా కలిసి ఈరోజు ఢిల్లీ నుండి ఒకే విమానంలో హైదరాబాద్ వచ్చారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి విమానాశ్రయం నుండి నరాసరి గుంటూరు బయలుదేరుతున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కేంద్ర మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి సంబంధించిన పలువురు మిత్రులు అభిమానులు మంత్రికి విమానాశ్రయంలో స్వాగతం పలికారు

విమానం దిగగానే ముఖ్యమంత్రి నేరుగా తన సన్నిహితులతో ఇంటికి చేరుకోగా శ్రీ బ్రహ్మానందరెడ్డి మరో కారులో తన సన్నిహితులతో అరగంట సమాలోచనలకై వెళ్ళారు

సచివాలయంలో శ్రీ వెంగళరావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పెండ్ల ప్రకటించకుండావున్న 9 సీట్లలో అభ్యర్థులనిర్ణయాన్ని 11 వ తేదీ వెల్లడిస్తామని తెలియచేశారు

ఒక ప్రశ్నకు జవాబుగా సర్దుబాట్లు ఏమయినా వుంటే సి పి ఐ తో తప్ప వేరేవాళ్ళతో వుండవని ముఖ్యమంత్రి వెల్లడించారు

అందుకు మేము సుముఖముతో వున్నామని కూడా శ్రీ వెంగళరావు తెలియచేశారు

ఎనిమిదవ తేదీ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం, పదవతేదీ ఉదయం కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ సమావేశం సాయంత్రం ఎ ఐ సి సి సమావేశంలో పాల్గొని అదే రోజు రాత్రికి తాను ఢిల్లీ చేరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

డిటెన్షన్లో వున్న కొందరు రాజకీయ ఖైదీల గూర్చి ప్రస్తావించగా, ఇప్పటికే చాలా మందిని వదలినట్లు తెలిపారు.

మార్క్సిస్టు పార్టీ యిటీవలి ప్రకటనను ప్రస్తావించగా అరెస్టు వారంట్లు వున్న వ్యక్తులు లొంగి పోయిన తర్వాతనే విడుదల సమస్య తేలుతుందని ఆయన అన్నారు

నక్సలైట్లను కూడా తమవారిగా ప్రకటించుకుంటే విడుదల ఎలా సాధ్యమని ముఖ్యమంత్రి ప్రశ్నించారు

జగ్ జీవన్, నందిని ఆరోపణల ఖండన

హైదరాబాద్ ఫిబ్రవరి 5

అత్యవసర పరిస్థితి విధింపుకు తాము పై అంత బాధ్యులమన్న విషయాన్ని విస్మరించి శ్రీ జగ్ జీవన్ రామ్, శ్రీమతి నందినీ శతపథి విమర్శించడమనేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు

ఆయన ఢిల్లీనుండి ఇక్కడికి తిరిగి వచ్చిన అనంతరం పత్రికలవారితో మాట్లాడుతూ అత్యవసర పరిస్థితి ప్రకటనకు విము [illegible] ఎలా పూరకారదని ప్రశ్నించారు

అత్యవసర పరిస్థితిక్రింద విశేషాధికారాలను వినియోగించే విషయంలో ముఖ్యమంత్రులకే విచక్షణాధికారం ఇవ్వబడిందని, దాన్ని దుర్వినియోగం చేసుకుని ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రులు కొందరితోపాటు తన రాజకీయ ప్రత్యర్థులను శ్రీమతి శతపథి నిర్బంధించిందని ఆయన విమర్శించారు

"నేను యీ అధికారాన్ని దుర్వినియోగం చెయ్యలేదు నేను సంజీవరెడ్డిని అరెస్టు చేయించలేదుగదా" అని శ్రీ వెంగళరావు అన్నారు శ్రీ జగ్ జీవన్ రామ్ పార్టీ ఫిరాయింపు వల్ల ఆంధ్రప్రదేశ్ లో ఎలాంటి ప్రభావం వుండబోదని శ్రీ వెంగళరావు అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి గుంటూరు పయనం

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఉదయం ఢిల్లీ నుండి ఇక్కడికి చేరుకున్న కేంద్రమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విమానాశ్రయం నుండి నరాసరి విశాఖపట్నం విమానంలో విజయవాడకు బయలుదేరారు

విజయవాడ నుండి కారులో ఆయన గుంటూరు చేరుకుంటారు తిరిగి ఈరోజే సాయంకాలానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ చేరుకో గలరని తెలుస్తుంది (వి వి)

జాతీయ విముక్తి పోరాటాలకు వియత్నాం మద్దతు

అంగోలాకు టాన్ డక్ థాంగ్ సందేశం

హనోయ్ ఫిబ్రవరి 5

ఆఫ్రికాలోను, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో జరుగుతున్న జాతీయ విముక్తి పోరాటాలకు వియత్నాం తన మద్దతును ప్రకటించింది.

వియత్నాం, అధ్యక్షుడు టాన్ డక్ థాంగ్ అంగోలా అధ్యక్షుడు అగస్టినో నెటోకు శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన సందేశంలో పై విషయం తెలిపారు.

సంపద్ భాగ్యాలతో నిండిన అంగోలా నిర్మాణంలో ఆ దేశ ప్రజలు అనేక విజయాలు సాధించ గలరన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు

స్వాతంత్ర్యానికై అంగోలా ప్రజలు ప్రారంభించిన సాయుధ పోరాటం 16 వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన నిన్న శుభాకాంక్షలు తెలిపినట్లు అధికార పార్టీ పత్రిక నాన్ దాన్ పేర్కొంది.

ది విజయలక్ష్మి ఇంజనీరింగ్స్ కోయంబత్తూరువారి తయారీ
19.7 నూతన కానుక "సుజాత" కంఫర్ట్ మిని స్కూటరు 50 సి సి.
మమ్ములను ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్సుగా నియమించారని తెలియజేయుటకు సంతసిస్తున్నాము

ధర: రు 2,752/- మాత్రమే
స్థానిక పన్నులతో సహా



జాతీయరంగంలో అసాధారణ సృష్టి
- వాడటంసులభం సుఖమైనప్రయాణం
- ధర తక్కువ మన్నిక ఎక్కువ
- 1 లిటరు పెట్రోలు 60 కి మీ వచ్చును

జిల్లాలవారీ ఏజన్సీ వివరములకై నేడే క్రిందివారితో సంప్రదించండి
సూర్యా ఆటో ఏజన్సీస్
కాల్ గ్యాస్ ఎదుట
మ్యూజియం రోడ్ విజయవాడ 520 002

విశాలాంధ్ర

1977 ఫిబ్రవరి 6 ఆదివారం

రైతులపై అదనపు భారాలు

మూలిగే నక్కపై తాటికాయ చందంగా వున్నది రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో రైతులకు రెవిన్యూ అధికారులు చెలాయిస్తున్న జబర్దస్తీ చూస్తుంటే. ఒక ప్రక్క అతివృష్టి, యింకొక ప్రక్క అనావృష్టితో సతమతమైన యింకా కొన్నిచోట్ల ప్రకృతి వైపరీత్యాల ఫలితాలకు తట్టుకోలేక పూర్తిగా దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవల్సిందానికి బదులుగా యిలాంటి జబర్దస్తీలు జరపడం, తాఖీదులు పంపించడం శోచనీయం.

గుంటూరు జిల్లా పల్నాడు, నర్సరావుపేట సత్తెనపల్లి, వినుకొండ తాలూకాల్లో రైతులు అక్రమంగా గండ్లుకొట్టి నీరు పెట్టుకొని పంటలు పండించారన్న ఆరోపణతో రెవిన్యూ అధికారులు జరిమానాలు వసూలుచేసేందుకు తాఖీదులు పంపించారు. నాలుగు సంవత్సరాల క్రితం అక్రమ సాగు చేసినందుకు యిప్పుడు జరిమానాలు చెల్లించాలని పట్టుబడుతున్నారు. జరిమానాలు ఐదేండ్ల వరకు వున్నట్లు కూడా రైతుసంఘ ప్రతినిధులు తెలియచేస్తున్నారు. ప్రత్తి, వేరుశనగ, మిరప లాంటి వాణిజ్య పంటలకు కాల్వలకు గండ్లుకొట్టి నీరుపెట్టుకోవాల్సిన అవసరం లేదని నెత్తిన నోరుపెట్టుకొని రైతాంగం ఒక ప్రక్క చెబుతున్నా విజ్ఞప్తులు పంపుకొంటున్నా అధికారులు మొండివైఖరితో వున్నారు. తక్షణం ఈ జబర్దస్తీని విరమించాలి

రాష్ట్రంలో యిటీవల సంభవించిన తుపాను, అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా కొన్నిచోట్ల రుణాల వసూలు శిస్తు రెమిషన్ తదితర చర్యలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాని అలాంటి చోట్ల రుణాల వసూలుకై ఆదేశాలు యివ్వబడినట్లు తెలుస్తున్నది. ఆ విధంగా రైతాంగాన్ని వేధించుకున్నట్లు కూడా భావించబడుతున్నది. అలాగే శిస్తురెమిషన్ వగైరా విషయాలలో కొంత అస్తవ్యస్త పరిస్థితి ఏర్పడింది. పంట నష్టం అంచనాలు తక్కువ చేయడం మొదలైనవి జరుగుతున్నాయి. అందువల్ల సహేతుకమైన దృష్టితో ఈ వసూళ్ళ కార్యక్రమాలను చేబట్టవలసి వుంది.

దీనితో పాటు పొగాకు వంటి వాణిజ్య పంటలకు యీ సంవత్సరం పెద్దఎత్తున దెబ్బతగిలింది. పొగాకు రైతు యీనాడు తీవ్రమైన నష్టానికి గురై రాబడి మాట అటుంచి ఖర్చులు రానివారు అధిక సంఖ్యలో వున్నారు. వారికి గిట్టుబాటు ధర యిచ్చి వారిని ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది కేంద్ర ఎక్సైజ్ సుంకం క్రింద రు. 300 కోట్లు, విదేశీ మారక ద్రవ్యం రూపంలో 100 కోట్లు, మొత్తం నాలుగు వందల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయాన్ని సమకూర్చిపెట్టే, ఈ ప్రాముఖ్యత గల వాణిజ్య పంటపై చిన్నచూపు ఏ విధంగా సమంజసమైనది కాదు. అదే విధంగా యితర వాణిజ్యపంటల విషయంలో కూడా ప్రభుత్వం తగు విధంగా సహాయక చర్యలు అందచేయాల్సిన అవసరం వున్నది.

పోతే ఈనాడు తీవ్ర కరువుపరిస్థితులకు నిలయమై వలసలు వెళ్ళేంత ప్రమాద స్థాయిలో వున్న కొన్ని రాయలసీమ జిల్లాలలోని ప్రాంతాలకు అత్యవసర ప్రాతిపదికపై సహాయక చర్యలు గైకొనాల్సిన అగత్యం లేకున్నది పనులు లేక, తిండి లేక, నీరు లేక నకనకలాడు అతి దయనీయమైన, భయంకరమైన పరిస్థితులలో కొట్టమిట్టాడుతున్న వ్యవసాయ కార్మికులను, రైతాంగాన్నితక్షణం ఆదుకోవాల్సినఅవసరం ఎంతైనా వున్నది. ప్రభుత్వం యిదివరకు ప్రారంభించి అమలుజరుపుతున్న సహాయక కార్యక్రమాలన్ని ఉధృతం చేసి వారికి కొంత ఉపశమనం కలిగించాలి.

142 మంది కమ్యూనిస్టు డిటెన్యూల విడుదలకు ఉత్తర్వు

లక్నో ఫిబ్రవరి 5

ఉత్తర ప్రదేశ్‌లో మీసా క్రింద నిర్బంధించబడిన కమ్యూనిస్టుపార్టీకి చెందిన 142 మంది రాజకీయ డిటెన్యూలను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి శ్రీ నారాయణ్ దత్ తివారీ ఉత్తర్వులు జారీ చేశారు.

181 మంది రాజకీయ డిటెన్యూలను నిన్న రాత్రి విడుదలచేస్తారు. ఇప్పటికే ఉదయం 125 మందిని విడుదల చేయడం జరిగింది.

నిన్న విడుదల చేయబడిన 65 మందితో సహా మొత్తం 518 మంది డిటెన్యూల విడుదలకు ఉత్తర్వులు జారీచేయబడ్డాయి.

కళ్యాణిఖని గనిలో పైకప్పు కూలి ఒకరి మృతి

బెల్లంపల్లి, ఫిబ్రవరి

కళ్యాణి ఖని బొగ్గు గని 5 ఇంక్లైన్‌లో ఫిబ్రవరి ఒకటవ తేదీన పైకప్పు కూలి పోవడంవల్ల రెండవ షిఫ్టులో పని చేస్తున్న వారిలో శ్రీ మెక్క పోచం మృతి చెందాడు. శ్రీ కటారి రాజిరెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు

రవీంద్రఖని కూడా 3 వ ఇంక్లైన్‌లో పైకప్పు కూలి ఫిబ్రవరి 2వ తేదీన శ్రీ కె పోచయ్య మృతి చెందాడు

ఇదే కళ్యాణి ఖని గనిలో గత సంవత్సరం ఆరుగురు కార్మికులు మృతి చెందారు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు ఈ విషయంలో దర్యాప్తు జరిపించాలని వర్కర్లు యూనియన్ డిమాండ్ చేసింది. (వి.వి.)

తమిళనాడు పాల కార్పొరేషన్‌కు లాభం

మద్రాసు ఫిబ్రవరి 6

తమిళనాడు పాలఅభివృద్ధి కార్పొరేషన్ మొదటిసారిగా 1975 76 సంవత్సరంలో రు 13 13 కోట్ల వ్యాపారం చేసి రు 24 75 లక్షల లాభం పొందింది. ప్రస్తుత సంవత్సరంకూడా ఈ లాభం రావచ్చునని భావిస్తున్నారు. తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ వి. కార్తికేయన్ పై విషయం తెలిపారు.

కార్పొరేషన్ మిల్కుడేర్‌ను ప్రారంభోత్సవం చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 2 42 లక్షల మంది పాల వ్యాపారుల వద్ద పాలుకొని రు. 6.4 కోట్లు చెల్లించామన్నారు.

రైతులకు చెల్లించే పొగాకు ధర పెంపు

గుంటూరు జనవరి 4

రైతులకుచెల్లించు పొగాకుధర పెంచుతూ నిన్న ఇక్కడ జరిగిన పొగాకుబోర్డు సమావేశం నిర్ణయించింది.

పొగాకుబోర్డు ఆఫీసులో కంపెనీలు, రైతు ప్రతినిధుల సమావేశం బోర్డు చైర్మన్ శ్రీ మురళీధరరావు, ఉపాధ్యక్షులు శ్రీ వి.వి. శివయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో కంపెనీల తరఫున ఇండియన్ టుబాకో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు బలిరామరాజు, రాఘవన్, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు. రైతుల తరఫున రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్య, పశ్చిమ గోదావరి జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణ, భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ శ్రీమంతుల గోపాలరావు, ఖమ్మంజిల్లా పొగాకు రైతు నాయకులు శ్రీ వేముల నాగేశ్వరరావు, గుంటూరుజిల్లా రైతు నాయకులు శ్రీ వానిరెడ్డి మల్లిఖార్జునరావు, శ్రీ వల్లూరి గంగాధరరావు పాల్గొన్నారు.

గత నెల 25 వ తేదీన జరిగిన సమావేశ నిర్ణయాలకు విరుద్ధంగా కంపెనీలు ఏకపక్షంగా ధర నిర్ణయించి కొనుగోలు ప్రారంభించినందుకు నిరసన తెలియచేస్తూ 1 వి గ్రేడ్‌కు రు. 1 00 లు, 4 సి గ్రేడ్‌కు రు. 1400 లు ధర నిర్ణయించాలని కోరుతూ, ఈ ధరలు కోరడం ఎలా సక్రమమయ్యిందో లెక్కలతోసహా శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణ వివరించారు. ముందుగా కొన్న పొగాకుకు పెరిగిన ధర ఇవ్వాలని, దక్షిణ ప్రాంతానికి ఉత్తర ప్రాంతానికి ఉన్న రు. 30 తేడాను రద్దుచేయాలని కూడా ఆయన కోరారు.

ఆ ప్రతిపాదనను బలపరుస్తూ శ్రీ పూల సుబ్బయ్య, శ్రీ శ్రీమంతుల గోపాలరావులు మాట్లాడారు.

కంపెనీల తరఫున శ్రీ బలిరామరాజు మాట్లాడుతూ ఏకపక్ష నిర్ణయంచేసి మార్కెట్ తెరచుట పొరపాటని అంగీకరించారు. అయినా రైతు ప్రతినిధులు కోరిన ధర ఎగుమతి కనీస ధరలకు అనుగుణంగాలేదని వాదించారు. ఆ వాదనను శ్రీ అప్పయ్య ప్రభృతులు బలపరుస్తూమాట్లాడారు. ముందు కొన్న పొగాకుకు పెరిగిన ధరను ఇచ్చుటకు అంగీకరించారు.

పై చర్చల ఆధారంగా కంపెనీల తరఫున శ్రీ బలిరామరాజు, రైతుల తరఫున శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణతో సంప్రదించి ధర నిర్ణయిస్తామని ప్రకటించారు. దానిని సమావేశం ఏకగ్రీవంగా అంగీకరించింది.

సాయంత్రం బోర్డుచైర్మన్ శ్రీ మురళీధరరావు, వైస్ చైర్మన్ శ్రీ శివయ్య శ్రీయుతులు బలిరామరాజు, గోపాలకృష్ణలతో చర్చించి, ఎగుమతిధరల ప్రాతిపదికగా లెక్కచూచి 1 వి గ్రేడ్ క్వింటాల్ రు 965, 4 సి, గ్రేడ్ క్వింటాల్ రు. 1200 లుగా నిర్ణయించారు.

ఈ ధరలను అమలుపరచాలని, గతంలో కొన్న ధరలో తేడాను రైతులకు చెల్లించాలని, దక్షిణ, ఉత్తర ప్రాంతాలకు ధరలో 1 వి. గ్రేడ్‌కు ఉన్న తేడాను రు. 30నుండి రు. 10 కు తగ్గించాలని నిర్ణయించింది.

వీటిని అమలు పర్చని కంపెనీలపై చర్యతీసుకోవడం జరుగుతుందని బోర్డు ప్రకటించింది

ఉత్తరప్రదేశ్‌లో వెయ్యి దరఖాస్తులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

ఉత్తరప్రదేశ్‌లోని 85 స్థానాలకు దరఖాస్తుచేసిన వెయ్యిమంది అభ్యర్థులజాబితాను కేంద్ర ఎన్నికల కమిటీకి నేడు సమర్పించారు.

రాష్ట్ర శాసనసభలోని మరో ఇద్దరు ఇండిపెండెంట్ సభ్యులు కాంగ్రెస్‌లో చేరారని పి. సి. సి. అధ్యక్షులు శ్రీమతి మొహిసీనా కిద్వాయ్ చెప్పారు. నిన్న 20 మంది చేరిన విషయం విదితమే. దీనితో 425 మందిగల శాసన సభలో కాంగ్రెస్ బలం 259 కి పెరిగిందని ఆమె అన్నారు.

రాష్ట్రానికి చెందిన రద్దయిన లోక్‌సభలో కాంగ్రెసు సభ్యులు శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు పి.సి.సి.సభ్యుల సమావేశం రేపు రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ గృహంలో జరుగుతుంది ఈ సమావేశంలో శ్రీమతి గాంధికి తోడ్పాటు ప్రకటిస్తారని శ్రీమతి మోహిని చెప్పారు.

పశ్చిమబెంగాల్ అభ్యర్థుల ఎంపికపై ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

కాంగ్రెసుపార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకులు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలియవచ్చింది.

పశ్చిమ బెంగాల్ జాబితాపై రాష్ట్రనాయకులతో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బారువా నేడిక్కడ చర్చలు జరిపారు.

సమావేశానికి హాజరైన వారిలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అరుణ్ కుమార్ మొయిత్రా, కేంద్ర మంత్రులు శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ, శ్రీ ప్రణాబ్ ముఖర్జి, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శులు శ్రీ వి. బి. రాజు, శ్రీమతి పూరబి ముఖర్జి వున్నారు.

పశ్చిమ బెంగాల్ జాబితా పరిశీలన నేడే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ రేపు సమావేశం కాకపోవచ్చునని ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు నేటి రాత్రి తెలియ జేశారు.

ఆదివారంనాడు పశ్చిమ బెంగాల్ జాబితాను పరిశీలించవచ్చునని తెలిసింది.

శిల్పులకు సన్మానం

విజయవాడ, ఫిబ్రవరి 4

దారు, శిలా, ఇనుము, కంచు స్వర్ణ పంచ శిల్పులను విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యాన ఫిబ్రవరి 1న సన్మానించారు. సన్మానసభకు డా॥ శేఖర్ అధ్యక్షత వహించారు. విజయవాడ ప్రభుత్వ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డా॥ ఎ.వి యల్. నరసింహారావు సభను ప్రారంభిస్తూ పంచశిల్పములను గురించి, సన్మానించబడిన వారి నిపుణత గురించి వివరంగా వివరించారు.

శ్రీ తరిమి మల్లిఖార్జునరావు, శ్రీ సిహెచ్. రాఘవాచారి, డా॥ పి. ఎ. ఆచారి మొదలగు వారు సంప్ర నిర్మాణం, పథావేదిక అయిన వ్రతం నిర్మాణం గూర్చి ఉపన్యసించారు.

సన్మానించబడిన పంచ శిల్పులు శ్రీయుతులు జి. గున్నరాజా ఆచార్యులు, ఆర్. కామరాజాచార్యులు, ఆర్. సోమరాజాచార్యులు. వి. అప్పలాచార్యులు, జి. రామబ్రహ్మాచార్యులు ఉచితరీతిన సమాధానమిచ్చారు. శిల్పులను శాలువలతో సత్కరించారు.

శ్రీ జి గోపాలకృష్ణ వందన సమర్పణతో సభ ముగిసింది. (వి. వి.)

విజయవాడ సీటుకై జనతాపార్టీ అభ్యర్థి

విజయవాడ, ఫిబ్రవరి 4

విజయవాడ పార్లమెంట్ సీటుకు జనతా పార్టీ అభ్యర్థిగా న్యాయవాది శ్రీ వై. వి. హనుమంతరావును నియమించాలని డాక్టర్ ప్రకాశచంద్ర శతపథి అధ్యక్షతన నేడు జరిగిన స్థానిక జనతాపార్టీ కార్యకర్తల సభ కోరింది.

స్వాతంత్ర్యయోధుడు మల్హోత్రా మృతి

భోపాల్, ఫిబ్రవరి 4

ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు, కీ॥ శే॥ లాలాలజపతిరాయ్ సహచరుడైన శ్రీ కిషన్ మల్హోత్రా (91 సం॥) నిన్న ఇక్కడ మరణించారు.

రు. 620 లక్షలతో విజయవాడ మున్సిపాలిటీ బడ్జెట్:

● అభివృద్ధి పనులకు
● అధిక కేటాయింపు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ ఫిబ్రవరి 4

రు. 620 లక్షల ఆదాయంతో, రు. 597 లక్షల వ్యయంతో విజయవాడ మున్సిపాలిటీ బడ్జెట్‌ను స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి నేడిక్కడ విడుదలచేశారు.

బలహీనవర్గాలు నివసించే ప్రాంతాల అభివృద్ధికి రు. 73 లక్షలు కేటాయించటం కాల్వగట్లపై నివసించేవారికి ప్రత్యామ్నాయస్థలాలుచూపేందుకై పాయకాపురంలో 150 ఎకరాలు స్వాధీనం చేసుకునేందుకై రు. 63 లక్షలు కేటాయించటం, రోడ్లు నీటి సరఫరా యితర అభివృద్ధి కార్యక్రమాలకై గతంలో ఎన్నడూ లేనంతగా నిధులు కేటాయించటం యీ బడ్జెట్ ప్రత్యేకత.

విజయవాడ మున్సిపాలిటీ, రాష్ట్రవిద్యుత్ బోర్డు వివాదం పరిష్కారమై దాదాపు రు. 87 లక్షలు లభించగలదని మున్సిపాలిటీ భావించింది. అయితే ఈ నిధులు వెంటనే లభించనందువల్ల బడ్జెట్‌ను కుదించినట్లు, ఈ నిధులు కూడా లభిస్తే అభివృద్ధి కార్యక్రమాలకై మరింతగా కేటాయించగలమని శ్రీ రెడ్డి పత్రికా విలేకరులకు తెలిపారు.

బడ్జెట్ కేటాయింపులు ఈ క్రింది విధంగా వున్నాయి.

నీటి సరఫరాకు రు. 71 లక్షలు

నీటి సరఫరా స్థితిని మెరుగుపరిచేందుకై యీ సంవత్సరం రు. 71 లక్షలు కేటాయించింది.

రు. 142 లక్షలు

ప్రస్తుత రోడ్లను వెడల్పు చేయటానికి, పెద్దపెద్ద రోడ్లు కలపటానికి, కొత్తరోడ్లను వేయటానికి రు. 142 లక్షలు కేటాయించింది.

ఒక్క పాంటిమూర్తి రోడును అభివృద్ధి చేయటానికే రు. 5 లక్షలు కేటాయించింది.

మార్కెట్ల నిర్మాణం

అరండల్‌పేట స్థలం వద్ద మార్కెటింగ్ కాంప్లెక్సు మొదటిదశ నిర్మాణానికి రు. 15 లక్షలు, వెలిదండ్ల హనుమంతరాయపాఠ్య వద్ద షాపుల నిర్మాణానికి రు. 10 లక్షలు కేటాయించింది.

గోవిందరాజులు నాయుడు మార్కెట్‌లో షాపు రూముల నిర్మాణానికి రు. ఒక లక్ష, మహంత్ మార్కెట్‌లో షాపు రూముల నిర్మాణానికి రు. ఒక లక్ష, పూర్ణానందం పేటవద్ద మార్కెట్ నిర్మాణానికి రు. ఒక లక్ష, స్టేడియంలో షాపుల నిర్మాణానికి రు. మూడు లక్షలు కేటాయించ బడింది.

గృహ నిర్మాణం

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకై రు. 370 వేలతో విద్యాధరపురంలో 60 యిళ్ళతో క్వార్టర్లు, గుడిసెలలో నివసించే వారికై కస్తూరిబాయిపేటలో రు. 3 లక్షలతో క్వార్టర్లు నిర్మిస్తారు.

మురికిపేటల అభివృద్ధి

మురికిపేటల అభివృద్ధికై రు. 20లక్షలు భూమిస్వాధీనంకై రు. 23.5 లక్షలు కేటాయించింది.

ఈతకొలను

జింఖానా గ్రౌండ్స్‌లో రు. 3 లక్షలతో ఈత కొలను నిర్మిస్తారు.

పార్కుల అభివృద్ధికై రు. 70 వేలు, ఇండోర్ స్టేడియం నిర్మాణంకై రు. 5 లక్షలు, తుమ్మలపల్లి ఆడిటోరియంకై రు. 4 లక్షలు, ఇంద్రకీలాద్రి కొండపై చెట్లు వేయటానికై రు. 2 లక్షలు, స్టేడియం అభివృద్ధికై రు. 190 వేలు, పార్కుల అభివృద్ధికై రు. 70 వేలు కేటాయించారు.

కాల్వలను అందంగా తీర్చే కార్యక్రమానికి రు. ఒక లక్ష కేటాయించారు. అధిక నిధులు లభిస్తే మరింతగా కేటాయిస్తామని శ్రీ రెడ్డి చెప్పారు.

పబ్లిక్ లెట్రిన్ల నిర్మాణంకై రు. 3.5 లక్షలు కేటాయించారు.

మరో రెండు వంతెనలు

పట్టణంలో ప్రస్తుతం నిర్మాణంలోవున్న 5 వంతెనలుగాక పది లక్షలతో మరో రెండు వంతెనలను నిర్మిస్తారు. సింగునగర్, సత్యనారాయణపురంలను కలుపుతూ ముత్యాలంపాడు వద్ద ఒక బ్రిడ్జి, మున్సిపల్ కార్యాలయం ఎదుట కాల్వపై ఒక వంతెన నిర్మిస్తారు.

మున్సిపల్ పాఠశాలల్లో పర్నిచరు సమకూర్చటానికి రు.410 వేలు కేటాయించారు.

విద్యుత్‌శ్మశాన వాటిక

ఒక లక్షరూపాయలతో విద్యుత్ శ్మశాన వాటికను నిర్మిస్తారు.

మున్సిపల్ కార్యాలయంలో రెండవ అంతస్తు నిర్మాణాన్ని రు. 5 లక్షలతో చేపట్టనున్నారు.

రు. 4 లక్షల వ్యయంతో మెకానికల్ కంపోస్టు ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తారు.

ఆదాయం

రు. 210 లక్షలు ఆస్తి పన్ను నుండి రు. 91 లక్షలు వినోదపన్నునుండి, రు. 31 లక్షలు మార్కెట్లు, షాపుల నుండి, రు. 17 లక్షలు నీటి పన్ను నుండి రావచ్చని భావించ బడుచున్నది.

అజిత్‌సింగ్‌నగర్ కాలనీ అభివృద్ధికై రు. 35 లక్షల రుణం, యితరంగా రు. 50 లక్షల రుణం లభించవచ్చని భావించబడుతున్నది.

కేరళ జనతాపార్టీ

తిరువనంతపురం, ఫిబ్రవరి 4

శ్రీ కె. చంద్రశేఖరన్ అధ్యక్షతన కేరళ జనతాపార్టీ నేడు ఏర్పడింది

22 మంది సభ్యులుగల రాష్ట్ర కమిటీ, ఎనిమిది మందితో స్థాయీ సంఘం యేర్పడినాయి ఇతర పార్టీలలో సర్దుబాట్ల విషయమై 6 వ తేదీనుండి స్థాయీ సంఘం చర్చిస్తుంది.

తమిళనాడులో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికను [illegible] వదిలివేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ నేడు తీర్మానించింది.

అభ్యర్థుల ఎంపికకై రాష్ట్ర కార్యవర్గం నియమించిన ఏడుగురు సభ్యుల ఉపసంఘం పై నిర్ణయం తీసుకుంది. 7-8 తేదీల్లో తమిళనాడు జాబితాను కేంద్ర ఎన్నికల కమిటీ పరిశీలిస్తుంది.

ఉపసంఘం సభ్యులు చర్చలకై రేపే ఢిల్లీ వెళ్తున్నారు.

జమ్మూ ప్రాంతంలో మూడు స్థానాలకు, అనంతనాగ్ లోయలో ఒక స్థానానికి తాము పోటీ చేస్తామని జమ్మూ కాశ్మీర్ జనతా పార్టీ కన్వీనర్ శ్రీ రిషికుమార్ కౌశిక్ నేడు ప్రకటించారు.

ఓటర్ల రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపుకై విజ్ఞప్తి

ఓటర్ల రిజిస్ట్రేషన్ గడువును వారంరోజుల పాటు పొడిగించాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌ను కోరామని జనతాపార్టీ ప్రధాన కార్యదర్శులిద్దరూ నేడు ఢిల్లీలో చెప్పారు.

ఈ గడువు 5 వ తేదీతో ముగుస్తున్నది, జనతాపార్టీ ఎన్నికల ప్రణాళిక సోమవారం విడుదల చేస్తామని శ్రీ సురేంద్రమోహన్ చెప్పారు.

డి. ఎం. కె. సమావేశం

నాలుగు రోజులపాటు జరిగే డి. ఎం. కె పార్లమెంటరీబోర్డు సమావేశం నేడు మద్రాసులో ప్రారంభమయింది. 10 వ తేదీకి తుదిజాబితా ప్రకటిస్తారు.

ఏ పార్టీతో అవగాహన లేకపోతే 39 సీట్లకు పోటీ చేస్తామని డి. ఎం. కె. గతంలో ప్రకటించింది.

అభ్యర్థుల ఎంపికకై అఖిల భారత అన్నా డి. ఎం. కె. 8 వ తేదీన మద్రాసులో సమావేశ మవుతుంది.

నియోజక వర్గాలవారీ అంచనావేసి ఎన్ని స్థానాలు పోటీచేయాలో నిర్ణయించేందుకు జనతా పార్టీ రేపు సమావేశ మవుతుంది.

వివిధ పార్టీలతో వచ్చేవారం గవర్నర్ చర్చలు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి రూపొందించేందుకు వివిధ రాజకీయ పార్టీలతో వచ్చేవారం చర్చించాలని తమిళనాడు గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా భావిస్తున్నారు.

ఓట్ల లెక్కింపు మార్చి 20 వ ప్రారంభమవుతుంది. రాత్రికి అత్యధిక స్థానాల లెక్కింపు జరిగిపోతుంది. 21 కి లెక్కింపు పూర్తవుతుంది.

కొసిగిన్ - జగత్‌మెహతా భేటీ

మాస్కో ఫిబ్రవరి 4

ప్రధాని శ్రీమతి గాంధీ నాయకత్వంపట్ల తనకూ, తన దేశానికీ ఎంతో గౌరవం ఉందని సోవియట్ ప్రధాని కొసిగిన్ నేడు భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ జగత్ మెహతాకు చెప్పారు.

క్రెమ్లిన్‌లో వారిద్దరూ గంటసేపు సమావేశమయ్యారు. శ్రీమతి గాంధీ నాయకత్వాన ఇటీవలి సంవత్సరాలలో భారత్ బ్రహ్మాండమైన ప్రగతిని సాధించిందన్నారు. ఆమె అధికారంలోకొచ్చి ఎన్నో ఏళ్ళు గడవలేదు కాని పారిశ్రామిక, వ్యవసాయ తదితర రంగాలలో భారత్ విజయాలు ఘనమైనవన్నారు. భారత్ అంతర్జాతీయ ప్రతిష్ఠ పెరిగిందన్నారు.

ఎన్నో ఇబ్బందుల నెదుర్కొని సాధించినందువల్ల ఈ విజయాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని చెప్పారు. అపరిష్కృతంగాఉన్న తక్షణ సమస్యలను అధిగమించడంలో శ్రీమతి గాంధీ నాయకత్వాన ఉన్న భారత్ శక్తిపట్ల తనకు సందేహం లేదన్నారు.

గుజరాత్ అభ్యర్థుల ఎంపిక వాయిదా

అహమ్మదాబాదు, ఫిబ్రవరి 4

గుజరాత్‌లోని పార్లమెంటరీ నియోజక వర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపిక చేయటాన్ని వాయిదా వేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మాధవసింగ్ సోలాంకి యితర కార్యక్రమాలను చూస్తున్నందున వాయిదా వేశారు.

రేపు జాబితాకు తుది రూపం యివ్వటం జరుగుతుందని పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కాంతిలాల్ ఘియా తెలిపారు.

శ్రీ కేవల్ సింగ్

న్యూయార్క్, ఫిబ్రవరి 5

బహామాస్ కామన్‌వెల్త్‌లో భారత హైకమిషనర్‌గా తన నియామక పత్రాలను శ్రీ కేవల్‌సింగ్ [అమెరికాలో భారతరాయబారి] సమర్పించారు.

నాసావులో తాత్కాలిక గవర్నర్ జనరల్‌కు పత్రాల సమర్పణ సందర్భంగా శ్రీ సింగ్ ప్రసంగించారు. బహామాస్ కూడా వర్ధమాన దేశమేనని మరింత సమాన ఆర్థిక వ్యవస్థను కోరుతున్నదన్నారు.

రు. 28 లక్షల వ్యయంతో తిరుపతిలో స్టూడెంట్ సెంటర్

తిరుపతి, ఫిబ్రవరి 5

రు. 28 లక్షల ఖర్చుతో నాన్‌రెసిడెంట్ స్టూడెంట్ సెంటర్ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఆమోదించింది.

దీనివలన 600 మందికి పైగా విద్యార్థులు సౌకర్యం పొందుతారు. ఈ కేంద్ర నిర్మాణానికి యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ సాయమిస్తుంది.

తిరుమలలోని వెంకటేశ్వర దేవాలయం, దానికి 20 కిలోమీటర్ల దూరాన తిరుపతిలోని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్వార్టర్స్ మధ్య వైర్‌లెస్ కమ్యూనికేషన్ సిస్టమ్‌ను లక్ష రూపాయల వ్యయంతో నిర్మించాలని యిటీవల సమావేశమయిన ట్రస్టీ బోర్డు నిర్ణయించింది.

తిరుపతి పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నుండి కపిల తీర్థానికి రు. 16.46 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మించడానికి బోర్డు నిర్ణయించింది,

క్రీడాకారులకు రు. 5 వేల కప్‌లు

రాష్ట్రంలో ప్రతి ఏటా ఉత్తమ క్రీడాకారుడు, క్రీడాకారిణులకు రు. 5. వేల విలువగల రెండు కప్‌లు బహూకరించాలని దేవస్థానం క్రీడలబోర్డు నిర్ణయించింది. క్రీడలకు ప్రోత్సాహమిచ్చేందుకు ఈ నిర్ణయం చేశామని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి. ఎస్. రాజగోపాలరాజు చెప్పారు.

ఫిబ్రవరి 13 - 16 తేదీల్లో ఇక్కడ ప్రప్రథమంగా బాస్కెట్‌బాల్ టోర్నమెంట్స్ నిర్వహించనున్నారు. దీనిలో పాల్గొనేందుకు హైదరాబాద్, బెంగుళూరు, మద్రాస్, మహబూబాబాద్. గుంటూరు, రాయలసీమల నుండి అనేక టీములు అంగీకరించాయి.

హైదరాబాద్ అభివృద్ధికి రు. 1 కోటి 14 లక్షలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

పట్టణాభివృద్ధి పథకం కింద ప్రధాన నగరాల్లో 1976-77 కాలానికి రు. 1554 లక్షల రుణాన్ని ప్రణాళికా సాయంగా కేంద్ర వర్క్స్, హౌసింగ్ మంత్రిత్వశాఖ మంజూరు చేసింది.

ఇందులో మధ్య ప్రదేశ్‌కు రు. 210 లక్షలు వస్తుంది, దీన్ని భోపాల్, ఇండోర్ లపై వెచ్చిస్తారు.

బాధియాన్, కొచ్చిన్, హార్దిఖా, అహ్మదాబాద్‌లకు వేర్వేరు కేటాయింపులు జరిగాయి.

కాన్పూర్, హైదరాబాదులకు, యు. పి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు రు. 107లక్షలు, రు. 67 లక్షలనుకేటాయించాయి. షట్సూత్ర పథకం కింద వెచ్చించే మరో రు. 57 లక్షల మొత్తం హైదరాబాదుకు కేటాయించబడింది. (మొత్తం రు. 1 కోటి 14 లక్షలు)

కలకత్తా, బొంబాయి, మద్రాసుల అభివృద్ధికి రు. 400, రు. 325, రు 50 లక్షలు వరుసగా కేటాయించారు. మీరట్, గుర్‌గోవ్‌లకుకూడా పథకంవుంది.

వరంగల్‌లో బలహీనవర్గాలవారి రిక్షాలపై పన్ను రద్దు

వరంగల్ ఫిబ్రవరి 5

బ్యాంకులు, యితర ప్రభుత్వ సహకార సంఘాలు బలహీనవర్గాలకు రుణంగా ఇచ్చిన రిక్షాలపై వాహన పన్నును రద్దు చేయాలని వరంగల్ మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ బ్యాంకులకు పోలీసులకు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లకు తెలియచేస్తూ ఉత్తర్వు చేశారు

గత నెల 27 న బ్యాంకు వినియోగదార్ల సంఘం ఆధ్వర్యాన ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. రవీందర్ పై విధంగా కోరిన అనంతరం డిప్యూటీ కమిషనర్ దీనిని ఆమోదించారు.

వికాసం గోష్ఠి

బరంపురం ఫిబ్రవరి 5

గత నెల 30 వ తేదీన డాక్టర్ పుప్పల లక్ష్మణరావు అధ్యక్షతన బరంపురం వికాసం సాహితీ సమావేశం జరిగింది. "సాంఘిక సమస్యల్ని వ్యక్తిగత ఔదార్యం పరిష్కరిస్తుందా?" అనే విషయంపై సామూహిక చర్చ జరిపారు.

సాంఘిక సమస్యల్ని సంఘం పరిష్కరించగలదని, వ్యక్తిగత ఔదార్యాలు సమస్యల్ని పరిష్కరించలేవని సభ్యులంతా అభిప్రాయపడ్డారు.

నిరుద్యోగం, వరకట్నాలు, ముష్టివాళ్ళు మొదలయిన సమస్యలపై విశ్లేషణతో చర్చ ఆసక్తికరంగా సాగింది

కాళహస్తి బార్ అసోసియేషన్ నిరసన

చిత్తూరు, ఫిబ్రవరి 5

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకంలో కేంద్ర ప్రభుత్వం జస్టిస్ హెచ్. ఆర్. ఖన్నాను విస్మరించడం పట్ల కాళహస్తి బార్ అసోసియేషన్ నిరసన వ్యక్తం చేసింది.

అసోసియేషన్ యిటీవల సమావేశమై పై మేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

అనంతరం, సభ్యులందరూ కోర్టులను బహిష్కరించి ప్రధాన వీధులలో మౌనప్రదర్శన జరిపారు.

ఎంప్లాయీస్ యూనియన్ విజయానికి కృషి

రాజబహదూర్‌గౌడ్ విజ్ఞప్తి

కరీంనగర్, ఫిబ్రవరి 5

కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం జరుపుతూ, వారి కోర్కెల సాధనకు కృషి చేస్తున్న ఎ పి యస్ ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్‌కు వెరిఫికేషన్‌లో విజయాన్ని సాధించి చీలిక వాదులకు గుణపాఠం నేర్పించాలని ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

జనవరి 20 వ తేదీన కామారెడ్డిలో జరిగిన కరీంనగర్ బ్రాంచి కౌన్సిల్ విస్తృత సమావేశంలో శ్రీ రాజబహదూర్ గౌడ్ పాల్గొన్నారు.

వర్కిసు [illegible], నూతన స్కేళ్ళను సాధించుకునేందుకు కార్మికులందరూ ఐక్యంగా నిలబడాలని శ్రీ గౌడ్ పిలుపిచ్చారు.

ఈ సమావేశానికి కరీంనగర్ బ్రాంచి అధ్యక్షులు శ్రీ ఐ ఎ. ఖాన్ అధ్యక్షత వహించారు. 82 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో యూనియన్ కార్యదర్శి శ్రీ ఆండ్రు జోసెఫ్, కిషన్ ప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీ హరిహరరావు, పి ఎస్. అబ్రహాం, హైదరాబాదు స్టేట్ బ్రాంచి అధ్యక్షులు శ్రీ ఇస్మాయిల్ ఆలీ, బ్రాంచి కార్యదర్శి శ్రీ మారుతిరావులు పాల్గొన్నారు,

సమావేశం శ్రీ సి.ఎ ఖాన్ అధ్యక్షతన వెరిఫికేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. శ్రీయుతులు పి. లక్ష్మణరావు కమిటీ కన్వీనరుగా వుంటారు.

ముఖ్యమంత్రి నిధికి విరాళం

కందుకూరు, ఫిబ్రవరి 5

కందుకూరు టి ఆర్. ఆర్. ప్రభుత్వ కళాశాల ఎన్ ఎస్. ఎస్ యూనిట్ తరఫున ప్రిన్సిపాల్ శ్రీ ఫిలిప్ దేవదాసు ఇటీవల ముఖ్యమంత్రి తుపాను సహాయనిధికి రు. 2,200 విరాళం ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ శ్రీ స్వామినాథన్‌కు డ్రాప్టు అందచేశారు.

ఎన్. ఎస్. ఎస్. యూనిట్ కార్యకర్తలు ఈమొత్తాన్ని సేకరించారు. డబ్బులు ఇచ్చిన దాతలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ కార్మికులకు ప్రత్యామ్నాయ రుణ సౌకర్యం

హనుమకొండబ్లాక్ వ్యవసాయ కార్మిక మహాసభ విజ్ఞప్తి

హనుమకొండ, ఫిబ్రవరి 5

రుణ విముక్తి చట్టాన్ని పకడ్బందీగా అమలు జరపటంతోపాటు ప్రత్యామ్నాయ రుణ సౌకర్యాలు కల్పించాలని వరంగల్‌జిల్లా హన్మకొండ బ్లాక్ వ్యవసాయ కార్మికసంఘ మహాసభ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

జనవరి 28 వ తేదీన జరిగిన మహాసభలో అధ్యక్షవర్గంగా శ్రీయుతులు వై. దేవానందం, జి. వీరారెడ్డి, ఈసం రాందాసులు వ్యవహరించారు.

ఈ మహాసభలో వివిధ గ్రామాలనుండి వచ్చిన 150 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

సమగ్ర పోచంపాడు ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని, వ్యవసాయ కార్మికులపై అత్యాచారాలను అరికట్టాలని బంజరులను పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానాలను ఆమోదించింది.

మహాసభలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధానకార్యదర్శి శ్రీయం. వెంకటయ్య ప్రసంగిస్తూ దేశంలో వస్తున్న రాజకీయ పరిణామాలను వివరించారు. వ్యవసాయ కార్మికులంతా సమైక్యంగా నిలబడి మితవాద, అభివృద్ధి నిరోధకశక్తులను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ యం. బి. చౌహాన్, బ్లాక్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ డి మల్లారెడ్డి సందేశాలిచ్చారు.

కార్యదర్శి నివేదిక ఆమోదం అనంతరం శ్రీ వై. దేవానందం అధ్యక్షులుగా, శ్రీ ఎ. దశరథం ఉపాధ్యక్షులుగా శ్రీ అల్లెడి అచ్చయ్య కార్యదర్శిగా. శ్రీవీరారెడ్డిసహాయ కార్యదర్శిగా, శ్రీఇమ్మడియాకయ్య కోశాధికారిగా 9 మందితో కార్యవర్గాన్ని, 31 మందితో కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు.

ప్రదర్శన, బహిరంగసభ

మహాసభ అనంతరం వెయ్యిమందితో పెద్ద వూరేగింపు జరిగింది. ఈ వూరేగింపులో వివిధ గ్రామాల వ్యవసాయ కార్మికులు డప్పు వాయిద్యాలతో, జెండాలతో పాల్గొన్నారు.

తర్వాత జరిగిన పెద్ద బహిరంగసభలో నాయకులు ప్రసంగించారు. ముగింపులో తమ్మడపల్లి ప్రజానాట్యమండలి దళం బుర్రకథ, గొల్లసుద్దులు చెప్పింది. పి. సాంబయ్య, వై దేవానందంలు విప్లవగీతాలను ఆలాపించారు.

శ్రీమతి సిరిమావోతో యూనస్ చర్చలు

కొలంబో, ఫిబ్రవరి 4

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రత్యేకదూత, అలీనదేశాల వార్తా సంస్థ సమన్వయ కమిటీ అధ్యక్షులు శ్రీ మొహమ్మద్ యూనస్ శ్రీ లంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకేతో నేడు 90 నిమిషాల పాటు చర్చలు జరిపారు.

కైరోలో గత నెలలో జరిగిన అలీనదేశాల వార్తాసంస్థ సమన్వయ కమిటీ మొదటి సమావేశం నివేదికను ఆయన శ్రీమతి సిరిమావో బండారునాయకేకు అందజేశారు.

వచ్చే ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఢిల్లీలో జరుగనున్న అలీనదేశాల బ్యూరో సమన్వయ కమిటీ ఏర్పాట్లను వివరించారు

శ్రీమతి గాంధి శుభాకాంక్షలను తెలిపారు.

రిక్షా కార్మికులకు రుణాలకై విజ్ఞప్తి

బొబ్బిలి, ఫిబ్రవరి 5

రిక్షా కార్మికులకు వ్యక్తిగత హామీపై వాణిజ్య బ్యాంకులు రుణాలివ్వాలని ఇటీవల జరిగిన బొబ్బిలి రిక్షా వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశం డిమాండ్ చేసింది.

ప్రభుత్వ పంపిణీ యంత్రాంగాన్ని విస్తృతం చేసి రిక్షా కార్మికులకు బియ్యం, నూనె, పంచదార, కిరసనాయిలు తదితర నిత్యావసర వస్తువులను చౌక ధరకు సరఫరా చేయాలని శ్రీ గొల్లపల్లి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం మరో తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

బొబ్బిలి శీతానగరం షుగర్ ఫ్యాక్టరీల కార్మికుల ఆందోళనకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ యీ ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది. కార్మికులకు, రైతాంగానికి ఫ్యాక్టరీల యాజమాన్యం చెల్లించవలసిన బకాయీలు చెల్లించేటట్లు చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

తర్వాత శ్రీ మజ్జి శ్రీరామమూర్తి అధ్యక్షులుగా, శ్రీ పెరుమాల గోపాలరావు కార్యదర్శిగా, శ్రీ రెల్లి అప్పలస్వామి ఉపాధ్యక్షునిగా, శ్రీ రెల్లి మల్లయ్య సహాయ కార్యదర్శిగా, శ్రీ బొండపు అప్పన్న కోశాధికారిగా 14 మంది సభ్యులతో నూతన సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

బెల్గాం ఫిబ్రవరి

ఇక్కడికి సమీపంలోని ఠక్కనాటి గ్రామంలో మొన్న సాయంత్రం ఒక ఓల్లర మకానంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక మహిళ బాలికతోసహా నలుగురు మరణించారు

కాంగ్రెస్ ఓటమికై మితవాదపార్టీలతో సర్దుబాట్లు చేసుకోవడమే తక్షణ కర్తవ్యం

ఐ. పి. ఎ. కు మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్ ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

దేశ ఆర్థిక, రాజకీయ సమస్యలపై జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా వామపక్ష ప్రతిపక్షాలకు, మితవాద ప్రతిపక్షాలకు ప్రాథమిక విభేదాలున్నాయని మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ ఇక్కడ అన్నారు. కాని రానున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా సాధ్యమైనన్ని నియోజక వర్గాలలో కాంగ్రెస్‌ను ఓడించేందుకు మితవాద పార్టీలతో సర్దుబాటు చేసుకోవడం తక్షణ కర్తవ్యమని ఆయన అన్నారు.

ఇటీవల జరిగిన మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశం ఆమోదించిన ద్విముఖ ఎన్నికల ఎత్తుగడ విధానాన్ని ఆయన ఐ. పి. ఎ. కు యిచ్చిన యింటర్వ్యూలో తెలియజేశారు. ఈ ఎత్తుగడ ఉద్దేశం పార్టీ ఎన్నికల ముసాయిదాలో తెలిపిన కార్యక్రమంపై ఒకవైపు అన్ని వామపక్ష ప్రజాతంత్ర శక్తులను కూడగట్టుకరావడం, రెండవవైపు సాధ్యమయినన్ని నియోజక వర్గాల్లో కాంగ్రెసును ఓడించేందుకు మితవాద పార్టీలతో అందుకు అవసరమయిన సర్దుబాట్లు చేసుకోవడమని ఆయన అన్నారు.

ఫ్యూడల్, బూర్జువా వర్గాలు ఒకే మూసలో పోసినట్లుగా వుండవని ఆయన అన్నారు. కాంగ్రెసును, దాని ప్రభుత్వాన్ని తమ ఆయుధంగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నించే వారుగా కొందరు, మితవాద ప్రతిపక్ష పార్టీలకు తోడ్పాటు యిచ్చేవారుగా కొందరు విభజింపబడి వున్నారని అన్నారు. ఏమయినప్పటికీ, పౌర హక్కులు, ప్రజాతంత్ర హక్కుల పునరుద్ధరణలో మితవాద పక్షాలతో గల సామ్యతను సాధించడానికి వామపక్ష ప్రతిపక్షం పోరాడి తీరాలన్నారు.

లోగడ మాదిరిగా మైనారిటీ ఓట్లతో మెజారిటీ సీట్లను పొందేందుకు ప్రతిపక్షాలను విభజించడానికి కాంగ్రెసుకు అవకాశం లేకుండా మితవాద ప్రతిపక్షాలతో ఇటువంటి సర్దుబాట్లపట్ల ఆసక్తి కనబరుస్తున్నామన్నారు.

ఎన్నికలలో పార్టీ ప్రవేశించడంలో ప్రధాన ఉద్దేశ్యమేమిటనే ప్రశ్నకు సమాధానమిస్తూ, అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగానూ పౌర హక్కులు ప్రజాతంత్ర హక్కుల పునరుద్ధరణకు తీవ్రంగా నిరంతరం పోరాటం జరిపేందుకు సిద్ధంగా వున్న అన్ని ప్రజాతంత్ర శక్తులను ఐక్య పరచడం, పటిష్ఠపరచడం పార్టీ ప్రధాన ఉద్దేశమన్నారు. అదే సమయంలో కార్మిక ప్రజల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా వున్న వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను ఐక్య పరచేందుకు పార్టీ ప్రయత్నిస్తుందన్నారు.

అందువల్లనే తమ అభ్యర్థులు, యితర వామపక్ష ప్రజాతంత్ర శక్తుల అభ్యర్థులు సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాలు పొందేందుకు అనుగుణంగాను, ఇతర అభ్యర్థులు–వామపక్షవాదులు కాకపోయినప్పటికీ అత్యవసర పరిస్థితిరద్దుకూ, పౌర హక్కుల ప్రజాతంత్రహక్కుల పునరుద్ధరణకు పోరాడటానికి సిద్ధంగా వున్నందున గెలిపించడానికి ఎన్నికల ఉద్యమ ఏర్పాట్లు చేసుకోవాలని తమ పార్టీ కేంద్ర కమిటీ పిలుపు యిచ్చిందన్నారు.

మితవాద పార్టీలు ఐక్యత దిశగా కదలటంలేదని అభిప్రాయపడుతున్నానని ఎందుచేతననగా మితవాద శక్తులలో అత్యధిక భాగం కాంగ్రెసులోనే వున్నదని శ్రీ నంబూద్రిపాద్ వివరించారు. పరిస్థితి ఎలా వుందంటే కాంగ్రెస్ లోనూ, బయట మితవాద శక్తులు పరస్పరం పోరాడుకుంటున్నాయి. ఈ దురదృష్టకరమైన విషయ మేమంటే ఈ వాస్తవాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ గుర్తించడంలేదు. తమ ఈ విధానాన్ని బాగా ఎంత తొందరగా వదులుకుంటే దేశంలోని వామపక్ష, కమ్యూనిస్టు ఉద్యమానికి అంత శ్రేయస్కరమని శ్రీ నంబూద్రిపాద్ అభిప్రాయపడ్డారు.

ఈ దశలో ఎన్నికలు ఎందుకు జరుపవలసి వచ్చిందనే విషయం ప్రస్తావిస్తూ ఎన్నికలను యింకా వాయిదా వేస్తే యిప్పటికన్నా యింకా దుస్థితిలో వుంటామని అధికార పార్టీ భావించి వుండవచ్చునన్నారు. అందువల్లనే ఎన్నికలకు సన్నద్ధమయ్యేందుకు సరిపోను సమయం ప్రతిపక్షాలకు లేని సమయంలో ప్రజాభిప్రాయాన్ని పొందటానికి ప్రయత్నిస్తున్నారన్నారు.

అత్యవసర పరిస్థితి, ప్రతిపక్ష పార్టీలపై గల ఎన్నో పరిమితుల దృష్ట్యా ఎన్నికల ప్రచారం జరుపుకోవటం తమకు కష్టతరమౌతుందన్నారు. కాంగ్రెస్ నిజస్వరూపాన్ని గత 20 నెలల అత్యవసర పరిస్థితి కాలంలో ప్రజలు చూశారు. అందువల్ల నిరాశ చెందనవసరం లేదు. అయితే భరోసాగా వుండటం కూడా ఆత్మహత్యా సదృశమని శ్రీ నంబూద్రిపాద్ వివరించారు.

వియత్నాం పట్ల అమెరికా వైఖరి మార్చుకోవాలి

న్యూయార్కు, ఫిబ్రవరి 5

సోషలిస్టు వియత్నాంపట్ల ప్రతికూల వైఖరిని విడనాడాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రముఖ వ్యక్తులు, [illegible], మతాధికారులు "న్యూయార్క్ టైమ్స్" పత్రికలో ప్రకటన చేశారు.

రాయబారుల స్థాయిలో వియత్నాంతో సంబంధాలను నెలకొల్పటంతోపాటు అమెరికా అధ్యక్షుడు ఆదేశాన్ని గుర్తించాలని, అలాగే ఐక్యరాజ్య సమితిలో వియత్నాం ప్రవేశానికి అడ్డంకులు పెట్టరాదని, వాణిజ్యంపై విధించిన ఆంక్షలను తొలగించాలని ఆ విజ్ఞాపన ప్రకటనలో కోరారు.

వియత్నాంలో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోందని చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తూ వాషింగ్టన్ ఆర్థిక సహాయం చేసే దేశాల్లో, పౌర, మానవ హక్కుల ఉల్లంఘన జరిగకుండా చూడాలని పేర్కొన్నారు.

అమెరికాలో నీగ్రోలను బానిసలుగా చెయ్యడం, రెడ్ ఇండియనుల మూకుమ్మడి హత్య, వియత్నాంలో నిర్వహించిన పాత్ర అమెరికా చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోతుందని ఆ పత్రంలో నొక్కి చెప్పారు. వియత్నాం పైన అమెరికా దాడి జరిపినందున జరిగిన నష్టానికి తగినంత మొత్తాన్ని మంజూరు చెయ్యవలసిందిగా కోరుతూ ఐక్యరాజ్యసమితి ఎటువంటి జాప్యం లేకుండా ఒక తీర్మానం చెయ్యాలని ఆ పత్రంలో సంతకాలు చేసిన వారు విజ్ఞప్తి చేశారు.

(సి. ఎన్. ఎస్)

ఎన్నికల సందర్భంగా అధికార్లచే నిష్పక్షపాతంగా విధుల నిర్వహణ

ఖమ్మంసభలో శాసనసభ్యులు శ్రీ రజబ్ అలీ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం, ఫిబ్రవరి

మార్చిలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రభుత్వం తరపున లభించే సహాయాన్ని కాంగ్రెస్ అభ్యర్థి ద్వారా పేద ప్రజలకు అందించడం గాని లేదా వారి ద్వారా లేనిపోని ఆశలు గొల్పించడంగాని చేయకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని శాసన సభ్యులు శ్రీ మహమ్మద్ రజబ్ అలీ అధికార్లకు విజ్ఞప్తి చేశారు

ఖమ్మం తాలూకా కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాల ముఖ్య కార్యకర్తల సంయుక్త సమావేశం యీ నెల 2వ తేదీన ఇక్కడి "మార్క్స్ భవన్"లో తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ బొమ్మిశెట్టి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గంలో వున్న ఖమ్మం, పాలేరు, సుజాత్ నగరం అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 3 వందల మంది కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు

సమావేశంలో శ్రీ రజబ్అలీ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీకి గణనీయమైన సంఖ్యలో వోటర్లు వున్నారని, అనేక ఆటుపోట్లకు గురై, నిగ్గుతేలి సుశిక్షితులైన వేలాది కార్యకర్తలు వున్నందువల్లనే ఇక్కడ తన అభ్యర్థిని నిలబెట్టాలని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించిందని, మన అభ్యర్థి విజయానికి పార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలంతా ఇప్పటినుంచే ఎన్నికల రంగంలో దుమికి యింటింటా ప్రచారం గావించాలని పార్టీ ఎన్నికల నిధికి పేద ప్రజలనుంచి విరివిగా విరాళాలు సేకరించాలని చెప్పారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన తర్వాత కొంతకాలంపాటు 20 అంశాల ఆర్థిక కార్యక్రమాలు అమలుజరుగుతున్న తీరును పరిశీలించిన తర్వాత వాటిని సక్రమంగా అమలు జరిపేందుకు కమ్యూనిస్టుపార్టీ గ్రామగ్రామాన పాదయాత్రలుసల్పి పేదప్రజలను మేల్కొల్పిందని ఉద్యోగులు కొంతమంది యీ కార్యక్రమాల యెడల చిత్తశుద్ధి కలిగివున్నా, కొందరు అధికార రాజకీయ నాయకుల ప్రలోభాలకు లోనుకావడంవల్ల ఈ కార్యక్రమాలు ఏకపక్షంగాను, మందకొడిగాను జరిగాయని ఎంతోమంది పేదప్రజలు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు జరిపినప్పటికీ వారికి అప్పులు లభించలేదని భూసంస్కరణల అమలు కూడా చాలా మందకొడిగానే సాగుతున్నదని వివరిస్తూ ప్రస్తుతం ఎన్నికలు వచ్చేసరికి కొంతమంది కాంగ్రెస్ పైరవీకార్లు బయలుదేరి పేదప్రజలకు అనేక ఆశలు గొల్పుతున్నారని, చైతన్యవంతులయిన ప్రజలు వారి ఆశలకు ఏమాత్రం లోనుకారాదని చెబుతూ ఎన్నికల సమయంలో యిచ్చటి కాంగ్రెస్ అభ్యర్థి చేత ప్రభుత్వం అందించే సహాయాన్నిగాని, గిరిజనాభ్యుదయం పేరుతో అప్పుల పంపకం చేయించడంగాని జరక్కుండా నిష్పక్షపాతంగా వుండి ఎన్నికలు న్యాయంగా జరిపించేందుకు తమ ఉద్యోగ విధులను పాటించాలని అధికార్లకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ పేద ప్రజల ప్రయోజనాల పరిరక్షణ కోసం, ప్రజాతంత్ర శక్తుల ఐక్యత కోసం కమ్యూనిస్టు పార్టీ యిటీవల కాలంలో జరిపినమహోజ్జ్వల రాజకీయ ఆందోళనా కార్యక్రమాల్ని వివరిస్తూ వచ్చే ఎన్నికలలో మన అభ్యర్థి విజయంకోసం ప్రచారం కొనసాగిస్తూనేపార్టీ యిచ్చిన రాజకీయ పిలుపును కూడా అశేష ప్రజలలో ప్రచారం చేసేందుకు ఎన్నికల సమయాన్ని వినియోగించుకోవాలని ఖమ్మం నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు పార్టీ యంత్రాంగము అంతా విరామ మెరుగని కృషిసల్పాలని, ఎన్నికల ఖర్చుల కోసం ప్రజల నుంచి విరివిగా విరాళాలు వసూలుచేయాలని విజ్ఞప్తి గావించారు.

తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ పాదువల్లి పుల్లయ్య అసెంబ్లీ నియోజకవర్గాలవారిఎన్నికల సహాయక కమిటీలను ప్రతిపాదించారు.

ఖమ్మం నియోజకవర్గ ప్రచార కమిటీకి కన్వీనర్‌గా శ్రీ మహమ్మద్‌రజబ్‌అలీ (ఎం. ఎల్ ఎ) పాలేరు నియోజకవర్గ కన్వీనర్‌గా శ్రీ పాదువల్లి పుల్లయ్య సుజాత్ నగర్ నియోజకవర్గానికి కన్వీనర్‌గా శ్రీ టి. వి. చౌదరితో పాటుగా మరికొంతమంది సభ్యులతో కమిటీలను ఎన్నుకున్నారు.

తమిళంలో రీడ్స్ రచన అనువాదం

ప్రగతి ప్రచురణాలయంచే

మాస్కో, ఫిబ్రవరి

మాస్కో ప్రగతి ప్రచురణాలయం వారు అమెరికా రచయిత జాన్ రీడ్స్ రచన "ప్రపంచాన్ని కుదిపిన పదిరోజులు" తమిళంలో అనువదించారు.

అక్టోబర్ మహా విప్లవ 60వ వార్షికోత్సవం సందర్భంగా ప్రచురించదలచిన నూతన పుస్తకాల వరుసలో ఇది మొదటిది.

ఈ ప్రచురణాలయం 13 భారతీయ భాషల్లో పుస్తకాలను ప్రచురిస్తున్నది

ఉదాహరణకు ఈ సంవత్సరం లెనిన్ రచనలు "అతివాద కమ్యూనిజం బాలారిష్టం" మరియు "ఏం చేయాలి?" అను పంజాబీ భాషలో ప్రచురించింది

భారతదేశం కొరకు పాఠ్యపుస్తకాలను కూడా ప్రచురించే పథకాన్ని ఈ ప్రచురణ సంస్థ సిద్ధం చేస్తున్నది

చెన్నవరం చెరువుకు ప్రారంభోత్సవం

కడప, ఫిబ్రవరి 5

రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ఇటీవల కడప జిల్లా బద్వేల్ తాలూకా చెన్నవరం గ్రామంవద్ద చెన్నవరం చెరువుకు ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్రంలో మిగిలిపోయిన అన్ని మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు 1977 ఆఖరుకు పూర్తవుతాయని ఆయన వెల్లడించారు

రాష్ట్ర బడ్జెట్‌లో మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలకు రు. 18 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.

బీహారు శాసన సభ్యుడు శత్రుఘ్న ఆదిత్య మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

బీహారుకు చెందిన కాంగ్రెస్ శాసన సభ్యులు శ్రీ శత్రుఘ్న ఆదిత్యదేవ్ తాను వుంటున్న బంగళా బాత్‌రూమ్‌లో మృతి చెంది వుండటాన్ని కనుగొన్నారు.

పోలీసుల కథనం ప్రకారం ఆయన నిన్న ఢిల్లీ వచ్చారని, పార్టీ సహచరులతో ఆ బంగళాలో వుంటున్నారని తెలుస్తోంది

తన సహచరుడు బయటకు వెళ్ళి తిరిగి వచ్చి ఆయన కొరకు వెతగ్గా, బాత్‌రూం లోపల ఆయన మృతిచెంది పడివున్నట్లు తెలుస్తోంది.

సిరియా డిప్యూటి ప్రధానితో వాల్డ్‌హీమ్ చర్చలు

జెనీవా మహాసభ పునరుద్ధరణ పై

డమాస్కస్, ఫిబ్రవరి 5

ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డ్‌హీమ్ గత రాత్రి యిక్కడ సిరియా డిప్యూటి ప్రధాని విదేశాంగ మంత్రి అబ్దుల్ హలీం ఖద్దాంతో సమావేశమై రెండు గంటలపాటు చర్చలు జరిపారు.

జెనీవాలో అరబ్, ఇజ్రాయిల్ శాంతి మహాసభ పునరుద్ధరణకు సంబంధించిన విషయాలను వాల్డ్‌హీమ్ ఆయనకు వివరించినట్లు తెలుస్తున్నది.

పశ్చిమాసియా సమస్యపై సంప్రదింపుల నిమిత్తం కైరో నుండి ఆయన నిన్న యిక్కడికి వచ్చారు సౌదీ అరేబియా, లెబనాన్, జోర్డాన్, ఇజ్రాయిల్‌లో కూడా పర్యటించి ఆయన కైరోకు తిరిగి వస్తారు.

జెనీవా మహాసభ పునరుద్ధరణ పశ్చిమాసియాలో శాంతిసాధన దిశగా పురోగమించేందుకు మార్గం మాత్రమే కాదని, యితర అవకాశాలూ వున్నాయని ఆయన నిన్న కైరోలో తెలిపారు.

ఈజిప్టులో పర్యటన సందర్భంగా వాల్డ్‌హీమ్ విదేశాంగ మంత్రి ఇస్మాయిల్ ఫామి, అధ్యక్షుడు అన్వర్ సాదత్‌తో చర్చలు జరిపారు.

సిరియాలో పర్యటన సందర్భంగా పాలస్తీనా విముక్తి సంస్థ నాయకుడు యాసర్ అరాఫత్‌తో కూడా వాల్డ్‌హీమ్ చర్చలు జరుపుతారు.

ఈ సందర్భంగా, జెనీవా సభలో పాలస్తీనా పాల్గొనడానికి సంబంధించిన సమస్యపై వారిరువురు చర్చిస్తారని పాలస్తీనా ప్రతినిధి ఒకరు తెలిపారు.

NAME CHANGE

I, hitherto known as DONE ATCHAIAH Son of SUBBAIAH, employed as gangman in the Office of the permanent way Inspector (South) SouthCentralRailway Vijayawada, Residing at Azit Singh Nagar, Vijayawada-520003, Have Changed my name and shall hereafter be known as DONE ABRAHAM.

కొత్తబాట

రాజకీయ వారపత్రిక.

ఫిబ్రవరి 4 వ తేదీ సంచిక విశేషాలు

- కాంగ్రెస్‌లో తీవ్రసంక్షోభం: "కాంగ్రెస్ ఫర్ డెమాక్రసీ" అవతరణ
- శ్రీమతి ఇందిరాగాంధీ కాదన లేని వాస్తవాలు — సంపాదకీయం
- ఇది విజంకాదని ఏ కాంగ్రెస్‌వాది అనగలడు? వ్యాఖ్యలు—విమర్శలు
- ఒక "మేడిపండు" విప్లవకారుడు– అతడి అసంబద్ధ ప్రలాపాలు—విమర్శ
- జగ్‌జీవన్‌రామ్ ప్రభృతుల సంయుక్త ప్రకటన పూర్తిపాఠం
- భారత విప్లవోద్యమ చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టం : 1929-మీరట్ కమ్యూనిస్టు "కుట్రకేసు"
- రానున్న ఎన్నికలు–కమ్యూనిస్టుపార్టీ విధానం — న్యూఏజ్ సంపాదకీయం
- ఎన్నికల డైరీ, కమ్యూనిస్టు నాయకుల జీవిత గాథలు, స్కెచ్, రాజకీయ విజ్ఞాన మూలసూత్రాలు వగైరా.

: చందా వివరాలు :

విడి ప్రతి :	6 మాసముల చందా	సంవత్సర చందా
రు 0-50	రు. 12-50	రు 25-00

వివరాలకు : మేనేజరు కొత్తబాట, చంద్రం బిల్డింగ్స్, విజయవాడ 4

పంజాబ్‌తో నిమిత్తం లేకుండానే పాక్ పీపుల్స్‌పార్టీకి మెజారిటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

పాకిస్తాన్ జాతీయఅసెంబ్లీకి జరుగనున్న ఎన్నికలలో పాలక పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ (పి పి పి) మెజారిటీ సంపాదించేందుకు యిప్పటివరకు వున్న మాదిరిగా కేవలం పంజాబ్ పైనే ఆధారపడాల్సిన అవసరం లేదని ప్రస్తుత పరిస్థితుల అర్థమౌతోందని వారపత్రిక "వ్యూపాయింట్" పేర్కొంది.

కాగా పి. పి. పి చిన్న రాష్ట్రాల నుండి తనబలాన్ని పెంపొందించుకునే అవకాశముందని అది తెలిపింది.

జాతీయ అసెంబ్లీకి 17 మంది పి. పి. పి అభ్యర్థులు సింధ్ నుండి పోటీలేకుండానే గెలుపొందారు. బెలూచిస్తాన్‌లో యన్. ఎ. పి పఠాన్ ఖవాతో ఒప్పందం చేసుకునే స్థానాలు మినహా పి. పి. పి. అన్ని స్థానాలను కైవశం చేసుకునే అవకాశ ముంది.

అదే సమయంలో పి. పి పికి చెందిన 38 మంది ప్రస్తుత జాతీయ అసెంబ్లీ సభ్యులకు ఎన్నికలలో పోటీ చేయడానికి టిక్కెట్లు నిరాకరించబడ్డాయి. టిక్కెట్లు పొందిన 1/8 వంతు కొత్త అభ్యర్థులు 1970 ఎన్నికల్లో పి. పి. పి. ని వ్యతిరేకించినవారే వారిలో చాలామంది ఓడిపోయారు కూడానని ఆ పత్రిక తెలిపింది.

పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థిత్వాలకు యిప్పుడు తుదిరూపం యివ్వడం జరిగింది. జాతీయ అసెంబ్లీ ప్రతిపక్షకూటమి పంజాబ్‌లో దాదాపు 30 శాతం స్థానాలకు పోటీ చేస్తోంది.

సింధ్‌లోని బాదిన్, తట్టాలలో పి. ఎన్. ఎ. తన అభ్యర్థులను నిలబెట్టనందున పి. పి. పి. 11 స్థానాలను కైవశం చేసుకుంది. సింధ్‌లోని అనేక యితర ప్రాంతాలలో యిదే పరిస్థితి నెలకొని వుంది. నవాబ్‌షా లోని 7 స్థానాల్లో ఐదింటికి పి. ఎన్. ఎ. పోటీ చేయడంలేదు. సుక్కూర్‌లో పి. పి. పి. దాదాపు 80 శాతం స్థానాలను గెలుచుకుంది. ఆ పార్టీకి గట్టి పోటీ ఎదురైన జిల్లాలు కరాచి హైదరాబాద్ మాత్రమే నని ఆ పత్రిక వెల్లడించింది.

బెలూచిస్తాన్‌లో పి. ఎన్. ఎ. ఎన్నికలను బహిష్కరించినందువల్ల పి. పి. పి. యిప్పటికే మెజారిటీ పార్టీగా ఆవిర్భవించిందని, దీనిని బట్టి ఆ రాష్ట్రంలో పి పి పి. కి వాస్తవంగా ఎటువంటి ప్రజాదరణ లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తోందని ఆ పత్రిక పేర్కొంది. సింధ్‌లో పి. పి. పి. బలం యిప్పటికే 22% పెరిగిందని తెలిపింది.

తెగుళ్ళ నిర్మూలనకు అణు సాంకేతిక పద్ధతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

అణు సాంకేతిక పద్ధతుల ద్వారా తెగుళ్ళ నిర్మూలనలో సాధించిన ప్రగతిని యిక్కడ జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

తెగుళ్ళ నివారణకు సమగ్రవైఖరి అవసరమని సదస్సుకు సమర్పించిన పత్రాల్లో తెలిపారు.

ఈ పత్రాలను బంగ్లాదేశ్, పశ్చిమ జర్మనీ, బ్రెజిల్, ఫిలిప్పైన్స్, బ్రిటన్, భారత్‌లు సమర్పించాయి.

అధిక దిగుబడి వంగడాల రాకతో, ముమ్మర సేద్యం వల్ల ఉష్ణ మండలంలో మొక్కల రక్షణ ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నదని సదస్సు అభిప్రాయపడింది.

సభలు–సమావేశాలు

ఫిబ్రవరి 5న వినుకొండ తాలూకా యువజన కార్యకర్తల సమావేశం.

• • •

ఫిబ్రవరి 6న మంగళగిరిలో బహిరంగ సభ, వేయాడులో బహిరంగ సభ.

• • •

ఫిబ్రవరి 7న తెనాలి తాలూకా గణేంద్రపాడుఏరియా యువజనకార్యకర్తల సమావేశం.

• • •

ఫిబ్రవరి 8న రేపల్లె పట్టణ యువజన కార్యకర్తల సమావేశం.

• • •

ఫిబ్రవరి 9న నరసరావుపేట పట్టణ కార్యకర్తల సమావేశం.



ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన 'దేవిపిల్సు' వాడండి

'దేవి పిల్సు' ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును

2 [illegible]

FULL COURSE 28 TABLETS
HALF COURSE 14 TABLETS

ప్రతిచోటదొరకును

Mfrs. SEENU & Co., MADRAS-21

స్టాకిస్టులు: సిటీఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, విజయవాడ-1.

సాంఘిక ప్రగతి

గత 18 నెలలకాలంలో దేశంలో శాంతియుతంగా ఒక సాంఘిక – ఆర్థిక క్రాంతి ఏర్పడింది.

* నవంబరు 1976 చివరి నాటికి దాదాపు 71 లక్షల కుటుంబాలకు ఇండ్ల స్థలాలు యిచ్చారు (ఇండ్ల స్థలాలు పొందవలసిన కుటుంబాలు 113 6 లక్షలు.)

* భూములమీద గరిష్ట పరిమితి విధిస్తూ అన్ని రాష్ట్రాలు చట్టాలు రూపొందించాయి

* గ్రామ ప్రాంతంలో ఋణాల మాఫీకి సంబంధించి (అప్పులు రాబట్టుకోవటంమీద మారిటోరియంతో సహా) పదకొండు రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలు శాసనాలు రూపొందించాయి.

* వెట్టిచాకిరి చేసే 89 198 మంది కార్మికులకు విముక్తి కలిగించింది.

davp 76/838

రేడియో

సోమవారం – ఫిబ్రవరి 7

శక 1898 .•. మాఘ 18

హైదరాబాద్–ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, 6.10 భక్తిరంజని; 6.55 కరీంనగర్ జిల్లా సమాచార లేఖ; 7.15 చైతన్యరథం: 7.30 చిత్రసీమ; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ప్రాథమిక పాఠశాలలకు: 12.20 హిందీ పాఠం: 1.10 చిత్రసీమ: 1.30 శారదా శ్రీనివాసన్: గానం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 సంగీత సుధ; 6.10 సర్వ సౌధం: 7.45 ఈనాటి విషయం: 9.30 ఎస్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్; 10.30 ప్రసార సమాప్తి

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం, 6.10 భక్తిరంజని; 6.55 జిల్లా సమాచార లేఖ; 7.15 చైతన్యరథం; 7.30 సంగీత శిక్షణ (జావళి యర్లపు); 8.30 త్రిపురసుందరీ బాబూరావు: గానం; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు; 1.00 హొన్నా – హొగడ; 1.05 చిత్రతరంగిణి; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 యువవాణి – కర్ణాటక సంగీతం: 5.45 ఓలేటి వెంకటేశ్వర్లు: గానం; 7.45 హైదరాబాదు వలె; 8.15 క్రీడారంగం – న్యూస్‌రీల్: 9.30 ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్; 10.30 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 5

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 4-2-77 నాటి టోకు ధరలు (క్వింటాల్‌నకు పంచి ఖర్చులు, వస్తువుల మినహా)

ధాన్యం

		మసూరి	అక్కుళ్ళు
విజయవాడ	క్విం.	96.00	81-33

బియ్యం

విజయవాడ	క్విం.	170.00	138.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	225.00	240.00
రాజమండ్రి	200.00	220.00
గుంటూరు	250.00	240.00
	పెసలు	శనగలు
విజయవాడ	170.00	155.00
రాజమండ్రి	185 00	—
గుంటూరు	170.00	135.00

వేరుశెనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	875.00

బెల్లం

	1వ రకం	2వ రకం
తాడేపల్లి గూడెం	150.00	131.00

ధనియాలు

విజయవాడ	550.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	390.00	327.50

కొబ్బరికాయలు

(1000)		కొత్తవి	పాతవి
విజయవాడ	—	940.00	1175.00
పాలకొల్లు	—	800.00	1000.00

బంగారం–వెండి

బంగారం స్టాండర్డు 10 గ్రాములు	[illegible]81.00
వెండి ప్యాట్ (కిలో)	1234.00



మెడిమిక్స్
15 రకముల ఆయుర్వేద వనమూలికలచే తయారుచేయబడిన మెడిమిక్సు సబ్బువలన చిన్నపిల్లల చర్మరోగములైన తామర, గజ్జి, చాకలిపొడలు, మంగలి పొడలు, చెమటకాయలు లేకుండ జేయును. ముఖముమీద మొటిమలు తొలగించును. నల్లటి మచ్చలు తీసివేయును.

మెడిమిక్స్
ఆధునికముగా లభించు సౌందర్య సాధనములకంటె మెడిమిక్సు సబ్బులో వున్న వెలకట్టలేని వనమూలికల వలన ముఖమునకు సౌందర్యమును కలుగజేసి చర్మమును ఆరోగ్యవంతముచేసి చర్మమునకు సొగసును, మెరుపును కలుగజేయును.

మెడిమిక్స్
స్వచ్ఛమైన కొబ్బరినూనె వలన మెడిమిక్సు సబ్బు తయారగుచున్నది. కావున ఉప్పునీటిలో కూడా సమృద్ధిగా తెల్లటి నురగనిచ్చును.

మెడిమిక్స్
మెడిమిక్సు సబ్బునందు చందనపు నూనె, వట్టివేరు నూనె మరియు వెలగలిగిన ఆయుర్వేద వనమూలికల వలన దినమంతయు చల్లదనము ఆహ్లాదమును కలుగజేయును.

మెడిమిక్స్
ఇండియా పరిమళ ద్రవ్యములలో ఎన్నికైన తాయంపు సువాసన ద్రవ్యం మెడిమిక్సు సబ్బు కలిగినందువ దానివలన పచ్చు సువాసనలు రోజంతా మిమ్ములను పరవశింపజేయును.

రక్షణ! సువాసన!! ఎక్కువ నురుగు!!!

చర్మ వ్యాధులకు డాక్టర్లచే సిఫారసు చేయబడినది

మెడిమిక్స్
ఆయుర్వేద టాయిలెట్ సబ్బు

CHOLAYIL PHARMACEUTICALS 1, PALAYAKARA STREET, MADRAS-600 0[illegible]

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు ఎడిటర్ : సి. రాఘవాచారి.
ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004, R. No. 1138/57.

భూగర్భ ఖనిజ సంపదను వెలికితీస్తే రత్నగర్భ కాగల రాయలసీమ

అనావృష్టి అతివృష్టి అటు పోటులకు తరచు గురయ్యేది రాయలసీమ తనకున్న ప్రకృతి సిద్ధమైన సహజ సంపద అపారంగా వ్యవసాయ పారిశ్రామిక రంగాలలోనే కాక భూగర్భ ఖనిజ నిక్షేపాల వెలికి తీయడంలో ఈ ప్రాంతం అభివృద్ధి దిశగా ప్రయాణం చేస్తున్నది.

ఈ ప్రాంతంలో విశేషంగా నిక్షేపాలున్న రాతినార (అస్బెస్టాస్) విదేశీమారక ద్రవ్యాన్ని పొదుపు చేస్తుంటే ముగ్గురాయి (బెరైటీస్) సంపాదిస్తుంది.

ముగ్గురాయిపొడి ఫిబ్రవరి మాసాంతానికి ఓడ ఎక్కడానికి సన్నద్ధమవుతున్నది కూడా.

కొంతకాలంగా ప్రైవేట్ గని యజమానులు కొందరు ఈ రంగంలో ప్రవేశించి లాభాలు గడించారు.

రాష్ట్రప్రభుత్వం 1961 ఫిబ్రవరిలో "రాష్ట్ర గనుల కార్పొరేషన్"ను నెలకొల్పింది. ఇటీవలే ప్రయివేటు గనులకు ప్రభుత్వ భూములు ఇకముందు లీజుకు ఇవ్వరాదవంటూ ఆర్డినెన్స్ కూడా వెలువడింది.

ఈ కార్పొరేషన్ కాకిరాయి (మైకా అభ్రకం) సుద్దలు, రాతినార, (క్రిసొటైల్ అస్బెస్టాస్) ముగ్గురాయి (బెరైటీస్) రాగి ఖనిజం, రాక్‌ఫాస్ఫేట్, చలువరాయి [మార్బుల్ స్టోన్], పలుగురాయి [క్వార్ట్జ్] మొదలైన గనుల నిర్వహణను వ్యాపకంగా చేపట్టింది.

ఇదికాక ప్రయివేట్ గని యజమానులతో పరిమితమైన పారిశ్రామిక అనుభవం, ఆర్థిక వనరులగల వారితో సంయుక్త రంగంలో మరి కొన్నింటిలో భాగస్వామ్యం వహించుకుంటుంది.

కాకిరాయి ఎగుమతుల ద్వారా నేటికి రు 2 కోట్ల మేరకు విదేశీమారకద్రవ్యాన్ని సంపాదించింది

సుద్ద మన్ను 'కాల్షైట్' రాతినార (క్రిసొటైల్ అస్బెస్టాస్ దిగుమతులద్వారా వెచ్చించాలిన రు 150 లక్షల మేరకు విదేశీమారక ద్రవ్యాన్ని పొదుపు చేసింది.

రాతినార

మామూలు రేకుల ఉత్పత్తి వ్యయంలో 15 శాతంతోనే తయారయ్యే రాతినార రేకులు ఈ నాటి సామాన్యునికి భూగర్భ సంపద వరప్రసాదమే

రేకులే కాకుండా మరెన్నో అనుబంధ ఉత్పత్తులకు వినియోగించే రసాయనాల నమ్మిశిలపై భూగర్భంలో పొరలు పొరలుగా ఈ ఖనిజ నిక్షేపాలు వుంటాయి

ఈ "రాతినార"ను 19 వ శతాబ్దంలోనే 'కెనడా'లో కనుగొన్నారు. పడమ అమెరికా సోవియట్ రష్యా రొడీషియాలో విజయవంతంగా వెలికితీస్తూ వచ్చారు

ఇటీవలే అస్ట్రేలియాలో కూడా ఈ నిక్షేపాలు విరివిగా లభ్యమవుతున్నట్లు తెలుస్తున్నది

ఆంధ్ర ప్రదేశ్ లో ఈ 'రాతినార'ను 19[illegible]4 లోనే కడపజిల్లాలో వెలికితీసిన ఘనత శ్రీ.శే. కృష్ణయ్యకే దక్కింది

నేటికి ఈ ఖనిజ నిక్షేపాలు కడప, కర్నూలు అనంతపూర్ మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉన్నట్లు భూగర్భ పరిశోధనశాఖ వారి సర్వే తెలియజేసింది.

కడపజిల్లాలో బ్రాహ్మణపల్లి, రామనూతలపల్లి, ఇప్పట్ల, చిన్నకుండల, లోపలనూతల వెలిదండ్ల రాజాపాలెంలలో ఈ రాతినార విరివిగా లభ్యమవుతుంది

1941 సంవత్సరపు భూగర్భ పరిశోధన వారి నివేదికలో బ్రాహ్మణపల్లి, చినకుండల మధ్య రెండు లక్షల టన్నుల మేరకు ఈ నిక్షేపాలున్నట్లు పేర్కొన్నారు

తరువాత ఈ కార్పొరేషన్ సర్వేలో బ్రాహ్మణపల్లి రామనూతలపల్లి ప్రాంతాల్లోనే 26 వేల టన్నుల రాతినార నిక్షేపాలున్నట్లు తెలుస్తున్నది

ఈ ప్రాంతాలలోనే 11 మైళ్ల పొడవుగా వున్న ఈ ఖనిజం వున్నదని వారి సర్వే తెలియ చేసింది.

ఈ నిక్షేపాన్ని వెలికితీసి దశలవారీగా చేసే ప్రాసెసింగ్‌లో సర్పెంటైన్ ఫైబర్ డోలమైట్‌లతో బాటు ముతకరాయి [ఓల్గానిక్ రాక్] వేరుచేయ బడతాయి.

డోలమైట్, సర్పెంటైన్‌లను మొజాయిక్ ఫ్లోరింగ్‌లకు చిప్స్‌గా వినియోగిస్తారు. సర్పెంటైన్‌ను "ఫ్లాటే పెక్స్" వ్యాధి నిరోధక ఔషధముగా వినియోగిస్తారు.

రాతినారనుండితీసిన ఫైబర్ [illegible] రకం టన్నుకు రు. 5 వేలనుండి, 7 అంగుళాల పొడవురకం రు. 30 వేల వరకు ఖరీదు చేస్తుంది

భూమినుండి ముడి పదార్థం వెలికి తీయడానికైతే టన్నుకు రు. 70 లు ఖర్చవుతుందని, ప్రాసెసింగ్ చేయడానికైతే టన్నుకు రు. 2300 వరకు ఖర్చవుతుంది.

బ్రాహ్మణపల్లి రాతినార గని

19[illegible]6 లో ప్రారంభించిన బ్రాహ్మణపల్లి గనిలో గత ఏడాదివరకు మొత్తం 43 వేల టన్నుల ఉత్పత్తి చేయగలిగి, రు. 33 లక్షల మేరకు కార్పొరేషన్‌కు లాభం పొందగలిగింది

300 ఎకరాల విస్తీర్ణంలో గల యీ నిక్షేపాన్ని మరో 10 సంవత్సరాలపాటు వెలికి తీయొచ్చు.

ఈ గనిపై యిప్పటివరకు రు 19 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఈ ఏడాది మరో 9 లక్షల వరకు పెట్టుబడి పెట్టనున్నారు.

నేటికి సగటున రోజుకు రెండున్నర టన్నుల వరకు ఉత్పత్తి చేయగలుగుతున్నారు

ఇందులో 150 మంది మహిళలతో కలిసి మొత్తం 402 మంది కార్మికులు పనిచేస్తున్నారు

భూతలానికి 100 మీటర్ల లోతు వరకు సొరంగ మార్గం నిర్మించుకొని - అక్కడ ఈ "రాతినార"ను త్రవ్వితీస్తున్న పురుషులు వాటిని ప్రాసెసింగ్ చేస్తున్న మహిళలు జాతీయ సంపదను వృద్ధిచేస్తూ విదేశీమారక ద్రవ్యాన్ని పొదుపు చేయడానికి ఎంతో దోహదపడుతున్నది ఈ గనిని రాష్ట్ర గనుల కార్పొరేషన్ నిర్వహిస్తున్నది.

గని ప్రాంతాలలో వారు ప్రారంభించిన "పవిత్ర నివాసాలు" వారి సమయస్ఫూర్తికి అనుభవానికి నిదర్శనాలు.

కార్మికుల సంక్షేమ కార్యక్రమాలతోసహా [illegible] వినిమయ వస్తు విక్రయశాల, విరామ సమయంలో వృత్తి శిక్షణతోబాటు, చంటి పిల్లల సంరక్షణకై "క్రెచ్"ను కార్పొరేషన్‌వారు నెలకొల్పారు.

వీరికి కనీస వేతన సంఘం సిఫారసుల మేరకు వేతనాలు లభిస్తున్నాయి.

రామనూతలపల్లె రాతినారగని

రామనూతలపల్లె గనిని 1970 వ సంవత్సరంలో ప్రారంభించి నేటివరకు 680 టన్నుల రాతి నారను ఉత్పత్తి చేశారు.

42 ఎకరాల విస్తీర్ణంగల ఈ నిక్షేపాన్ని సగటున రోజుకు టన్ను మేరకు ఉత్పత్తి చేస్తున్నారు.

ఇందులో 60 మంది మహిళలతో కలిసి

(మా ప్రత్యేక విలేకరి)

మొత్తం 175 మంది కార్మికులు పనిచేస్తున్నారు.

కడప జిల్లాలోని గనులన్నింటిలోను వరుసగా గత మూడేండ్లు "బెస్ట్‌మైన్" "బెస్టుస్లోగన్"లతోబాటు ఇతర బహుమతులను గెలుచుకున్న ఈగని నిర్మాణ నిర్వహణలోని అభివృద్ధి సాధించడానికి బ్రాహ్మణపల్లి గని అనుభవాలు ఎంతగానో దోహదపడ్డాయని చెప్పవచ్చు.

కర్నూల్ జిల్లా డోన్ (ద్రోణాచలం) ప్రాంతంలో రెండు మైళ్ళ పొడవుగాను, కడప జిల్లాలోని వెలిదండ్ల ప్రాంతంలోని ఈ నిక్షేపాల, అనంతపురం 'తాడిపత్రి' తాలూకా వరకు విస్తరించినట్లు ప్రాథమిక సర్వేలో వెల్లడయింది

మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్ తాలూకాలో కూడా ఈ నిక్షేపాలున్నాయట.

70 వేల టన్నుల దేశ అవసరాలకుగాను కేవలం 19 వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేయగలిగారు. అందులో మన రాష్ట్రం 15 వందల టన్నులు ఉత్పత్తి చేయగలిగింది.

బీహార్ రాష్ట్రం ఈ ఖనిజాన్ని గత ఏడాది 8 వేల టన్నులు ఉత్పత్తి చేయగలిగింది. ఇదికాక రాజస్థాన్ మైసూరులతో బాటు స్వల్పంగా మధ్యప్రదేశ్ లో కూడా ఈ నిక్షేపాలున్నాయి

ముగ్గురాయి

పెట్రోలియం ఉత్పత్తులను భూమి నుండి గొట్టాలద్వారా వెలికితీసే సమయంలో ఎంతో వేగంగా పైకి చిమ్మడంతో, బయటి వాతావరణంలోని ప్రాణవాయువు వత్తిడికి లోనై ఏర్పడే మంటల నివారణకై ఎక్కువ "సాంద్రత" కలిగిన యీ ముగ్గురాతిపొడిను భూగర్భంలోనే కలిపి వెలికితీసే శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధిచేసి పెట్రోలు ఉత్పత్తి చేస్తారు.

కాబట్టి ఈ రంగంలో ముగ్గురాతి పొడి ప్రముఖపాత్రవహిస్తుందనటంలో సందేహం లేదు.

1970 తో మన దేశంలో 80 లక్షల టన్నుల ముగ్గురాతి పొడిని ఎగుమతి చేస్తే గత ఏడాది 1.49 లక్షల టన్నులకి చేరుకుంది. అందులో మనరాష్ట్రం 1.42 లక్షల టన్నుల ఉత్పత్తి చేయగలిగింది

కార్పొరేషన్ మంగంపేటవద్ద బెరైటీస్ గనులను 1975-76 లో ప్రారంభించింది.

రూ. 70 లక్షల విలువైన 6 పల్వరైజింగ్ యూనిట్సులో సహా మొత్తం కోటి రూపాయల పెట్టుబడితో నెలకొంటున్న ఈ గనిలో 18 మిలియన్ టన్నులు ముగ్గురాయి నిక్షేపాలున్నాయి

మొత్తం 30 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ నిక్షేపాలను 7 ప్రైవేటు గనులు కూడా ఉత్పత్తి చేస్తున్నాయి.

ఈ ప్రాంతంలో రాగల 60 సంవత్సరాల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

టన్నుకు 52 డాలర్ల ధరకు 10 సంవత్సరాలపాటు ఏటా లక్ష టన్నుల ముగ్గురాతి పొడి కొనుగోలు చేయడానికై అబూదాబీలోని "వెరీ ఎయిడ్స్ సంస్థతో కార్పొరేషన్ ఇటీవలే ఒప్పందం కుదుర్చుకున్నది.

అందులో భాగంగా మొదటి వాయిదా 12 వేల టన్నుల పొడరును ఫిబ్రవరి నెలాఖరులోగా ఎగుమతి చేస్తున్నారు. దీని విలువ రూ 53 లక్షలు

మన రాష్ట్రంలో మొత్తం 100 హెక్టార్లలో ఈ నిక్షేపాలున్నాయి

3 కి.మీ. రోడ్డు క్రింద మిలియన్ టన్నుల ముగ్గురాతి నిక్షేపాలు

మంగంపేట కోడూరు మధ్య 3 కి మీ రోడ్డు క్రింద ఒక మిలియన్‌టన్నుల ముగ్గు రాతి నిక్షేపాలున్నట్లు రాష్ట్ర గనుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ. పి. గ్రోయల్ తెలిపారు

కడపజిల్లాలోని బ్రాహ్మణపల్లి, రామనూతలపల్లిల రాతి గనులు, మంగంపేట ముగ్గురాతి గనులలో పర్యటించి వచ్చిన రాజధాని పత్రికా విలేకరుల బృందంతో ముచ్చటిస్తూ శ్రీ గ్రోయల్ పైవిషయం తెలిపారు

ఈ నిక్షేపాలను వెలికి తీయడానికై ఆ రోడ్డుకు ప్రత్యామ్నాయంగా డైవర్షన్ రోడ్డు నిర్మాణాన్ని కార్పొరేషన్ ఖర్చుతో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ వారు నిర్మిస్తున్నారని ఆయన తెలిపారు.

కడపనుండి మద్రాసు మెయిన్‌రోడ్ మధ్యగల యీ డైవర్షన్ రోడ్డు 6 కిలోమీటర్ల పొడవు వుంటుందని 10లక్షల రూపాయలు వ్యయమవుతుందని ఆయన తెలిపారు.

ఇదికాక తమ కార్పొరేషన్ నిర్వహిస్తున్న మిగతా గనుల అభివృద్ధి కార్యక్రమాలను ఆయన సమీక్షించారు

సాలీనా లక్ష టన్నులు ఎగుమతి చేయడం ద్వారా రు 5 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తే అందులో సుమారు రు. 4 కోట్లలాభం చేకూరగలదట.

అంతర్జాతీయ ప్రమాణాల [illegible] నాణ్యత గలిగిన రాతినార, ముగ్గురాయి మన రాష్ట్రంలో ఉన్నాయని కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ బి.ఎల్.జి శర్మ తెలిపారు.

ఇటువంటి "జాతీయ భూగర్భ సంపద"ను శాస్త్రీయ పద్ధతుల్లో వెలికితీస్తే రాయలసీమ రత్నగర్భ"గా మారిపోగలదు.

ఈ గనుల నిర్మాణ నిర్వహణ ఒక వైపు నాణ్యతపై ఆధారపడ్డ దేశ ప్రతిష్ఠ మరో వైపు. మార్కెటింగ్ రంగంలో ఎదురయ్యే ఇతర సమస్యలు ఇంకోవైపు వత్తిడి తెస్తున్నా ఈ రంగంలో విశేష కృషి చేస్తున్న రాష్ట్ర గనుల కార్పొరేషన్ అభినందనీయమైనది.



మంగంపేట బెరైటిస్ (ముగ్గురాయి) గని

భూ ఉపరితలంనుండి 100 మీటర్ల లోతున కంప్రెషర్స్ ద్వారా ఆస్బెస్టాస్ (రాతినార)ను తొలుస్తున్న దృశ్యం.

ఆస్బెస్టాస్ (రాతినార)గని ప్రాసెసింగ్ విభాగంలో మహిళా కార్మికులు

గొప్ప విందు - వింతైన వంటకాలు

వంటనిరి వేడుకగాను పురస్కరించుకొని నా మిత్రులు ఈ రోజు నాకు గొప్ప విందు చేశారు నన్ను ఆహ్వానించేటప్పుడే చెప్పారు కనీసం వందకు తక్కువగాకుండా రకరకాల వంటకాలుంటాయని, వటి ఒక్కటీ రుచి చూడక తప్పదని ఆందోళన కొంచెమైన అనకాశం కాదనేదెలా? కాదంటే నా మిత్రులు నొచ్చుకుంటారు కదా

భోజనం బల్ల దగ్గర మంచి కుర్చీ నా కోసం రిజర్వు చేశారు వంట,వేపుడు ఘాటైన సువాసనలు ఆఘ్రాణిస్తూ, చేతులు నలుపుకుంటూ కూర్చున్నాను కత్తి ఫోర్కు తీసుకున్నాను నా కళ్ళనే నమ్మలేనంతగా ఆశ్చర్యం వేసింది

నూనెలో ఉడికించిన 60 వేల చేప పొలుసు ముక్కలున్న బాణలిని ఒక క్రేన్ భోజనం బల్లపైకి దించుతోంది

అది వంటలు వుడికించే బాణలి! వది మంది దంతులు సునాయాసంగా నృత్యం చేయడానికి సరిపోతుంది

ఎనిమిది వేల మంది అతిథులూ తలా ఒక ముక్క తీసుకున్నారు ఖాళీ బాణలిని అక్కడి నుండి తొలగించేశారు

చేపలు ముగియగానే స్థానిక రకాల వంటకాలు వరుసగా వచ్చాయి ముందుగా సెండిలెట్టి కప్పలు పాములు, కటిల్ ఫిష్ గడ్డు అటు తర్వాత సముద్రపు శిలకాలు వెదురు సలాడ్ ..

నేను ఓపికగా ఆశ్చర్యంతో చూస్తున్నాను తర్వాత ఏమిటి.

తర్వాత పక్షిగూళ్లు కాల్చిన ఈగలు, మిగిలిన ఇక పోతే టీ తేనె తేనెటీగల పిల్లలు

కుతూహలంతో చుట్టూ కలయచూశాను అతిథులంతా ముచ్చట్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు వారి సంతోషం బహుశా భోజనం గూర్చే అయివుంటుంది. అనేకమంది మళ్ళీమళ్ళీ కావలసినవి అడిగి తీసుకుంటున్నారు

ఉడుకుబెంటి నేత్తులు, మిరపతలతో చేసిన కేకులు గొంగళి పురుగులతో చేసిన ముక్కలు సీతాకోక చిలుకల పిల్లలతో నింపిన బూరెలు

నేను కళ్ళు మూసుకున్నాను.

కొత్త వంటలు తెచ్చారు అయినా నేను వాటిని చూడలేక పోయాను ఆ కత్తి, ఫోర్కు అక్కడ పడేసి, చెయ్యి తుడుచుకొని, బలహీనంగా కాళ్ళీడ్చుకుంటూ ఇంటిముఖం పట్టాను కోరినంత తిన్నాను కదా!

ఇంటికొచ్చి సంతోషంగా నాలుగు రొట్టె ముక్కలు తిన్నాను (గ్రామంలో నా మిత్రులు నేను లేకుండా విందు చేసుకున్నారు.

ఇవన్నీ వంటకాలేనా? వచ్చే వారం చూద్దాం



గత వారం గూర్చి

ఒకరోజు తమ నిప్పుకోడిని కోసుకున్న యజమానులకు దాని పొట్టలో తొమ్మిది పౌనులకు పైగా వివిధ రకాల పదార్థాలు కనిపించాయి చింకి పాతలు ఇసుక,మూడు ఇనుపముక్కలు తొమ్మిది రాగి నాణేలు, ఒక రాగి తలుపు బందు, రెండు ఇనుప తాళాలు, పదిహేడు రాగి మేకులు (చీలలు) పన్నెండు ఇనుప మేకులు, అనేకబోల్ట్లు, గుండీలు గంటలు వగైరా వగైరా ఇంతచెత్త పనికిరాని బరువు గర్భంలో వున్నా ఆ పక్షి చాలా ఆరోగ్యంగా, బాగాతింటూ ఎట్టి ఇబ్బంది కనబరచకుండావుండింది

ఒక కాకి అరాయించుకోలేక విసర్జించిన ఉండల్లో బొగ్గు కాలనిబొగ్గు ఇటుక పెళ్ళలు, టీ ఆకులు, గాజు ముక్కలు, సున్నపు పెళ్ళలు, తోలు, ప్లాస్టిక్ ముక్కలు సహుపుసుద్ద రబ్బరు కొయ్య ముక్కలు, బెరడు కాగితం దారం, రోమాలు (గుడ్డ గుల్ల, పెన్సిలు కాగితం, ప్రత్తి వుండలు కనిపించాయి

నిప్పుకోడిగాని కాకిగాని వేటలు, గాజు ముక్కల్ని ఆహారంగా తీసుకోవు వీటిలో కొన్నింటిని ఆహారంతోపాటు పొరపాటున మింగివేయడం జరుగుతుంది మరి కొన్నింటిని తిండిని అరాయించుకునేందుకు ఉద్దేశపూర్వకంగానే తీసుకుంటాయి

— రావ్

త్రికాలజ్ఞత

—సర్వసుద్ధి హనుమంతరావు

నిన్న
ప్రతిక్షణం
నలుపు ప్రవణం,
తలనొప్పి వ్యాకరణం
నేడు
ప్రతి క్షణం
రగులు రణం,
సమాప్తికొస్తున్న విషాద
ప్రకరణం.
రేపు
ప్రతి క్షణం
వెలుగు కిరణం
తృప్తి గీతా పారాయణం

విశాలాంధ్ర
ఆదివారం అనుబంధం

శ్రీ వీరరాఘవాచార్యులవారి బహుముఖ సాహితీ సేవలు

—శ్రీమతి చోడవరపు సత్యవతీదేవి

"ఆస్తికుండనంచు అవినీతి పరుడై
మోసముల్ నొనర్చు భూతకంబె
నాస్తికుండె మేలు నయకారియై పో
విశ్వహిత చరిత్ర! వినుమమిత్ర!"

అంటారు కళాప్రపూర్ణ శ్రీకొండూరు వీరరాఘవాచార్యులుగారు తమ మిత్రశతకంలో' ఆస్తికులమని చెప్పుకొంటూ అన్యాయాలు చేసేవారిని గూర్చి కపటవేషధారులై సంఘద్రోహులుగా ప్రవర్తించే వారంటే ఆచార్యులుగారికి పరమ అసహ్యం. ఈవిషయాన్ని వారు తమ సాహిత్యంలో అడుగడుగునా సూచిస్తూనే వుంటారు ఆచార్యులవారు ఆధ్యాత్మిక వేత్త అయినా మానవత్వాన్ని మహనీయంగా భావిస్తారు.

మానవులు మానవతా దూరులై ప్రవర్తించడం ఆయనకు సుతరామూ గిట్టదు. అందుకే 'మిత్ర శతకం'లో యిలా అన్నారు.

"దంబు మీరనేడు డాక్టర్లు యాక్టర్లు
అజాపు పొట్ట చీల్చునట్టి మనసు
కలదు వేల కొంది కరకైన మనుజులే
విశ్వహిత చరిత్ర! వినుమమిత్ర!"

నేటి విద్వత్కవులలో శ్రీ వీరరాఘవాచార్యులు గారిది విలక్షణమైన స్థానము. ఆయన ఒక చేతశిల్పాన్ని, ఇంకొక చేతసాహిత్యాన్నీ అంది పుచ్చుకొని అసంఖ్యాక గ్రంథాలు వ్రాసి 'బ్రౌ'నవిపించుకొన్న మనిషి. కావ్యం, నవల, నాటకం, వ్యాసం, విమర్శ, సమీక్ష యిత్యాది సాహిత్య ప్రక్రియలలో వీరరాఘవాచార్యులుగారు త్రొక్కని త్రోవలేదు. దేనిని తీసికొన్నా పట్టింది బంగారం చేయగలనేర్పు ఆయనకున్నది. ఆయన 'అమరావతి' 'తోరణ' కావ్యాలు నవ్యకవిత్వంలో అగ్రశ్రేణికి చెందుతాయి. శతాధికంగా వ్రాసిన సాహిత్య వ్యాసాలు ఆంధ్ర సారస్వతం మీద ఆయనకుగల అధికారానికి దృష్టాంతాలు విరంకుశోపాఖ్యానం భోజరాజీయం, ధర్మపాల విజయం యిత్యాది ప్రాచీన కావ్యాలకు ఆయన వ్రాసిన పీఠికలు ఆయన పరిశీల దక్షతకు ఒరపిడి రాళ్లు. వేదాల దగ్గరనుంచి ఆనంద కుమారస్వామి వరకు గల సమస్త శిల్ప గ్రంథాలను అవలోకనం చేసి ఆయన వ్రాసిన శిల్పదర్శనం శిల్పతత్వాన్ని ప్రదర్శించే అపూర్వ దర్శనం. ఆయన శిల్ప కళాక్షేత్రాలు మనకు ఎన్నెన్నో కళాధాములను, శిల్ప తాత్విక రహస్యాలను పరిచయంచేస్తాయి. ఆంధ్ర శిల్పాన్ని గూర్చి ఆయన చేసిన పరిశోధనలు ఒక మహా గ్రంథంగా రావలసిన అవసరం ఎంతైనా వున్నది.



'కళాప్రపూర్ణ' శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

ఆచార్యులుగారి ఆత్మదర్శనం ఆంధ్ర దేశంలో మహాపండితులైన వేలూరి శివరామశాస్త్రి, వేటూరి ప్రభాకరశాస్త్రి, డా॥డి. సుబ్రహ్మణ్యశాస్త్రి మొదలైన మహావిద్వాంసుల ప్రశంసలను అందుకొన్నది. చార్వాక దర్శనం మొదలు అరవింద దర్శనం పర్యంతం గల ఆస్తిక, నాస్తిక దర్శనాలను అన్నిటిని పుడిసిలించి ఆచార్యులుగారు చేసే తాత్వికోపన్యాసాలు శ్రోతలకు ఎంతో విజ్ఞానాన్ని పంచిపెడుతూ వుంటాయి.

కపట యోగులన్నా, దాంభిక స్వాములన్నా వీరరాఘవాచార్యులుగారు అసహ్యించుకుంటూ వుంటారు. సమాజ మనేది సమతా భూమికను అనుష్ఠించకపోతే ఒడిదుడుకులకులోనై భంగపడుతుందని వారి విశ్వాసం. ఈ విషయాన్ని వారి ప్రతి గ్రంథము ఏదో రూపంగా సూచిస్తూనే వుంటుంది కుల, మత వర్గభేదాలు, ద్వేషాలు నశించాలని ఆచార్యులు గారి తలంపు, శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారికి వేమనగారికి అనుయాయులైన వీరు మానవ సమతాన్ని, విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని, ఆకాంక్షించడంలో ఆశ్చర్యమేముంది? వీరి 'మిత్రశతకం'ముఖ్యంగా సమాజంలో వున్న దోషాలను వేలెత్తి చూపడానికి, సమాజానికి సత్య సాక్షాత్కారాన్ని కలిగించడానికి వ్రాసినటువంటిదని ఏకొన్ని పద్యాలు చదివినా అర్థం చేసుకోగలుగుతాము ఆ గ్రంథములోని కులము, మతములు, కలిమి, ఓటు, పదవి కపటస్వాములు, మానవత, వనిత, మొదలైన శీర్షికలు ఆచార్యులుగారి గాఢమైన సంస్కరణాభిలాషకు నిదర్శనాలు.. కపట స్వాములను గూర్చి యిలా అంటారు:

"స్వామి వేషమూని సౌరపాట్ల బట్టి
జన్నములని విత్తమును దోచి
బ్రతుకు మోసగాండ్ర వలల
చిక్కకు మెపుడు"

"వేషమెన్న వెలిని శిష్ట తలంపది
జ్ఞానమొకటి మోక్ష సాధనంబు,
పట్టి వేషమూని వంచించునట్టి జగంబు"
"వికృత చిత్తులెట్టి వేషాలు వేసినా
కాంతలేదు ముక్తి కలనగూడ"
"మది విరక్తమైన మరి సన్యసమేల
వేషమునకు మనసు ఓటుగలదె
వేషమునకు బుధుడు విలువమొసంగునా"

ఇలాంటి రచనలచేత ఆచార్యులుగారు వేమన్నయోగిని తలపిస్తూ వుంటారు. తమిళంలో తిరువళ్ళువర్, కన్నడంలో సర్వజ్ఞుడు యిలాంటి రచనలచేసి సంస్కారానికి ఆనాడు త్రోవతీశారు కీర్తి ప్రతిష్ఠల కాంక్షించకుండా కర్తవ్యపాలనం చేయగమే వీరరాఘవాచార్యులుగారి లక్ష్యం. అందుకే తమ 'తోరణ' కావ్యంలో ఒక ఖండికలో యిలా అన్నారు.

"కర్తవ్యమన్నది ఒకనాటనుగావించికన్
కీర్తిప్రతిష్ఠ అవి కేవల మైహికంబుల్"

ఆధునిక సాహిత్య ప్రక్రియ అయిన నవల రచనలో కూడ ఆచార్యులుగారు సిద్ధహస్తులు కావడం పండితులకు ఆశ్చర్యంగా వుంటుంది. 'కళారాధన' అనే వీరి తొలి నవల.ఆశ్చర్యజనకమైన కథ. అశేషాంధ్ర పత్రికాపాఠకులను కాకుండా విశ్వవిద్యాలయాలను కూడా ఆకర్షించి పేరుపొందింది. ఇక లేపాక్షి సంగతి చెప్పనవసరమేలేదు. అది కేంద్ర సాహిత్య అకాడమీవారి బహుకృతి అందుకోతగినదని సాహితీవేత్తల భావన. కృష్ణదేవరాయల హయాంలో తిరుమలాంబను కథానాయకగా చేసుకొని వ్రాయబడినది 'మోహనాంగి' నవల. ఇందులోని నాగిని పాత్ర అపూర్వ సృష్టి. ఆచార్యులు వారికి స్త్రీ జాతిమీద వున్న అపూర్వ గౌరవాదరాలను ఈ నవల వ్యక్తం చేస్తుంది.

(వృద్ధ విమర్శకులు ఈ నవలను మెచ్చుకున్నారు. లేపాక్షి మోహనాంగి నవలలు చదివేటప్పుడు మనము విజయనగర సామ్రాజ్యంలో విహరిస్తున్నట్టే అనుభూతి పొందుతాం. ఈ నవల ఈ కోవకు చెందినది. చిలుమూరు శ్రీ రామా రూరల్ కళాశాల గురుకుల వ్యవస్థాపకులైన శ్రీ కొలిసాని వెంకట సుబ్బయ్య చౌదరిగారికి అంకితమీయబడుతున్నది. వేంకట సుబ్బయ్యగారు సామాన్యులైనను విద్యాప్రణయి నిపూడి నాస్తమ్యులైన వీరు తమ దగ్గరలోవున్న చిలుమూరులో ఆదర్శ విద్యాగురుకులాన్ని నెలకొల్పి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి మార్గం ఏర్పాటు చేశారు.

కొంతకాలంగా వీరరాఘవాచార్యులుగారు వేదాలను సూక్ష్మదృష్టితో పరిశోధించి ఎన్నో రహస్యాలను బైటపెడుతున్నారు ఆ కృషి సఫలమైతే దేశానికేకాదు ప్రపంచానికే ఒక మహోత్కృష్ట గ్రంథం అందుతుంది. కొన్నాళ్ళుగా వీరు రాస్తున్న యోగదర్శనంకూడా అచిరకాలంలోనే ఆంధ్రజనులకు అందబోతున్నది జీవితాన్నంతా సారస్వత సేవకే అంకితం చేసిన వీరరాఘవాచార్యులుగారి కృషికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటు కూడా అందినట్లయితే ఒక ఆంధ్ర మహోపాధ్యాయుని అమూల్య సేవలు సర్వులకు ఉపయోగించిన వారు తాయని ఆశిస్తాం

"జయంతితే సుకృతినో రససిద్ధాః
కవీశ్వరాః"

(తన "మోహనాంగి" నవలను శ్రీ కొలిసాని వెంకట సుబ్బయ్యగారికి అంకితమిచ్చే సందర్భంగా వీరరాఘవాచార్యులు గారికి చిలుమూరులో సన్మానం జరుగుతున్న సందర్భంగా.)

పాఠికి!

నీ మాటతో ఉలికిపడుతున్నాను
నీ శబ్దంతో త్రుళ్లిపడుతున్నాను
నీ పాటతో ఊగిపోతున్నాను
నీ నినాదంతో ప్రతిధ్వనిస్తున్నాను
నాలో
కొండలు
లోయలు
సముద్రాలు
నదులు
సరస్సులు
అదే మాట
అదే పాట
అదే శబ్దం
అదే నినాదం
ఇదిగో ఈ క్షణం
ఇదే క్షణం
నీలో కలిసిపోతున్నాను
నీలో కరిగిపోతున్నాను
నీ ఆత్మలో లీనమౌతున్నాను

— విజయచంద్ర



అది సరేగాని ఒరే, కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తే, అంతా సమానమే కదా, మరి కొబ్బరి చెట్టు ఎవడెక్కుతాడ్రా? అడిగాడు మా బంధువొకాయన నన్ను

నిజమే! గొప్ప చిక్కే వచ్చింది అంతా సమం కాదు అనుకొనే సంఘంలో అయితే ఒకడు ఎక్కువ, ఒకడు తక్కువ అనే తేడా పెట్టుకొని ఆ తేడాలోటి ఒకడి చేత ఒక రకం పనులూ, ఒకడి చేత యింకోరకం పనులూ చేయిస్తాం కాని అంతా సమమే అనిపించి అలాంటి తేడా లున్న పనులు చెయ్యమంటే ఎవరు చేస్తారు? అందరూ గొప్పగా వుండే పనులే చేస్తా మంటారే తప్ప తక్కువగా వుండే పనులు చేస్తా మంటారా? మరి అలాంటప్పుడు కొబ్బరిచెట్లెక్కడం లాంటి పనులు ఎవరు చేస్తారు? అంతా సమం అంతా సమం అని భజన చేసే సంత సులువు పనులు జరిపించడంలో లేదే ఇదెక్కడి గొడవ వచ్చిపడింది అనిపిస్తుంది

మా బంధువు తన సందేహ నివృత్తి చేసే సాధనం నావద్ద కనిపించడం లేదన్నట్టుగా పోజు పెట్టాడు ఆరకంగా కమ్యూనిజం ఓడిపోతున్నదని ఆయన సంబరం

"మీరన్నదాంట్లో నిజం లేక పోలేదు కానీండి, ఒకటడుగుతాను చెబుతారా?" అన్నాను.

"అహా! నిరభ్యంతరంగానూ" అన్నాడు యింకా తన చెయ్యిపైనే వుందన్న భావంతో

"మీరు రోజూ ఉదయమే మీ గెడ్డం మీరే గీసుకుంటారే! మీ తాతగారికి ఆ అలవాటు వుండేదా?" అన్నాను.

"అప్పటి రోజులు వేరు. వాళ్ళకి యిలా తమ గడ్డంతామేచేసుకునే ఖర్మం పట్టలేదు యిప్పటి పరిస్థితి వేరు" అన్నాడు.

"సరే అందులోని ఖర్మం ధర్మంసంగతి కాదు లెండి నేను ప్రశ్నించేది. అది మంగలిచేసే పని అనిపించే రోజులనించి ప్రతి ఒకరూ అలాంటి పని చేసుకునే రోజులకి వచ్చాంకదా"

"అదేమిటి అభివృద్ధి అంటే! ప్రతి వాడూ నీచమయిన పని చేసుకునేటట్టు దిగజారడమనా సమం కావడం అంటే" అన్నాడాయన

"అక్కడే పొరపడుతున్నారు, పనికి ఉచ్చం నీచం అనేవుండదండి, అలాంటిది భావనలోనే వుంటుంది"

"అలా అయితే పాకీపని ...."

అంటూ మొదలెట్టాడాయన

"కరుణశ్రీగారు పాకీపిల్ల మీద సానుభూతి చూపిస్తూ పద్యాలు రాశారు చూశారా! ప్రతీ తల్లీ ఒకప్పుడు అంతే యిది వాడిన కోసం చెపుతున్నాననుకోండి యింతకీ పాయిఖానామిటంటే పని చెయ్యడమనేది అసలు ముఖ్యం. ఆ పనీ చెయ్యకుండా పోయినపోతుల్లా మెక్కడ మనేదే నీచం."

"అలా అయితే మీ కమ్యూనిస్టులు అందరూ కలిసి వీధులు తుడుస్తారా?" అన్నాడాయన ఎత్తిపొడుపుగా.

"ఆ పని గాంధీగారి బేసిక్ ట్రెయినింగ్‌లో చేయిస్తారు లెండి" అన్నానుఅదే ధోరణిలో

"అది మీకు సరిపడదుగా" అన్నాడాయన

"అవును మీలా ఆలోచించడం మాకు సరిపడదు. మీ ఆలోచనల్లో యేమిటి! యీ వున్నది వున్నట్టుగానే వుండే మేం చెప్పే సమానత్వం యెలా సాధ్యం? అని. మేం అలా ఆలోచించం. పరిస్థితులు మారతాయి. దృక్పథమూ మారుతుంది అని ఆలోచిస్తాం. ఈనాడున్నవి యిలానే వుండవు సగం పనులు యంత్రాలు చేస్తాయి. నిత్యజీవిత వ్యవహారంలో కూడా, యిప్పుడు కమ్యూనిజం అధికారంలో లేని అమెరికా లాంటి దేశాల్లో, యంత్రాలే చేస్తున్నాయి. బట్టలుతకడం దగ్గర్నుంచి యిళ్లు తుడవడం దగ్గర్నుంచి యంత్రాలు వాడకంలో వున్నాయి. అలాంటప్పుడు యిది చాకలిపని, యిది మంగలి పని అని కేటాయింపు చేసేది, అదేదో తక్కువపనే భావన యెలా వుంటుంది క్రమేపీ అవి పోతాయి. అంతెందుకూ మీ పల్లెటూళ్ళలో మీకు కనిపిస్తున్న ఈ తేడాలు ఓడ్రాంటాయిలాంటి సిటీల్లో మీకు కనిపిస్తున్నాయా? అంతా నీట్‌గా డ్రెస్ వేసుకుని బస్ ఎక్కితే ఎవరు మీకు చెప్పే నీచమైన పనిచేస్తున్నాడో యెవడు గొప్పపని చేస్తున్నాడో చెప్పలేరు అందుచేత పరిస్థితులూ మారుతాయి పని పద్ధతులూ మారుతాయి. ఆలోచనలూ మారతాయి." అన్నాను,

"అయితే అదసలే, మొదలేనికూడాకలగా పులకం అయిపోతాయన్నమాట" అన్నాడాయన వెటకరంటూనూ

"పనిమనిమల్లి అవా మొగా అని తగిలిస్తున్నారు కొబ్బరి చెట్టుమీద్కెక్కి దగ్గర్నుంచి మమ్మల్ని యెక్కడికి జూదాలు వంటలనీ ఇంటి పనీ యింత కాలమూ స్త్రీల చేత స్త్రీపుల్లో మార్పువస్తే నప్పుడు వాటికుండే న్యూనతలేకుండా పోవడమే కాదు."

"అయితే మొగాళ్లు కొంతకాలమూ ఆడాళ్లు కొంతకాలమూ వంటచేసుకుని పిల్లల్ని కనవచ్చు" అన్నాడాయన నవ్వుతూనూ.

"పిల్లల్ని కనడమనేది మీరనుకునే పని లాంటిదిగా భావిస్తే అలానే చేస్తారు లెండి మళ్ళీ యింతసేపూ ఆలోచించి బుగానే అలా అన్నారు ఆ ధోరణి మార్చుకోండి" అని ముగించాను.

[illegible]

సజీవస్వప్నాలు

జరిగిన కథ

[కృష్ణా-పద్మా యువజంట. తమ యిద్దరబ్బాయిల్ని,.. ఒక అమ్మాయినీ తీసుకొని క్లబ్ వార్షికోత్సవానికెళ్ళారు. గోపి అనే పన్రాడేళ్ళ వ్యక్తిత్వాన్ని చూసి ఆకర్షితురాలైన పద్మ, వయసుకి మించిన ఆలోచనలు గోపీ భవిష్యత్తుపై దెబ్బతీస్తాయేమోనని భయపడింది.

మరుసటిరోజు కాలేజీకి సెలవుపెట్టి గోపీవాళ్ల అమ్మని చూడటానికి వెళ్లింది పద్మ. తీరా ఆమె తన ప్రాణ స్నేహితురాలు పార్వతేనని తెలుసుకొని సంతోషించింది. పార్వతి కుటుంబం దారిద్ర్యం అనుభవిస్తున్నట్లు, పార్వతి భర్త అనారోగ్యంగా వున్నట్లూ పద్మ తెలుసుకుంది. పార్వతి భర్త కాలేజి రోజుల్లో తన పరిచితుడైన రావే అని తెలుసుకొని పద్మ సంభ్రమాశ్చర్య సంతోషాలు పొందింది.

అదివారంనాడు పార్వతి యింటికి వెళ్ళిన పద్మ రావునీ, పార్వతినీ పిల్లల్నీ కారులో తన యింటికి తీసుకెళ్ళింది. రావుకి స్పెషలిస్టుచేత వైద్యం చేయించే విషయంలో ఎంతో కష్టంమీద పార్వతిని ఒప్పించింది పద్మ. పరీక్ష చేయించుకునేందుకు రావుని ఒప్పించాడు కృష్ణ. రావుపట్ల యింత అభిమానం చూపే పద్మ అతన్ని ఎందుకు పెళ్ళి చేసుకోలేదో తెలుసుకోవాలని కృష్ణ కుతూహలం చూపాడు. పద్మ చెప్పినదాన్ని బట్టి, రావు, పద్మల మధ్య అనుబంధాన్ని మధించగా వచ్చిన అమృతాన్ని పద్మ కందించి, గరళాన్ని రావు మింగాడని గ్రహించాడు కృష్ణ.

మరుసటిరోజు పద్మ యింటికి పార్వతి చేరుకునేసరికి, అక్కడ మహిళా సంఘ కార్యవర్గ సమావేశం జరుగుతూవుంటుంది. కడుపు కాలే వ్యక్తి అన్యాయాన్ని అవమానాన్ని పేదరికపు కరుకు దెబ్బల్ని దిగమింగాల్సిన వర్గానికి చెందిన పార్వతిని మహిళా సంఘాలు చేపట్టాల్సిన కార్యక్రమాల విషయంలో సూచనలిమ్మని పద్మ సూచిస్తుంది. కోపంగా పద్మవంక చూస్తూ చూస్తుండిపోయింది పార్వతి.

—ఇక చదవండి].

"ప్రొఫెసర్ గారు [illegible] కోరుతున్నాం" అంది డాక్టర్ కుముద.

"క్షమించాలి మీలాంటి పెద్దలు సేవా హోదా సూచనలు యివ్వగల అనుభవం గాని లేవు నాకు. కడుపునింపుకోవడానికి పడే బాధ తోటే నా బ్రతుకు గడిచిపోతూంది తప్పితే తీరిగ్గా యిలా కూర్చొని యిలాంటి విషయాలు ఆలోచించే వ్యవధి లేదు నాకు" తలవంచుకునే చెప్పింది పార్వతి.

"లేదు పారూ! నువ్వు మాట్లాడితీరాలి నీ అభిప్రాయాన్ని చెప్పాలి." పట్టుదలగా అంది పద్మ. మిగతా వాళ్లు కూడా తన్నే దిన్నట్లు చూశారు. కొన్ని నిమిషాలు ఆలోచించి పార్వతి మంద్ర స్వరంలో చెప్పడం మొదలు పెట్టింది.

"మీ అందర్నీ చూస్తుంటే నాకు చాల సంతోషంగా వుంది. మీకు తగ్గ సమస్యలు మీకూ వుండే వుంటాయి. కాని వాటిని భూతద్దంలో చూచి అవే ఘోరమైన సమస్యలనుకుని వాటితోనే మీ బ్రతుకుల్ని విస్మారం చేసుకోవడంలేదు, సాటి మనుష్యుల భయంకరమైన సమస్యల్ని గురించి మీరు యింతగా ఆలోచించి ఏం చేయాలా అని తహతహ లాడడం నాకు చాల ఆనందాన్ని కలిగిస్తుంది. ముఖ్యంగా మీ క్రమశిక్షణ నాకు చాలముచ్చట కలిగించి మహిళా సమాజాలమీద నాకున్న ఏకపక్ష దురభిప్రాయాన్ని మారుస్తూంది." ఒక క్షణం ఆగింది పార్వతి.

"ఇందాక శ్రీమతి నిర్మలగారు, మా నన్నకూడ మీ మీ భర్తలు మీ కిచ్చే స్వేచ్ఛను, మీకు పంచే ఆప్యాయతను, తమ అర్ధాంగిగా మీ కిచ్చే గౌరవాన్ని, విలువను వివరించారు మీ మాటలు విన్నాక స్త్రీ బానిస బ్రతుకు బ్రతకడం లేదు అనే భ్రమ గలుగుతూంది నాకు కాని... మీలా నిజంగా తోటి మానవుడికి సహాయ పడాలనే ఆరాటం వుంటే సాటి స్త్రీని బానిసత్వాన్నుండి, పేదరికపు కబంధ హస్తాల్నుండి తప్పించాలనే నిజాయితీ వుంటే మీ భర్తలు మీకిచ్చే స్వేచ్ఛను, ఆప్యాయతను, గౌరవాన్ని ఉపయోగించుకోండి. మీ లక్ష్యసాధనకు వాటి నడ్డా పెట్టుకోండి" ఆవేశంగా మాట్లాడుతున్న పార్వతి వైపు అయోమయంగా చూశారంతా.

"పార్వతిగారూ! మీరు చెప్పింది మా కర్థం కావడం లేదు" అంది డాక్టర్ కుముద. సన్నగా నవ్వింది పార్వతి.

"భర్తలు తమ సంపాదన అక్రమమైనదైనా, సక్రమమైనదైనా, అది తమ భార్యా బిడ్డలకోసమే నంటారు. మీ భర్తల అక్రమ సంపాదనతో లభించే సుఖాల్ని మీరు పరిత్యజించండి, మీ భర్తలకు నచ్చచెప్పకపోతే ప్రతిఘటించండి. అంతకీ వినకపోతే సత్యాగ్రహం చెయ్యండి. బ్లాక్ మార్కెటీర్లు, లంచగొండి ఆఫీసర్లు, మనుషుల రక్తాన్ని త్రాగే డాక్టర్లు, డబ్బుకోసం మనుషుల్ని నడివీధిలో అమ్మేసే చాతుర్యంగల లాయర్లు బాధ్యతను విస్మరించే టీచర్లు-యిలా ఎన్నో రకాలుగా, ఎన్నో వృత్తుల్లో వున్న మీ భర్తల్ని మీ సత్యాగ్రహంతో సరైన దారిలోకి త్రిప్పండి. మీ పిల్లల్ని కేవలం సుఖాలమైకంలో వుంచక లోకంలోని దుఃఖాల్ని, సమస్యల్ని వాళ్ళు గుర్తించేలా పెంచండి రేపటి సమాజంలో మీ పిల్లలు మా పిల్లల్ని దోపిడి చేయకుండా వుండేలా శిక్షణ నివ్వండి మీరనుభవిస్తున్న యీ భోగం కొన్ని వందల మంది నిర్భాగ్య సోదరుల కన్నీటికి ప్రతిఫలమని, కొన్ని వందల మందిని దోపిడి చెయ్యగా వచ్చిందనే స్పృహ మీకు గల నాడు మీ ఖరీదైన చీరెలు, మీ మ్యాచింగ్ సెట్ల బంగారునగలు, బోషాణాలు, ఇంపాలా కారులు మీ బ్రతుక్కి పెద్ద బరువుగా తోస్తాయి కడుపు నిండిన వర్గంలో వున్న మీరు మీ భర్తలు యీ విధంగా మారిన నాడు, న్యాయంగా ప్రవర్తించిన నాడు, మీ రిలా ప్రత్యేకంగా క్లబ్బులంటూ పెట్టి ఎప్పుడే సేవా కార్యక్రమాలు నిర్వహించాలా అని బుర్రలు బద్దలు కొట్టుకో నక్కరలేదు. మీ దాన ధర్మాలతో తెలిసో తెలియకో మరి కొంత మంది మీద మత్తుమందు చల్లి, మీ దోపిడీవర్గానికి వాళ్ళను గులాముల్ని చెయ్యనక్కర లేదు" తన ఆవేశానికి సిగ్గుపడుతున్నట్లుగా హఠాత్తుగా ఆగిపోయింది పార్వతి. చిత్తరువుల్లా ఆమె మాటలు వింటున్న వారందరిలో క్రమేపీ కొంచెం చలనం వచ్చింది.

"పార్వతిగారి భావం నా కర్థమయింది క్లబ్ తరఫున ఆర్భాటంగా నేను సంవత్సరానికి నాలుగయిదు సార్లు చేసే రెండు మూడు గంటలు నిర్వహించే కంటే. రోజూ నా క్లినిక్ కి వచ్చే రోగుల్ని కేవలం డబ్బుమీద దృష్టి పెట్టుకుని కాక, న్యాయంగా సహృదయతతో చూస్తే చాలు. మా వారు క్లబ్ తరఫున నడిపే ఉచిత నేత్ర చికిత్సా కేంద్రాలకు బదులు మామూలు రొటీన్ లో బడుగువర్గాలకు నిస్వార్థంగా వైద్యం చెయ్యాలి ఆమె అభిప్రాయాన్ని నే నంగీకరిస్తున్నాను నేను, మావారు ఆమె సూచన మేరకు ప్రవర్తించడానికి ప్రయత్నిస్తామని మీ ఎదుట నేను ప్రామిస్ చేస్తున్నాను" అంది డాక్టర్ కుముద నిశ్చల కంఠంతో, కుముద మాటలతో స్పష్టాస్పష్టంగావున్నమిగతావారిఊహాలుఓరూపాని కొచ్చాయి.

"మావారు చెప్పింది చాల సబబుగావుంది అందుకే అంటారు అనుభవం ఊహకంటే చాల పదునైనదని. 'పారూ' చేసిన సూచనను అనుసరించి మన లక్ష్యసాధన కొరకు మనమెలా నడుచుకోవాలో వ్యక్తిగతంగా మనం నిర్ణయించుకోవాలి. కుముద అప్పుడే మనందరికీ ఆదర్శప్రాయంగా ప్రామిస్ చేసింది. ఇదే వాగ్దానాన్ని అందరి ఎదుట కాకపోయినా మనకిమనమైనా చేసుకోవాలి వచ్చే జనరల్ మీటింగ్ లో మన ఈ క్రొత్త ప్రణాళికను సభ్యులందరి ఎదుటపెడదాం" అందరి వైపూ ఒక సారి చూచింది పద్మ అంతా ఆలోచనల్లో మునిగిపోయారు. సడెన్ గా శ్రీమతి అరవింద గలగలా నవ్వింది.

"ఒక సినిమా, ఒక పుస్తకం మనిషి బ్రతుకును ప్రభావితంచేసి మంచివైపుకాని, చెడువైపుకాని త్రిప్పగలుగుతుందా? ఒక వేళ త్రిప్పగలిగినా అది తాత్కాలికమే అనుకునేదాన్ని నేను. కాని ఒక మంచి మనిషి మెదడులో పుట్టిన చిరుఆలోచన మనల్నందరినీ ఎంతగా ప్రభావితం చేస్తూంది! యిది తాత్కాలికమే అవనీయ్, క్రొత్తరకంగా బ్రతుకును మళ్ళించాలనే ఆవేశం క్షణకాలమే అవనీయ్, ఈ క్షణం ఎంత పవిత్రమైనది! యింతవరకు మన బ్రతుకుల్ని, అతి సహజంగా, మన భర్తల వృత్తివిధానాన్ని. సంపాదనా దాహన్ని చూచి గొప్పగా ఫీలయ్యే మనకి గత జీవితం ఎంత దారుణంగా కనిపిస్తూంది క్షణంలో!... కాని ఈ క్షణం క్షణంగానే ముగియకూడదు, ఈ క్షణం కోటి కోటి క్షణాలై, మనలో మొదలైన ఈ స్పందన కోటి కోట్ల గుండెలకు వ్యాపించాలని నా కోరిక" ఆవేశంగా, గద్గదంగామాట్లాడుతున్న అరవింద మాటలకు అప్రయత్నంగా చప్పట్లు చరిచారు మిగతా మహిళలంతా.

ప్రకృతి తను రాత్రి కప్పుకున్న నల్లటి దుప్పటిని మడత పెడుతూంది. వన మయూరిలా నాట్యం చేసుకుంటూ వచ్చి ఓ గాలి పిల్ల పద్మ చెక్కిలిని సున్నితంగా స్పృశించింది. ఆ స్పర్శతో పద్మ తనువెల్లా పులకరించి అరచేతులతో చెక్కిళ్ళను మృదువుగా రాసుకుంటూ తోటలోకి చూస్తూంది. కిటికీ దగ్గర ఆర్చిలా కట్టిన మనీ ప్లాంట్ పద్మ వైపు తొంగిచూస్తూంది. అరవిరిసిన మందారాలు, అప్పుడే విచ్చుకొన్న గులాబీలు. సౌరభాలు వెదజల్లుతున్న సన్నజాజులు పద్మను తోటలోకి రా రమ్మని ఆహ్వానిస్తున్నాయి. మంచం మీదనుండి దిగబోయింది పద్మ.

"పమూ" కృష్ణ చేతులు పద్మ నడుమును చుట్టేసి దగ్గరకు లాక్కున్నాయి.

"ష్! ఏమిటా అల్లరి, పిల్లలు లేస్తారు" కృష్ణ ఒళ్ళోనుండి లేవడానికి ప్రయత్నిస్తున్న పద్మ శరీరం ప్రణయోద్వేగంతో కంపిస్తూంది.

అమృతాన్ని చవి చూపిన అధరాల్ని విరిచి కృష్ణను వెక్కిరించింది పద్మ.

"సదా పమా, గమా, పపా" అల్లరిగా చేతితో పద్మ వీపు మీద తాళం వేస్తూ పిలుస్తున్న కృష్ణను మింగేసేలా చూచింది పద్మ.

"సంగీత జ్ఞానం ఎక్కువై పైత్యంలోకి దించిందా మహాశయా!" కృష్ణనుండి విడి వంతాన దూరంగా జరిగింది పద్మ.

"ఆ పైత్యానికి మందు నీ తియ్యటిస్పర్శ కాదా పద్మా!" పద్మను దగ్గరకు లాక్కుని ఆమె గుండెలమీద తలవాల్చుకుని పడుకున్నాడు కృష్ణ

"పద్మా!" మత్తుగా పిలిచాడు కృష్ణ.

"ఊఁ" కృష్ణ ఉంగరాల జుట్టును యిష్టం వచ్చినట్లు చెరుపుతూ శిల్పి తన నైపుణ్యాన్నంతటినీ వెచ్చించి మలిచినట్లున్న అతని అందమైన కళ్ళవంక అరమోడ్పు దృక్కులతో చూచింది పద్మ.

"పద్మా! నీ గుండెల దప్పుడులోని సంగీతం, నీ శరీర కంపనంలోని సొంపు, నిత్య నూతనంగా కనిపించే నీ హృదయ సౌందర్యం, వీటి అనుభూతిని అనుక్షణం" పొందుతున్న నేను చాల అదృష్టవంతుడిని పద్మ హృదయం ప్రేమతో, తృప్తితో, గర్వంతో పొంగిపోతోంది. యీ భావాలన్నీ పద్మ గుండెలలో నుండి రక్తం ద్వారా ప్రవహించి పద్మ చేతుల్ని చేరుకుని అక్కడ నుండి కృష్ణకు చేరుకున్నాయి

"ఏమిటండీ యీ రోజు ఏ కవిత్వంతో నన్ను గాభరా పెట్టేస్తున్నారు? ఒంట్లో బాగుందా?" చెంపల మీద, పొట్టమీద చెయ్యేసి చూసి గాభరా నటించింది పద్మ "కృష్ణా! నా కలల్ని పండించే వ్యక్తి నా భర్తగా దొరకడం నా అదృష్టం కాదా. దాంపత్య జీవితం గురించి నేనెన్ని మధుర స్వప్నాలు కన్నాను! నా భర్త కంటిలో కనుపాపను నేనవాలని, నా భర్త పెదవిపై చిరుహాసాన్ని నేనవాలని, నా భర్త గుండెల్లోని ఎర్రటిరక్తాన్ని నేనవాలని, నా భర్త మెదడులోని జీవకణాలన్నిటిలోనూ నేనే నిండిపోవాలని ఎన్నెన్ని కలలు కన్నాను!! దాంపత్య జీవితపు తొలిరోజుల్లో ఒకరి కోసం ఒకరం ఎంత ఆరాట పడే వాళ్ళమో, చివరి రోజుల్లో కూడ అంతే ఆప్యాయతతో జీవించాలని, మనల్ని కట్టి వేసేది వయసు తెచ్చే ఆకర్షణ, యౌవ్వనం తాలూకు మోహం కాక కలకాలం నిలిచే ప్రేమబంధం కావాలని నేనెంతగా అనుకున్నాను! నా కలల్ని పండిస్తున్న మిమ్మల్ని, మన పెళ్ళయిన ఇన్ని సంవత్సరాల తరువాత కూడా ప్రతిరోజూ తొలి రోజులా అనుభూతి నందిస్తున్న మిమ్మల్ని పొందడం నా అదృష్టం కాదా!" యివన్నీ పద్మ విప్పి చెప్పలేక పోయింది. సంతోషంతో మెరిసే కళ్ళలో కృష్ణను చూస్తూ గాఢంగా, ఆపుకోలేని తమకంతో కృష్ణ చెక్కిలి మీద ముద్దు పెట్టుకుంది.

"హా అక్కో! యీ అకాల అనుగ్రహానికి మెచ్చితిని కోరుకో ఏ వరం కావాలో!" చిలిపిగా పద్మవంక చూశాడు కృష్ణ.

"డాడీ! అన్నలు మంచం మీద నుండి దోమతెరను తప్పించుకుని దిగుతూంది ఉష. ఉష గొంతు విని చటుక్కున కృష్ణకు దూరంగా జరిగి, కృష్ణ అల్లరితో అస్తవ్యస్తంగా పడిన పయటను సరిచేసుకుంది పద్మ.

"గుడ్ మార్నింగ్ వందూ...!" ఉషవైపు చేతులు చాచాడు కృష్ణ.

"గుడ్ మార్నింగ్ డాడీ అండ్ మమ్మీ" అంటూ కృష్ణ పొట్టమీద బోర్లాపడుకుని బల్లిలా కరుచుకు పోయింది ఉష. ఎవరైనా ఆ అమ్మాయిని తన నుండి లాక్కుపోతారేమో నన్నట్లుగా తన రెండు చేతుల్తో చుట్టాడు కృష్ణ.

"డాడీ: మీరు గాడ్ శివా నా లేక కింగ్ దశరథానా?" సీరియస్‌గా అడిగిందిఉష.

"అదేమిటి వందూ:" ఆశ్చర్యంగా కూతురి వంక చూశాడు కృష్ణ. పద్మకు అర్థమయిందనేట్లుగా వుంది.

"మరి మీరు మమ్మీని వరం కోరుకో మంటున్నారు కదా డాడీ!" నవ్వారు కృష్ణ పద్మ.

"ఏం డాడీగాడ్ శివా కాదూ, కింగ్ దశరథా కాదు, హిజ్యూజ్ ఓన్లీ డాడ్ కృష్ణా!" అంది పద్మ నవ్వుతూ

"డాడ్ కృష్ణా కాదు మమ్మీ, మా డాడీ కృష్ణా!" అంది ఉష తండ్రి బుగ్గమీద ముద్దు పెట్టుకుంటూ.

"డాడీ గాడ్ కృష్ణా అయితే మరి పదహారు వేల ఏడుగురు మమ్మీలను ఎక్కడనుండి తెద్దాం తల్లీ!" కూతురి బుగ్గను చిన్నగా సాగదీసింది పద్మ. యీ ఒక్క మమ్మీ [illegible] వేల మమ్మీల పెట్టు మనకి ఒక్క మమ్మీ చాలు కదూ వందూ"

"ఎస్ డాడీ!" అంది ఉష బుగ్గను చేత్తో రాసుకుంటూ.

"డాడీ! పదహారువేల ఎనిమిది మంది మమ్మీలు నాబుగ్గల్ని లాగా లాగితే నా బుగ్గలేం కావాలి డాడీ!" అమాయకంగా అడిగింది ఉష. ఇంతలో తలుపు నెవరో దడదడ బాదారు.

"పంగమ్మ వచ్చినట్టుంది" అంటూ తలుపు తీయడానికి లేచింది పద్మ తలుపు తీసిన పద్మ విభ్రాంత పోయింది. రెండు శవాలు అమాంతం ఆవిడ కాళ్ళమీద పడిపోయాయి "పాపమ్మగారో" అనే పిలుపు వినబడినప్పుడు కాని అవి శవాలు కావని, శవాకారంలోవున్న ఒక ఆడమనిషి, మగ మనిషి అని నిర్ధారించుకోలేక పోయింది

"పాపమ్మగారో! నువ్వేడక్కూ నాతల్లో" అంటూ శోకాలు పెడుతున్న ఆడమనిషిని గుర్తించింది పద్మ. ఆవిడ మాదిగ జనిపి ఎనాటమీ థియేటర్‌లో కొక్కేనికి తగిలించిన బక్క స్కెలిటన్ తన ఎదుట నుంచున్నట్లుగా ఫీలయింది జనిపి మరిది 'కోటడి'ని చూచి పద్మ.

"అరె! జనిపి! కోటడూ! ఏమయింది? యిలా వచ్చారేమిటి?" దిగ్భ్రాంతి నుండి అప్పుడే తేరుకుంటున్న పద్మ వాళ్ళపై ప్రశ్నల వర్షం కురిపించింది. పరివారంలోని దీనత్వమంతా రూపుదాల్చుకుని నుంచున్నట్లుగా వున్నారు వాళ్ళిద్దరు. వాళ్ళిద్దరి ఒంటిమీద మాంసమంతా ఒలిచి త్రాసుకొలిచితే కేజీ కూడా తూగేట్టులేదు. కాంతిలేని కళ్ళనుండి నీళ్ల ధారాపాతంగా కారుతున్నాయి. చికేసిన తాటికాయలా వుంది జనిపి తల. సగం కాలి [illegible] శవం చర్మంలావుంది ఆవిడ చర్మం. ఎడంచేతిమీద బొడిపించిన పచ్చబొట్టు కనిపించీ కనిపించకుండా వుంది. ఆవిడ చేతిని చూచి తన చేతివంక చూచింది పద్మ. తనప్రమేయం లేకుండానే పద్మ మనసు గతం వైపు పరుగు తీసింది

ఇరవై యేళ్ళ జనిపి ఆరేళ్ళ తననెత్తుకుని ముద్దులాడడం గుర్తొచ్చింది 'దాన్నెందుకు ఎత్తుకుంటావేమిటే తల్లీ! అంటువడిపోతావు' అని నాయనమ్మ మొత్తుకుంటున్నా వినేది కాదు తను. ముసుగు నీలం రంగు, ముదురాకుపచ్చ చీర కట్టి బిగించివేసిన జడ పిరుదుల క్రింద వ్రేలాడుతుండగా తమఇగన్నేరు చెట్టునుండి అమ్మ, నాయనమ్మ చూడకుండా కోసుకుని పెట్టుకునేది. పూలరథంలా ఎప్పుడూ నవ్వుతూ, త్రుళ్ళుతూ వుండే జనిపి వెంట తాను తరచు వాళ్ళగూడెం వెళ్ళేది. జనిపి కొని పెట్టిన మరమరాల వుండలు, జీడీలు తిని ఏమి ఎరగనట్లు యింటికి వచ్చేది. జనిపి చేతి ప్రక్క తన చేతి నుంచి తదేకంగా చూస్తూ వుంటే జనిపి గలగల నవ్వేది.

"ఎంత పాపమ్మ గోరూ! మనిబొగ్గు వక్క బంగారంలా మెరుస్తూంది కదూ తవరి చెయ్యి" అనేది.

"మా తల్లి బుంగవన్నెబొమ్మ. ఎవురింట అడుగుబెడితే ఆరిల్లు బంగారంతో నిండిపోద్ది" అని తన చెంపలు నిమిరి ముద్దు పెట్టుకునేది. పట్టులా వుండే తన జుట్టును పట్టుకుని చూచి తన తలదగ్గర ముక్కుని వుంచి, గుండెల్నిండా గాలి పీల్చుకుని 'అబ్బ! ఎంత సువాసన! ఎంత సువాసన! ఏం నూనె రాసుకుంటారు పాపమ్మగోరూ తవరు" అని అడిగేది, మళ్ళీ తనకుతానే సమాధానం చెప్పుకునేది.

"ఆఁ! గుర్తొచ్చిందిలెండి. అదేదో ఏర్లూ, మల్లెపూలూ. యింకా ఏటో కలిపి రాసారమ్మగోరు, దాని పేరేంటి, ఏం పేరబ్బా!" అని బుర్ర గోక్కుని ఆలోచించేది. అంతలో గుర్తొచ్చినట్లు, కళ్ల నక్షత్రాల్లా మెరిసిపోతూవుండగా నవ్వుతూ చెప్పేది.

"ఆఁ! ఒగరుసూని ఓగరుసూనె" జనిపివంక, ఆమెవిలక్షణమైనఅందంవంకసంభ్రమంగా చూస్తున్న తనకు కొంచెం చలనం వచ్చేది

"ఒగరుసూని రాదు, జనిపీ అగరుసూనె" అని ఆమె పొరపాటును దిద్దేది. పక్కున నవ్వేది జనిపి.

"ఆఁ, అదేలె పాపమ్మ గోరూ! మట్టి పిసుక్కునేదాన్ని నానోటిలిపలుకుతా ఏటలాటి సుతారపేర్లు!" జలపాతం విరిగి పడినట్లు నవ్వే జనిపి అంటే, జనిపిపెట్టే మరమరాల వుండలు, జీడీలు అంటే తనే యిష్టంగా వుండేది. అమ్మ వీపు పగలగొట్టినా, నాన్న పెద్దపెద్ద రంకెలేసినా, నాయనమ్మలు బుగ్గలు సాగదీసినా ఆ వ్యామోహాన్నుండి తప్పించుకోవడం తన వల్లయ్యేదికాదు. అసలా ప్రయత్నమే చేసేదికాదు తను. చాటుగా తనెలాగా గూడానికి వెళ్ళేది. ఒకసారి కొంచెం పెద్దయాక, జనిపి వంకలో కూర్చొని మరమరాల వుండ తింటున్న తనవిచూచి ఎవరో చెప్పారు నాన్నగారికి. ఆరోజు తనవల్ల జనిపి ఎన్ని తిట్లుతిందో! తనవీపుమీద ఎన్నిఅట్లు పడ్డాయో ఆరోజునుండి గూడానికి వెళ్ళటం మానింది తను. స్కూలుకు వెళ్ళి వస్తూనో, స్నేహితుల దగ్గరకు వెళ్ళి వస్తూనో జనిపికి తనెదురయితే సంతోషంతో పొంగిపోయేది. ఆనందంతో కన్నీళ్లు పొరలివచ్చేవి.

"బావున్నారా పాపమ్మగోరూ!" అని అడిగేది అటు యిటూ చూచి.

(సశేషం)

వైద్యవిజ్ఞానం

పాముకాటు-2

కోరలు

విషమున్న పాము లన్నింటికి పై దవడలో కోరలుంటాయి. కొన్నిటిలో అతిచిన్నవిగా 2 మిల్లీమీటర్ల లోపు పొడవు వుంటే మరి కొన్నిటిలో అతి పెద్దవిగా 2 సెంటీమీటర్లు మించిన పొడవుండును. పాము కోరలు మార్పు చెందిన పండ్లు మాత్రమే. కోరలు పై దవడ ముందు భాగములోగాని వెనుక భాగములోగాని ఇరుప్రక్కలఉంటవి, విషపు గ్రంథుల నుండి విషము కోరల మొదలుకు చేరును. అప్పటినుండి కోరల లోని రంధ్రము లేక గాడిగుండా కరవబడిన కాటు లోనికి చేరును రంధ్రము కొంతమధ్యన గాని, కోరకు ఒక ప్రక్కగా గాడివలె గాని యుండును.



కోరలు - కాట్లు

ఈ గాడి మాత్రము అతి పలుచటి పొరతో కప్పబడి యుండును. పొడవుగా యుండు కోరలు కదలిక గలిగి దవడలు మూసి యున్నపుడు వెనుకకు అనగాగొంతు వేపునకు వంగియుండును. త్రాచు పాములో కోరలు చిన్నవిగను నిటారుగను వుండును. కట్లపాములో కోరలు అతి చిన్నవి, సన్ననివి. ఈ రెండింటి కోరలలో ఒక ప్రక్కగ పైనుండి క్రిందివరకు ఒకగాడి యుండి పొరతో కప్పబడి యుండును.

నిర్వహణ :
డా॥ బి.వి.ఎల్.ఎన్. రాజు
డా॥ జి. సోమరాజు

పొడపాము కోరలు (రక్తపింజర) చాల పెద్దవి. రాక్షసికోరలు. వీటి మధ్యలో పైనుండి క్రిందివరకు రంధ్రముండును. ఈ రంధ్రముగుండా విషము కాటు లోనికి ప్రవహించును, ఈ కోరలు చాల పెద్దవి కనుక దవడలు మూసియున్నపుడు వెనుకకు వంగి పై దవడకుసమానముగఅమరియుండును. నోరు బాగా తెరచినపుడు పై దవడకు నిటారుగా లంబకోణములో నిలచి యుండును.



రక్తపింజర

విషపుగ్రంధులు

మార్పు చెందిన లాలాజల గ్రంథులే విషపు గ్రంథులు. వీటిలో విషము తయారగును. ఈ గ్రంథులు పై దవడ కిరు ప్రక్కల కంటికి క్రింది భాగములో యుండును.

వీటినుండి గరళము ఒక నాళము ద్వారా కోర మొదలుకు చేరును, ఈ గ్రంథుల కండరములో కప్పబడి యుండును. పాము ఉద్రేకముతో కాటు వేసినప్పుడు యీ కండరములు విషగ్రంథులను బాగా పిండుట వలన విషము వెలువరింపబడును.

పాముకాటు వేయువిధానము :

నాగుపాము తలఎత్తి విసురుగ దెబ్బ వేయును. ఈ కాటు వేయుటకు నోరు బాగా తెరచి పైదవడనుండుకు వంచి నిటారుగ నిలచిన కోరలు మన శరీరములోనికిగుచ్చి దవడలు మూసివేయును, ఈ విధముగ దవడలుమూయుటచేతవిషగ్రంథులనుండి వెలువడిన గరళము కోరలద్వారా మన శరీరములోని కాటులోనికి చేరును. క్షణకాలము పెదవులు రెంటిని గాయమునకు అన్నియుంచును.

పొడపాము మాత్రము దవడలు (ముట్టి) వుండును తగిలించి అన్నియుంచదు. కాటు వేసివెంటనేతలవెనుకకు తీసుకొనును కోరలు బాగా లోతుకుగ్రుచ్చినపుడు పాము ప్రక్కకు పడిపోవును. కోరలు గాయము నుండి విడివడును.

విషమున్న పాముల వర్గీకరణ :

విషమున్న పాములు స్థూలముగ మూడు వర్గములని తెలుసు కొంటిమి. అవి (1) త్రాచు పాము లేక నాగుపాము (2) కట్ల పాము. (3) పొడపాము.



నాగుపాము

త్రాచుపాము!

దీనినే నాగుపాము అంటారు. మనము పూజించునది కూడ నాగునే. మృగములలో రాజు "మృగరాజు" సింహము. అటులనే సర్పములలో రాజు "సర్పరాజు" నాగుపాము. నాగుల చవితినాడు పాలుపోయునది యీ నాగునకే పాముపుట్టలో పాలు పోయుదురు. పుట్ట మాత్రం చీమల పుట్ట. చీమలు పెట్టిన పుట్టలో నాగు చేరుతుంది. అక్కడ స్థావర మేర్పరచుకుంటుంది. అన్ని చీమల పుట్టలలోనూ నాగులుండవు. అదే పాము పుట్ట అని దానిలో నాగు నివసిస్తుందని విశ్వసించి పుట్టలో పాలుపోసి, పాలు మట్టి పాలు చేస్తాము. నాగు పుట్టలోపలే ఉన్నను మనంపోయు పాలు దానికి చేరవు మట్టిలో కలిసి పోతవి.

ఈ త్రాచుపాము రెండు రకములు. ఒకటి పొలాలలో మనకు కనిపిస్తే సాంప్రదాయకమైన త్రాచుపాము రెండవది అడవులలో నివసించే కాలనాగు లేక రాజ సర్పము (కింగ్ కోబ్రా) ఈ కాలనాగే [illegible]. సాంప్రదాయకమైన నాగు పాముకూడ తలపై నుండు కృష్ణపాదములను బట్టి మూడు విధాలుగా పాము పడగ మునుబట్టి తెల్లత్రాచు అని, నల్లత్రాచు అని, గోధుమత్రాచు అని కూడ అంటారు. త్రాచుపాము గ్రుడ్లు పెడుతుంది. గ్రుడ్లు పొదగబడి పిల్లలు బయటకు వచ్చునప్పటికే సుమారు ఒక అడుగు పొడవు ఉంటవి. ఈ పిల్లలకు కూడ మానవుని చంపుటకు సరిపడు విషముంటుంది. దీనికి ముదురు దనం హెచ్చు. ఇదే చలపాము. పెరిగి కొద్దిత్రాచుగ రూపొందుతుంది ఇది ముదిమి రాకకు ముందు దశ. బాగా పెరిగిన త్రాచు పొడవు రెండుగజములు పైబడి యుండును. కాటుగ చేసిన దాని విషము మానవుని చంపుటకు 10-12 మిల్లీ గ్రాములు సరిపోవును.

రెచ్చిపోయి త్రాచుపాము కాటు వేసినపుడు 200 మిల్లీగ్రాముల విషమును కాటు లోనికి "ఇంజక్టు" చేస్తుంది. ఒక్క కాటుకి 10 మంది చనిపోవుటకు సరిపడు విషాన్ని ఎక్కిస్తుంది.



షట్కోణాకృతి

కట్లపాము

దీని విషము అన్నిటికంటె ప్రమాదకరమయినది. ఇవి పొలాలలోను, తోటలలోను జంట జంటలుగా తిరుగుతూ వుంటవి ఇది మీదపడి కరచే పాము కాదు. మరుగుదనం తక్కువ. తనపై కాలుపడితే కాటువేస్తుంది, దీనిలో అనేక రకములు వర్ణించబడ్డవి వీపు నలుపు నీలిరంగులో ఉంటుంది, దానిపై తెల్లని చారలు జతలు జతలుగ ఉంటవి. ఈ కట్టు చూచి కట్లపాము అంటారు. బెంగాలు ప్రాంతంలో కట్ల పాములో అనేక రకము లున్నవి! దీని నోరు చిన్నది. కోరలు అతి సున్నితము. దీని వీపు పొలుసులతోను, తల పై భాగము పలకాంతోను కప్పబడి యుండును. వెన్ను వెంబడి షట్కోణాకృతి గల పొలుసుల వరుస ఒకటి తలదగ్గర నుండి తోక చివరివరకు వ్యాపించి యుండును. దీని విషపు పొడి ప్రాణం తీయుటకు 2 మిల్లీ గ్రాములు చాలు. కాటు వేసినపుడు 10 మిల్లీ గ్రాముల విషం ఎక్కిస్తుంది.

కుష్ఠుకూడా ఒకవ్యాధే

—భయపడకండి

(జనవరి 30 కుష్ఠు నివారణ దినం సందర్భంగా ప్రత్యేక వ్యాసం)

డా. పరుచూరి రాజారామ్
బి. ఎస్‌సి. ఎం. బి బి. ఎస్. డి. డి.
(చర్మవ్యాధుల నిపుణులు)

కుష్ఠుకూడా ఒక వ్యాధే! భయపడవలసిన పనిలేదు! కుష్ఠు అనగానే మనకు వేళ్ళూడిపోయిన వాళ్ళు, చప్పిడి ముక్కు వాళ్ళు జ్ఞాపకం వస్తారు ఆ వ్యాధి స్వరూపం అదే అనుకుని భయం కానీ అది ఎక్కడో నూటికి ఒకటిగా వుండే ముదిరిపోయిన జబ్బు మనిషులు. మన భయాలకు కారణం మనకు వ్యాధి గురించి తెలియక పోవడమూ తెలుసుకోవటానికి ప్రయత్నం చేయక పోవడమే.

అదికాక ఆయుర్వేదంలో చెప్పబడిన కొన్ని విషయాలు అపార్థం చేసుకోవటం మరొక కారణం ఈ వ్యాధి పీడితులకు రక్షణా పగైనా మనుస్మృతిలో వున్నాయంటే ఆనాటి నుండీ జబ్బు భారతదేశంలో వున్నదని తెలుస్తున్నదిగదా! సుశ్రుతసంహితలోనూ వాగ్భటుడి వ్రాతల్లోనూ కొన్ని లక్షణాలు వివరించబడ్డాయి వాతరక్త వాత శోణితగా పేర్కొనబడ్డ వ్యాధుల లక్షణాలు ఈనాటి కుష్ఠుని పోలివున్నాయి మరి అపార్థాలెక్కడి వచ్చాయి? కొంతవరకు భావప్రకాశిక నుండి వచ్చిన [illegible]. భావప్రకాశిక అంటే మెటీరియా మెడికా అన్నమాట. ఓషధులు వాటి గుణగాణాల వివరణ వుంటుందందులో "బావంచాలు" గురించి సాధారణంగా అందరికీ తెలిసేవుంటుంది [illegible] వెంట్రుకలు నెరవకుండా ఉండటం కోసమూ [illegible] పిండిలోనూ, కొబ్బరి నూనెలోను కలుపుతారు మన ఇళ్ళల్లో, ఈ బావంచాల గురించి కొన్ని శ్లోకాలు భావప్రకాశికలో వున్నాయి అందులో [illegible] లేక పిసుగు గజ్జికి [ఇది గజ్జి కాదు గజ్జిలకారంస్నేటిస్ ఆనే కీటకం వలన వస్తుంది] బొల్లి మచ్చలకూ కుష్ఠువ్యాధికీ బావంచాలు ఉపయోగపడ్తాయని వ్రాసివున్నది బహుశా అందుచేత కాబోలు చర్మంపైన యేవ్యాధి వచ్చినా కుష్ఠేనని భయపడటం జరుగుతుంది స్నేహం అస్పృశ్యం [illegible] వాడటం బొల్లిమచ్చలను శ్వేత కుష్ఠు అనటం కూడా దురభిప్రాయాలకు దారితీస్తుంది. ఏ చర్మవ్యాధుల నిపుణుడికి అనుభవంలోనైనా వచ్చే ఇలాంటి [illegible] మూలంగా కాపురాలు కూలిపోయిన సంఘటనలనేకం వుంటాయి. కుష్ఠువ్యాధి సూక్ష్మజీవులవలన వస్తుంది క్షయ న్యుమోనియా కూడా సూక్ష్మ జీవుల వలననే వస్తాయి. న్యుమోనియా వెంటనే కనుగొనకపోతే ప్రాణం తీస్తుంది. క్షయ రోగి ఒక్కో దశలో రోడ్డుమీద వుమ్ము లూస్తే కొన్నివందలమందికి జబ్బు సంక్రమించవచ్చు మనం వాళ్ళని వెలివేయం! కానీ కుష్ఠు అన్నమాట వింటే ఆమడదూరం పరిగెత్తుతాం! నిజానికి క్షయ వ్యాధి బాగు చేయటానికయ్యే ఖర్చులో కుష్ఠు బాగుచేయటానికి సగం కూడా ఖర్చుకాదు. మరి భయపడటం దేనికి?

మొత్తం కుష్ఠురోగుల్లో 25 శాతం భారత్

ప్రపంచం మొత్తంమీద 12 మిలియన్ల కుష్ఠురోగులుంటే, దురదృష్టవశాత్తూ అందులో 30 లక్షల మంది మన దేశంలో వున్నారు. అందులో సగం మంది ఆంధ్ర ప్రదేశ్ లోనూ తమిళనాడులోనూ వున్నారు. అందుకే ధైర్యంతో సాహసంతో విజ్ఞతతో మనం వ్యవహరించాలి కుష్ఠు వ్యాధి కారక సూక్ష్మజీవి, క్షయవ్యాధికారక జీవి రెండూ ఒక జాతికి చెందినవి. మైకోబాక్టీరియమ్ ట్యూబర్‌క్యులోసిస్ వలన క్షయా, మైకో బాక్టీరియమ్ లెప్రీ వలన కుష్ఠు వస్తాయి. అయితే క్షయ సంక్రమించినంత త్వరగా కుష్ఠు సంక్రమించదు. కుష్ఠు వ్యాధిని కలిగించే సూక్ష్మజీవి అంత త్వరగా పెరగదు. కుష్ఠులో రెండు ప్రధానమైన రకాలున్నాయి. ఒకదాన్ని లెప్రొమాటస్ లెప్రొసీ అంటారు. ఇది ఒకరి నుంచి ఒకరికి వస్తుంది ఒళ్ళంతా బొబ్బలుగా గడ్డలుగా ఎర్రని పొడలుగా వస్తుంది. రెండవదాన్ని నాన్ లెప్రొమాటస్ లెప్రొసీ అంటారు. ఇది మామూలు చర్మం కంటె తెలికరంగు మచ్చలుగా వస్తుంది. ఈ రకం ఒకరి నుంచి మరొకరికి సంక్రమించదు మన ప్రాంతంలో ఈ రకం వ్యాధే ఎక్కువ. అందుచేత మనం మరి కొంత నిర్భయంగా వుండవచ్చు.

వ్యాధి నిర్ణయం చెయ్యాల్సింది వైద్యులు

కొన్ని విషయాల్లో పొరపాట్లు క్షమార్హం కావు వ్యాధిని నిర్ణయించవలసింది ఇరుగు పొరుగువాళ్ళు కాదు. ప్రత్యేకంగా. తర్ఫీదు పొందిన డాక్టర్లు. బొల్లిమచ్చల్ని చూసి (సగం పరిజ్ఞానంతో) శ్వేత కుష్ఠు అని చెప్తే, అది కుష్ఠు అనుకుని జీవితాన్ని ధ్వంసం చేసుకోరాదు. బొల్లి మచ్చలకూ కుష్ఠుకూ సంబంధం లేదు. శరీరంలో విటమిన్లూ ఖనిజ లవణాలూ తక్కువై, మరి కొన్ని కారణాలు తోడై నలుపు రంగు తరిగిపోతే బొల్లి మచ్చలు వస్తాయి. అంతే గానీ కుష్ఠులాగా సూక్ష్మజీవి వలన రాదు. కుష్ఠు వ్యాధి మచ్చల్లో తప్ప తర ఏ మచ్చల్లోనూ స్పర్శపోదు వేడీ చల్లదనమూ తేడా తెలియదు. మచ్చలు రోమాలూడిపోతాయి. చెమట పట్టదు. ఇలాంటిమచ్చలు త్వరగానే బాగవుతాయి. మచ్చలు రకరకాలుగా రావచ్చు. కొన్నిసార్లు స్పర్శ పోను కూడా పోదు. అందుచేతనే అన్నింటిల్లోకీ వ్యాధి నిర్ణయం ముఖ్యం.

తక్కిన వ్యాధుల్లాగా

నరాలకు ఈ వ్యాధి సోకితే, ఏ నరానికి సోకిందో ఆ నరం వెళ్ళినంత మేరా అనేక మార్పులొస్తాయి. ఒక్కొక్కోసారి మణికట్టు క్రింద నుంచి చేయి పట్టు తప్పి వ్రేలాడి పోతుంది. కొన్నిసార్లు పాదం చీలమండల వించీ క్రింద పట్టు తప్పి వేళ్ళాడిపోతుంది

కుష్ఠు ప్రాణాంతకం కాదు

అలాంటి వాటి క్కూడా వైద్యమూ శస్త్ర చికిత్సాజరిగితే బాగవుతారు. నిజానికి తక్కిన వ్యాధులలోలాగా, కుష్ఠు, వ్యాధితో ప్రాణాలు పోవు.

వైద్యానికి సంబంధించి నంత వరకూ ఒక విషయం దృష్టిలో పెట్టుకోవాలి. కుష్ఠు వ్యాధి మందులకు లొంగుతుంది. బాగవుతుంది. అయితే చాలాకాలం వైద్యం జరగాలి. 3 నుంచి 5 సం॥ కాలం చికిత్స జరగాలి. ఒకవేళ వ్యాధి బాగయిపోయిన లక్షణాలు ముందే కన్పించినా కనీసం మూడేళ్లు మందులు వాడాలి. డైఎమినో డైఫినైల్ సల్ఫోన్ అనే మందు10 25, 50, 100మిల్లీ గ్రాముల మాత్రలుగా దొరుకుతుంది. ఈ మందు వయసునుబట్టి వాడాలి. ఈ మందు వాడేపుడు రక్తం విరిగి పోకుండా ఐరన్, బికాంప్లెక్స్ వాడాలి. అనుమానం వచ్చి వ్యాధి నిర్ణయం కాకపోయినా మందు వాడవచ్చు.

రోగుల్లో లెప్రొమాటస్ తరహా రోగుల్ని తప్ప తక్కిన వాళ్ళని వేరుపరచనక్కర లేదు. పనిపాటలు మానిపించ నక్కరలేదు వాళ్ళని ప్రత్యేకంగానూ హీనంగానూ చూడటం సభ్యమానవులు చేసే పెద్దనేరం. ఇళ్లల్లో అడుక్కునే వాళ్ళల్లో ఎక్కువమంది తమ మూలంగా ఇంటికి అప్రదిష్ట వస్తుందని ఇల్లు విడిచేసిన వాళ్ళే. కుష్ఠు వ్యాధి వ్యభిచారంవలన వస్తుందనీ, పూర్వ జన్మ పాపఫలమనీ అర్థంలేని విషయాలు అనుకోవటం, వివి చర్చించటం పెద్ద తప్పు. రోగుల్ని సానుభూతితో చూసి పరిపూర్ణారోగ్యవంతుల్ని చేయటం ప్రతిఒక్కరి విధి

బహుమతులు, బిరుదులు, పదవులు, సన్మానాలు....

ఇవి యోగ్యత వున్నవారికి వచ్చే దాని కంటే ఈ రోజుల్లో అవి లేనివారికే ఎక్కువగా వస్తున్నట్టుగా వుంది. ఈ పరిస్థితి జీవిత రంగాలన్నిట్లో వున్నప్పుడు, సాహిత్య రంగంలో వుండడం అబ్బుర మేమీ కాదు. మంత్రమహిమవల్ల బూడిదనుండి బంగారం వస్తువుల వరకూ సృష్టి అవుతూ వున్నట్లుగా, తంత్ర మహిమవల్ల చిటిక వేసినంతలో మరుగుజ్జులు మహోన్నతులుగా పెరిగిపోతున్నారు. రకరకాల ఆశ్రయింపులు ప్రాపకాలు, నిచ్చెనలు, సోపానాలూ రక్త బంధుత్వాలు యీ పెరుగుదలకు ఉపయోగపడుతున్నాయి. సహ్యంకాని యీ పద్ధతులు సాహిత్య రంగంలోనే కాదు, యింకే రంగంలోనూ వాంఛనీయమైనవి కావు. సర్వప్రజల యావత్తు జీవితాన్ని శాసించే రాజకీయ రంగంలో అయితే, యీ పద్ధతులు చేసే కీడు అంచనాకు అందనంత అవుతుంది.

యోగ్యతవైపు పెడమొగం పెట్టి, అయోగ్యతను అందలం ఎక్కించే వైఖరి యీనాడింతవరకిన దైనట్టుగానే! అరసత్యంతో కేంద్ర సాహిత్య అకాడమీ యిటీవల, తెలుగులో ఎన్నిక చేయడానికి అర్హతలుగల పుస్తకాలు లేనేలేవని తీర్పు చెప్పడమూ హర్షించ తగ్గది కాదు.

దాని ప్రమాణాలకు సరిపడే రచనలు తెలుగులో వచ్చాయి. వస్తున్నాయి. సమకాలీన సాహిత్యంతో పరిచయంవున్న విజ్ఞులకు యివి తెలియనివి కావు. ఇంతకు ముందర అనేక సార్లు జరిగినట్లుగానే, యీసారీ తెలుగు సాహిత్యానికి న్యాయం జరగలేదని చెప్పవలసి వుంటుంది.

ఏ భాషలోనైనా సాహిత్యంలో ఎక్కువ భాగం తక్కువ రకపుదే వస్తుంది. తెలుగు విషయములోనూ యిది నిజమే, కాని మన్నన చేయవలసిన పుస్తకం ఒక్కటి కూడా అకాడమీ వారికి కానరాకపోవడం శోచనీయం.

ప్రపంచమంతట్లో గొప్ప బహుమతిగా పరిగణనను పొందుతోన్న నోబెల్ బహుమతి విషయంలో పరిస్థితి యింతకంటె శోచనీయంగావుంది. ఈఏడు బహుమతులన్నీ అమెరికన్లకే యిచ్చి యీ బహుమతుల సంఘం ప్రపంచంలో నూటికిపైగావున్న మిగతా దేశాలలో యోగ్యులెవరూ లేరనితీర్పు చెప్పి, లోకాన్ని దిగ్భ్రమలో ముంచింది. దాని 76ఏళ్ళ చరిత్రలో యిటువంటిదెన్నడూ జరగలేదు. పర్యవసానంగా బహుమతి పొందిన వారిలో ఒకరైన అమెరికన్ ఆర్థిక శాస్త్రవేత్త మిల్టన్ ఫ్రైడ్‌మన్‌కు బహుమతి యిచ్చినందుకు, మెక్సికన్ ఆర్థిక శాస్త్రవేత్తలు తీవ్రనిరసనను తెలిపారు నోబెల్ బహుమతుల సంఘం "అంతర్జాతీయ [illegible] సాగిస్తున్న వ్యవస్థ"ను బలపరుస్తున్నదని ఆరోపించి, వారు ఫ్రైడ్‌మన్ చిలీ ఫాసిస్టు సైనిక ముఠాకు సలహాదారుడుగా వున్నాడన్న ఆరోపణ చేశారు. ఇదే గాక యీ బహుమతి ప్రదానం జరుగుతూ వుండే వేలాదిమంది ప్రజలు తమ తీవ్ర నిరసనను తెలుపుతూ, "చిలీ ప్రజలకు స్వాతంత్ర్య మివ్వాలి"అనీ, "పెట్టుబడిదారీ విధానం నశించాలి", "ఫ్రైడ్‌మన్ నశించాలి" అనీ నినాదాలు చేశారు మంచి చెడ్డలు యోగ్యతా యోగ్యతలు పాటించని నప్పుడు, యిటువంటి నిరసనలు రాక తప్పవు

(అభ్యుదయ బులిటిన్ 9 సం.1.)

పరిచయం

అంతర్జాతీయ ఖ్యాతి పొందిన వాలీబాల్ ఆటగాడు - శ్రీ రమణారావు

శ్రీ రమణారావు 1945 వ సం॥ జూలై 1వ తారీఖున గుంటూరులో జన్మించారు. బి. యస్. సి డిగ్రీ పొందారు.

మొట్టమొదట 1964 లో వాలీబాల్ ఆడటం ప్రారంభించారు. 1966 లో మొదటి సారి ఆంధ్రరాష్ట్రం తరపున జాతీయ దక్షిణ మండలం వాలీబాల్ పోటీలలో ఆడారు. ఈ పోటీలు మద్రాసులో జరిగాయి.

1967 నుండి 1969 వరకు రైల్వేల ప్రతినిధిగ జాతీయ పోటీలలో ఆడారు. 1970 నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ యిండియా గాను తమిళనాడు జట్టులో యిప్పటి వరకు ఆడుతున్నారు. జాతీయ పోటీలలో 71 నుండి 1974 వరకు జట్టుకి నాయకత్వం వహించారు

1975 లో జాతీయ పోటీలలో శ్రీ రమణారావు జట్టుకి ప్రథమ స్థానం, 1974 లో ద్వితీయ స్థానం, 1972 లో తృతీయస్థానం లభించాయి.

అంతర్జాతీయ స్థాయిలో శ్రీ రమణారావు భారత జట్టులో వుండి 1970 మరియు 1971 సంవత్సరాల్లో సిలోన్, బర్మాలలో ఆడారు. 1970 లో పారిస్ కంబైన్డ్ యూనివర్సిటీస్ జట్టుతో గూడ భారత ప్రతినిధిగా ఆడారు.



ముఖ్యంగా 1974 లో టెహరాన్ లో జరిగిన ఏసియన్ గేమ్సులో భారతప్రతినిధిగ ఆడారు.

భారతదేశానికి వాలీబాల్ ఆటలో కీర్తి గడించిన శ్రీ రమణారావు త్వరలో వే ఒలింపిక్సులో గూడా భారత ప్రతినిధిగ ఆడి భారత క్రీడారంగ కీర్తిని ఇనుమడింప చేస్తారని ఆశిద్దాం.

ఫోటో, రచన :
వెంపటి ఉమామహేశ్వరం.

"చక్రధారి" లో సత్యనారాయణ, నాగేశ్వరరావు

చిత్ర సమీక్ష :

చక్రధారి

ఇహ పరాలు, పాప పుణ్యాలు, చావు పుట్టుకలకు 'సూత్రధారి' ఒకడున్నాడని మానవ జీవిత వైతం 'మాధవుడే' కారకుడని భావించి భక్తిరసం తెప్పలుగా పారిస్తూ, ముక్తి కోసం తపిస్తూ 'చక్రధారి' సేవలో అందుకున్న ఓ మహా భక్తాగ్రేసరుని విచిత్ర కథా గమనమే తెలుగు తెరపై వెంగళ్లో తెర్చి చూపిన భక్తి రసప్రధానిక చిత్రం "చక్రధారి".

ఆ భక్తాగ్రేసరుడే గోరా. కుండలు చేస్తాడు. చేసే కుండల్లోనే కాదు, కనిపించే ప్రతిదాంట్లో రంగన్నే చూస్తాడు. కానీ ఆ రంగడి దాసి బొమ్మలో వైతం భర్తనే చూస్తుంది అతని భార్య లక్ష్మి.

విఠలాచారి ఏకైక సంతానం ఆ బిడ్డ పుట్టిన రోజు భార్య బైట కెళ్ళిన సమయాన మట్టి తొక్కుతున్న గోరా మట్టిలా కొచ్చిన పసిని గమనించలేనంతగా ... భక్తి పారవశంలో మునిగి బిడ్డ రక్తంలో మట్టి తొక్కుతాడు. రక్తసిక్తమైన బిడ్డను చూసి లక్ష్మి గొల్లుమంటుంది భర్త మూర్ఖత్వానికి, మూఢత్వానికి కృద్ధురాలై పాండురంగని విగ్రహాన్ని విసిరిపారేయబోతుంది. లక్ష్మిని గద్దిస్తాడు గోరా. తనను ముట్టుకోవద్దని పాండురంగడిమీద ఒట్టు" అంటుంది లక్ష్మి. అంతే ఆమెను శాశ్వతంగా ముట్టుకోనంటాడు గోరా.

భర్త బాధలు చూడలేక, తలకొరివి పెట్టేవాడైనా కావాలని భర్తను మరో పెళ్ళి చేసుకోమంటుంది. తన చెల్లెలను, తండ్రిని ఒప్పించి చెల్లెలితోనే గోరాకు పెళ్ళి చేయిస్తుంది.

అందనే వుందిగా "పాండురంగనిమీద ఒట్టు" ఒప్పిస్తుంది గోరాని అంతటితో ఆగందా ఆ ఒట్టు. ఇద్దర్నీ సమానంగా చూడటంటానని మామగారు పాండురంగని మీద పట్టు వేయించటంతో లక్ష్మి చెల్లెలు మంజా తొలినాడే భర్తస్పర్శకు దూరమై పోయింది.

అక్కచెల్లెళ్ళిద్దరూ గోరా చెరో పక్కా చేరి చెరో చేయి పట్టుకుంటారు. ఒట్టు మీద పట్టున్న గోరా చేతులు నరుక్కుంటాడు. ఇక తప్పలేదు పాపం పాండు రంగడికి సేవ రంగడి వేషంలో గోరాకు సేవలు చేశాడు. ఇక మరో మెట్టు గోరాకు ముక్తే గదా!

అమాయకత్వం, అనిర్వచనీయమైన మూఢత్వం [ముక్తికోసమే ననుకోండి!] మూర్తీభవించిన గోరాగా అక్కినేనిలో గోరాయే కనిపించి పిచ్చి సామర్థ్యాన్ని పుట్టిస్తాడు. అద్భుతంగా నటించాడని వేరే చెప్పాలా! ఇక నిండైన ముత్తయిదువ తనాన్ని భర్త సేవా పారవశ్యాన్ని లక్ష్మిగా వాణిశ్రీ అందించి హృద్యంగా

పై భక్తి, భర్తసేవలకు సంబంధించి మూడొంతలు చిత్రం నడిస్తే...పునశ్చార్థం

'ఓమనిషీ తిరిగి చూడు' చిత్రంలో జయవాణి

సినిమా

సంగీతాలాపన్నా పుణ్యంకోసం మహానుభావుల సేవ చేయాలని ఓ భక్తురాలిగా రమాప్రభ, ఆమె భర్తగా అల్లు రామలింగయ్య, వాళ్ళ వారసునిగా కెళ్ళిపోయిన పిలవాడిగా రాజబాబు మిగిలిన ఒక వంతులో తమ హాస్యాన్ని జోడిగా సాగిస్తారు.

తంత్రకర్మసావ్యసనాలు లాభాగ్రేచ్ఛ్యుక్తమని విశ్వసించే ఓ పరమ భక్తునిగా, సత్యనారాయణ నటిస్తే, శాంతంత జ్ఞానమున్న భక్తునిగా నాగరాజు, రంగనిగా రామకృష్ణ బాలా చక్కని పాటయు క్తంగా పాత్రపోషణ చేశారు.

పురిట్లో సంగీ గొట్టినట్టు తొలినాడే ఈ భక్తిరసం భర్తను ముంచంచేసిన ముగ్ధగా జయప్రద, మరో పాత్రలో వెన్నిరాడై నిర్మల నటించారు.

తిరునాళ్ళ వాతావరణం, అర్చనకొచ్చే పోకిరి పిలగాళ్ళను తెర్పగొట్టే పన్నెలాడిగా జయమాలిని కాళేశ్వ తమ్మలి ... చేస్తూంది. అంతకు మించి పనులు సెంకరావ్ కెమెరా. కదిలించే సన్నివేశాలతో కలిసి బాబా పూహకందని భక్తాగ్రేసరుని మూర్ఖత్వాన్ని రంగరించి, కరుణ రసాన్ని కలిగించే భక్తి శాలుకు పటు కూడా చూపుతూ వి. మధుసూదనరావు స్క్రీన్ ప్లే రూపొందించుకొని, దర్శకత్వం వహించటం విశేషం.

కృష్ణవేణి నిర్వహణలో, ఆత్రేయ మాటలు, జి. కె. వెంకటేశ్ సంగీతంతో ఎన్. ఆర్. అనూరాధాదేవి నిర్మించిన యీ చిత్రాన్ని ఆంధ్రలో పూర్ణా వారు విడుదల చేశారు.

— వీరా

ఓమనిషీ తిరిగిచూడు

వెట్టిచాకిరీ, దీర్ఘ రుణబాధలు, స్మగ్లింగ్ బ్లాక్ మెయిలింగ్, వంచన మొదలైన కుతంత్రాల పదఘట్టనాన్ని ఛేదించడమే యీ నాటి ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యసాధనలో ప్రతీ వ్యక్తి భాగస్వామి కావాలి.

ఓ మనిషి తిరిగి చూడు నీ దేశం, నీ ప్రజలు ఏమౌతున్నారో! అని ప్రబోధించే చక్కని సందేశాత్మక చిత్రం 'ఓ మనిషి తిరిగిచూడు' బాబ్ అండ్ బాబ్ ఆర్టుపిక్చర్స్ బేనర్ క్రింద రూపొంది, విడుదలకు సిద్ధంగా వుంది. శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో నిర్మాత శ్రీ దిడ్డి శ్రీహరిరావు నిర్మించిన ఈ చిత్రంలో మురళీమోహన్, ఈశ్వరరావు, మోహన్‌బాబు, జి యస్ ఆర్ మూర్తి, పేకేటి, గోకిన రామారావు, బేనర్జీ, జయసుధ, కె విజయ, నిర్మల, జయవాణి ప్రభృతులు నటించారు, సంగీతం రమేష్ నాయుడు, కెమెరా కె యస్. మణి.

ద్వారకా ఆర్ట్సు ప్రొడక్షన్స్ వారి "గడుసు అమ్మాయి" జయసుధ

"నన్ను ప్రేమించు"

తెలుగు చలనచిత్ర చరిత్రలో తొలిసారిగా కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్, బాదామి వంటి చారిత్రాత్మక ప్రదేశాలలో పూర్తి అవుట్‌డోర్‌లో నిర్మించబడిన "నన్ను ప్రేమించు" వర్ణచిత్రం పిబ్రవరిలో లక్ష్మీ ఫిలిమ్స్ ద్వారా విడుదలకాబోతున్నది. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన పుట్టన్న దర్శకత్వంలో రూపుదిద్దుకున్న చిత్రం ఈ నాటి యువతరాన్ని ముఖ్యంగా మహిళా లోకాన్ని విశేషంగా ఆకర్షించ గలదని చెప్పవచ్చు.

ఒక కథానాయకుడు, నలుగురు కథానాయికల చుట్టూ చిత్ర కథా గమనం చిత్రవిచిత్రంగా ప్రేక్షకులు వూహించని ఎన్నో మజిలీలు తిరుగుతూ సాగిపోతుంది. నాయకుడుగా కొత్త నటుడు జగదీష్, నాయికలుగా శుభ, ఆరతి, పద్మ, విజయ నటించారు "అంజర్" "రణవిగంధ", 'ఫోటిపీ రాత్' వంటి అద్భుత చిత్రాల స్థాయిలో పంచతన దర్శకుడు పుట్టన్న దర్శకత్వంలో యువ నిర్మాత కె.యస్. రామారావు నిర్మించిన "నన్ను ప్రేమించు" వర్ణచిత్రంలో సుశీల, బాలసుబ్రహ్మణ్యం వాణీజయరామ్ పాడిన ఐదు పాటలకు సంగీత దర్శకుడు విజయభాస్కర్ మళ్ళీ మళ్ళీ వినాలనిపించేంతటి మధురమైన బాణీలు సమకూర్చారు. నేత్రపర్వమైన అవుట్‌డోర్ దృశ్యాలని కెమెరామెన్ బి. యస్ హరిదాసు కమ్మని విందువుగా సెల్యులాయిడ్ పై మలిచారు.

"నన్ను ప్రేమించు" లో జగదీష్‌బాబు, శుభ

అంజాద్‌ఖాన్ తిరిగి రంగప్రవేశం

సుమారు మూడు నెలల క్రితం బొంబాయినుండి కారులో గోవాకు వెళుతూ దారి ప్రమాదానికి గురిఅయి తీవ్రంగా గాయపడిన "గబ్బర్‌సింగ్" అంజాద్‌ఖాన్, మూడు నెలల తరువాత పూర్తిగా కోలుకొని సంక్రాంతి రోజున తిరిగి షూటింగ్‌లో పాల్గొన్నాడు.

బొంబాయిలోని మెహబూబ్ స్టూడియోస్‌లో నటి అంజు మహేంద్రు భర్త తన సోదరుడు ఇంతియాజ్ దర్శకత్వం వహిస్తున్న "పత్తర్ కె ముస్కాన్" చిత్రంషూటింగులో హాజరయ్యాడు అంజాద్‌ఖాన్.

అమితాబ్‌తో పోటీయా ?

అమితాబ్‌తో పోటీయా : ఇంపాసిబిల్ ఎందుకంటే అమితాబ్ ఈ రోజు తారాపథంలో అగ్రస్థానం ఆక్రమించుకున్నాడు. పైగా అతని చిత్రాలన్నీ హిట్" సూపర్ హిట్ అవుతున్నాయి. పరిశ్రమలో అగ్రనటులకు ఎంత డిమాండ్ ఉన్నదో అతనికి అంతకంటే కొంచెం ఎక్కువ డిమాండ్ వున్నది. కారణం ప్రస్తుతం అతను నటించిన ఒరుచిత్రాలు ఒకేసారి ప్రదర్శింపబడుతున్నాయి.

ఏమిటా చిత్రాలు? అమితాబ్ నటించిన 'అదాలత్' యిటీవలే విడుదలయింది. 'దో అంజానే' 10 వ వారం ప్రదర్శింపబడుతోంది. హేరాఫేరి శతదినోత్సవం జరుపుకొని రజతోత్సవానికి...కభీకభీ రజతోత్సవం నుండి వజ్రోత్సవానికి.. షోలే" వజ్రోత్సవం నుండి శత సప్తాహోత్సవానికి పరుగిడుతున్నాయంటే ఆశ్చర్యపోతారు. కాని మూడు సంవత్సరాల క్రితం 1974 లో విడుదలైన 'దీవార్' ఇంకా ప్రదర్శింపబడుతుందంటే ఆశ్చర్యపోక తప్పదు అంతటి నటుడితో పోటీచేసే వారెవ్వరూ (ప్రస్తుతం)లేరు.

'డిమాండ్'కు అంతు లేదు

భారతదేశంలో ఈనాడు అగ్రస్థానంలో వున్న రచయిత ద్వయం సలీమ్ జావేద్ అయినా తమకు చలనచిత్ర పరిశ్రమలో ఇంకను తగిన స్థానం లభించలేదని భావిస్తున్నారు వారు. సినిమా హిట్ అయినదంటే ఆ ఘనత దర్శకునికి దక్కుతున్నదట.

చిత్ర కథకు పునాదివంటి రచయితలను చిన్నచూపు చూస్తున్నారని వారిఅభిప్రాయం.

అయితే ఇప్పుడు రోజులు మారాయి, స్క్రిప్టు తయారుచేయడానికి మేమెంత డిమాండ్ చేస్తే అంతే తీసుకుంటాము(దాదాపు లక్ష రూపాయలు) ! అని గర్వంగా చెప్పుకుంటున్నారట, అంత మొత్తం డిమాండ్ చేయగల సామర్థ్యం వారికి వున్నది. డిమాండ్ చేసే ఘనత కూడా వారికే దక్కింది.

—మిత్రమానంద్



కౌముదీ పిక్చర్స్ వారి "ముత్యాలపల్లకి" రోజారమణి

'ముత్యాల పల్లకి'

'మహిళ' ఈ దేశానికి ప్రతీక. 'మహిళా దశాబ్దం' ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న ఈ రోజులలో మహిళ వ్యక్తిత్వానికి, చైతన్యానికి సరియైన అర్థం చెబుతుంది చిత్రం !

క్షమకు, సహనానికి మారు పేరు స్త్రీ అంతే కాదు, స్నేహానికి, త్యాగానికి కూడా ఆమెదే పై చేయి. పురుషులు గులాబీలనే కోరుకుంటారు. స్త్రీలు గులాబీ తోటాలు, ముళ్ళను కూడా స్వీకరిస్తారు. అందుకే స్త్రీకి ఈ దేశంలో ప్రథమ స్థానం, పూచే ప్రతి పువ్వూ దేవుని పాదాల చేరాలని ఆరాటపడుతుంది పుట్టే ప్రతిమనిషి పుణ్యమూర్తి కావాలని ఆశిస్తాడు.

పువ్వు మట్టిలో కలిస్తే మనిషి మలినమై పోతే పరిష్కారమేమిటి? సమస్యాత్మక ఇతివృత్తాన్ని ఎన్నుకున్న కథకులు శ్రీమాలిమాల మహిళకు ప్రాముఖ్యత నిచ్చారు. 'ముత్యాల పల్లకి' చిత్రంలో.

మరో మాణిక్యం, సీడలేని ఆదర్శ రామాయణమొడి ఆరాధన మొదలైన ప్రజారంజక చిత్రాల నిర్దేశకులు శ్రీ బి.వి. ప్రసాద్ దర్శకత్వంలో ప్రకృతి సౌందర్యం వెల్లివిరిసే వాతావరణంలో రూపు రేఖలు దిద్దుకొన్న 'ముత్యాల పల్లకి' ఈ 'మహిళా దశాబ్దం'లో ఒక ఆణిముత్యం.

త్వరలో ప్రజల ముందుకు రాబోతున్న 'ముత్యాల పల్లకి' లో వింత కాంతులు ప్రసరించే నక్షత్రాలు. జయసుధ, నారాయణరావు రోజారమణి, చక్రపాణి, జగ్గయ్య, పండరీబాయి. రాజబాబు రమాప్రభ, మాధవి మొదలగు ప్రభృతులు. ఇతర నిర్మాణాధ్యక్షులు యం. యస్. రెడ్డి, సత్యం, దేవరాజ్, మార్తాండ్, సోమసుబ్రహ్మణ్యం, జయంపు కృష్ణ.

"జీవన లీల"

సర్వశ్రీ పిలింస్ సంస్థ తమ తొలి కానుకగా నిర్మిస్తున్న "జీవన లీల" చిత్రం తూర్పు గోదావరి. చుట్టుపట్ల ప్రాంతాలలోని ప్రకృతి అందాలొలికించే సౌందర్య ప్రదేశాలలో తొలి షెడ్యూలు పూర్తి చేసుకుంది. ఇరవై అయిదు రోజులు నిర్విరామంగా జరిగిన ఈ తొలి షెడ్యూలులో చిత్రం దాదాపు సగభాగం అడుగులు పిడిపి తయారయింది.

విశ్వనాథ్, ప్రకాశరావు రామ్మోహనరావు, జయకుమార్, సత్య శ్రీ, సుధ, సుశీలాదేవి, సునీత, సుశీల, బేబీ పరళ బేబీజ్యోతి మరియు కొమ్మినేని, క.కె. శర్మ మొదలగువారు యీ చిత్రంలోని నటీనటులు.

స్క్రీన్ ప్లే, దర్శకత్వం శ్రీనివాసమూర్తి వహిస్తున్న యీచిత్రానికి మూలం సాలాది, పాటలు డా॥ సి. నారాయణరెడ్డి, గోపి, సంగీతం:హరిరామ్, ఛాయాగ్రహణం టి.వి రాజు, పూర్తి అవుట్‌డోర్‌లో నిర్మాణం పూర్తిచేసుకుంటున్న యీ చిత్రం త్వరలో విడుదలవుతుంది.



'సీత గీత దాటితే' చిత్రంలో జ్యోతిలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల మరియు విద్యుచ్ఛక్తి శాఖ, ఇరిగేషన్ సర్కిల్, శ్రీకాకుళం.

టెండరు నోటీసు నెం. 64/76-77 తేది. 31-1-1977

ఈ క్రింద సుదహరించిన పని చేయుటకు 11 వ కాలములో తెలుపబడిన రిజిష్టర్డు కంట్రాక్టరుల నుండి నిర్ణీత ఫారములలో సూపరింటెండింగు ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్, శ్రీకాకుళము వారి కార్యాలయములో క్రింద సుదహరించిన దినమున సాయంకాలము గం॥ 4—00ల వరకు కాలము 12 సీలువేసిన టెండర్లుకోరబడుచున్నవి. అదే రోజున సాయంత్రం గం॥ 4—30 లకు టెండరుదార్లు లేక వారి ఏజెంట్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

వరుస సంఖ్య	పని వివరము	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10	11	12
	పెద అంకలాం ప్రాజెక్టు, బొబ్బిలి తాలూకా, శ్రీకాకుళంజిల్లా										
1.	శ్రీకాకుళముజిల్లా, బొబ్బిలి తాలూకా పెద అంకలాం గ్రామము వద్ద, సువర్ణముఖి నదిమీద ఆనకట్ట, హెడ్ స్లూయిసు మరియు స్కవరింగు స్లూయిసు నిర్మించుట.	[illegible]	రూ. 24 00/-	రూ. 16 000/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి. అండ్ పి. డి. జంఝావతిరిజర్వాయరు ప్రాజెక్టు డివిజను పార్వతీపురం	6 నెలలు	రూ. 53 00	3.3.1977 నుండి 7.3.1977 వరకు	2-3-1977 వరకు	[illegible]	10-3-1977 వరకు

1. ఈ కార్యాలయము నుండి పొందబడిన నిర్ణీత ఫారములలో టెండర్లను పొందుపరచ వలయును. వానికి సంబంధించిన టెండరు ఫారములు సూపరింటెండింగు ఇంజనీరు, శ్రీకాకుళం వారి కార్యాలయములో నిర్ణయింపబడిన రుసుమును డిమాండు డ్రాఫ్టు ద్వారా లేక చలానా రూపములో చెల్లించి పొందవలయును. టెండరు షెడ్యూలు ఫారములు పోస్టుద్వారా పంపబడవు. టెండరు ఫారములు టెండరుదారు స్వయముగా యీ కార్యాలయము నందు నిర్ణయింపబడిన తేదీలలో పని చేయు వేళల యందు పొందవలయును.

2. గడువు తేదీ దాటి చేరిన దరఖాస్తులు అంగీకరింప బడవు.

3. టెండరుదార్లు వారి దరఖాస్తుతో బాటు వారు కాంట్రాక్టరుగా నమోదు చేయబడిన ధృవీకరణ పత్రమును కూడా జతపరచ వలయును టెండరుదారుల వారి దరఖాస్తుతోబాటు గాని లేక టెండరు షెడ్యూల్సును పొందు సమయమున గాని కంట్రాక్టరుగా నమోదు చేయబడిన ధృవీకరణ పత్రమును జతపరచి టెండరు షెడ్యూల్సును పొందవచ్చును. అట్లు చేయబడని దరఖాస్తు దారులకు టెండరు షెడ్యూల్సు యివ్వబడవు. టెండరు షెడ్యూల్సు పైన తెలుప బడిన గడువు తేదీ దాటి యివ్వబడవు.

4. టెండరు షెడ్యూలు కొరకు చెల్లింప వలసిన రుసుమును డిమాండు డ్రాఫ్టు ద్వారా లేక చలానా రూపములో 6 వ కాలములో సుదహరింపబడిన వారికి "88' క్యాష్ రెమిటెన్సు పి డబ్ల్యు. 111 ఎకౌంట్" చెల్లించ వలయును. టెండరు షెడ్యూల్సు గురించి చెల్లించు రుసుము పనీఆర్డరు ద్వారా అంగీకరింప బడదు. టెండరు షెడ్యూల్సు గురించి చెల్లించు మొత్తము ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

5. ధరావత్తు సొమ్ము డిమాండు డ్రాఫ్టు రూపములో 6 వ కాలములో నివ్వబడిన రీతిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇరిగేషను అండ్ పవర్ డిపార్టుమెంటు జంఝావతి రిజర్వాయరు ప్రాజెక్టు డివిజను పార్వతీపురం వారికి చెందునట్లుగా చెల్లించి సదరు డిమాండు డ్రాఫ్టును లేక చలానా (843 సివిల్ డిపాజిట్-రెవిన్యూ డిపాజిట్సుకు) రూపములో సీలు చేయబడిన టెండరు షెడ్యూలుకు జతపరచవలయును. అట్లు చేయబడని టెండర్లు తిరస్కరింపబడును

6. సూపరింటెండింగు ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిలు శ్రీకాకుళం వారికి కొన్ని లేక అన్ని టెండర్లను ఏ కారణము తెలియజేయకుండా తిరస్కరించుటకు అధికారము కలిగియున్నది.

(సం.) కె. యస్. యన్. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు
ఇరిగేషన్ సర్కిల్, శ్రీకాకుళం,

చిన్న కథ

చింకిపంచ!

—కుమారి యం. లక్ష్మి, 10 వ తరగతి పెంటపాడు.

'అమ్మగారూ ! అమ్మగారూ ! బట్టలు బట్టలు తెచ్చాను...' అంటూ వీధిలోనుంచే కేక వేశాడు చాకలి రాముడు. సావుకారు భీమయ్యవచ్చి తలుపు తీశాడు.

'అమ్మగారు పెళ్ళికి వెళ్ళారు ! నాకు ఇవ్వు బట్టలు' అని తీసుకున్నాడు...

'ఈ బట్టలకోసమే ఎదురు చూస్తున్నారా ! ఇంత ఆలస్యం అయితే...' అని గుణుస్తూ గబగబా ఇస్త్రీ పంచెతీసి కట్టుకోబోయాడు. పంచె మూడు చిరుగులు పడింది.

'ఓరి వెధవా ! పంచ యిలా చింపావేంటిరా... ఈ నెల జీతంలో మూడు చిరుగులకి మూడు రూపాయలు తగ్గిస్తున్నాను ! ఇక ముందు బట్టలు యిలా చింపితే...చిరుగుకి రూపాయి చొప్పున తగ్గిస్తా...'అన్నాడు.

రాముడు కుయ్యో మొర్రో అన్నాడు.

భీమయ్య 'లాభంలేదు ! నా మాటకు తిరుగులేదు !' అన్నాడు. నెల జీతం అయిదు రూపాయలలో నుంచి మూడు రూపాయలు తగ్గించి యిచ్చాడు.

రాముడు కాస్సేపు ఆలోచించి 'అయ్యా గారూ ఆ పంచ ఒక్కసారి ఇలాయివ్వండి' అని అడిగి తీసుకున్నాడు.

'చిరుగుకి రూపాయి కదా...'అంటూ మూడు చిరుగుల్లో మూడు వేళ్ళు పెట్టి బలంగా చించేశాడు రాముడు.

'అయ్యో ... అదేమిట్రా' అన్నాడు భీమయ్య.

'అంతేనండి : ... మూడు చిరుగుల్నీ ఒక్కటిగా చేశానండి: రూపాయి తీసేసి తతిమా రెండు రూపాయలు ఇప్పించండి' అన్నాడు రాముడు.

'అయ్యో...చిన్న చిన్న చిరుగులు ... పెద్దవి చేసి ... ఎంత పనిచేశావురా...'అని గోల పెట్టాడు భీమయ్య.

'అది నాకు తెలవదు... చిరుగుకి రూపాయి అన్నారుగాని... చిన్నా పెద్దా అనలేదుగా! రెండురూపాయలిప్పించండి' అన్నాడు రాముడు.

'ఇదిగో... రెండు రూపాయలుతీసుకో! కానీ, ఇకముందు చిన్న చిరుగులన్నీ పెద్దవి చేస్తే... నీ చేతులు విరిచేస్తా! చిరుగుకి రూపాయి తగ్గించే పద్ధతి కూడా రద్దు అయింది! తెలుసా...' అన్నాడు భీమయ్య.

రాముడు లోలోపల నవ్వుకుంటూ పాత బట్టలమూట తీసుకు వెళ్ళిపోయాడు.

జాబులు... జవాబులు

- యం. లక్ష్మి, పెంటపాడు.

నీ రచన 'జీవితం' అందలేదు, పోటీకి తగిన కాస్త కథ అందింది. 'చింకి పంచ' పేరుతో వస్తోంది.

- దవులూరి భారతీ సీతారామ్,

అన్నీ బుక్ పోస్టులో పంపించవచ్చు. ఒక్కొ ఉత్తరాలు తప్ప !

- యస్. ఉదయకుమార్, సికింద్రాబాద్.

తమ్ముడూ ! ఉత్తరం చేరింది ! జోక్స్ అందాయి. తొందర్లో వస్తాయి. నీ ఆసక్తికి ఆనందిస్తున్నాను.

- ఎస్. శ్రీనివాసరావు, చిలకలూరిపేట.

మీరు 30 ఉత్తరాలు రాశారని తెలిసి ఆశ్చర్య పోతున్నాను. మీ ఆసక్తికి సంతోషిస్తున్నాను. నా మీద కోపం వద్దు. నేను జవాబులు అందరికీ యివ్వాలి కాబట్టి ఆలస్యం అవుతుంది! మీ రచనలు ప్రచురిస్తూనే వున్నాను.

- కోటపల్లి ఈశ్వరరావు, నెల్లూరు.

చిన్నచిన్న కథలు పంపింపు తమ్ముడూ! నీ జాబుకి జవాబు ఆలస్యం అయినందుకు కోపగించుకోవద్దు.

- శ్రీమెండా ప్రభాకరరావు, విశాఖపట్నం.

మీ అదరాభిమానాలకు కృతజ్ఞతలు ! మీ రచనలు ఇకపైన కూడా పంపించండి!

- జి. సుందరయ్య, పిఠాపురం.

తమ్ముడూ ! నీ ఉత్తరం. మీ పూరి ఏజెంట్ విశాలాంధ్ర ఎందుకు తెప్పించడం లేదో నువ్వే కనుక్కో ! నువ్వే ఉండగడితే ఈ బాధలు వుండవుకదా ! నీ పేపరు మీ పిల్లలంతా చదవవచ్చు కదా ! ...

- డి. కాంతి శ్రీ. రాజమండ్రి.

పాపా ! నీ 'సంక్రాంతి బుల్లోడు' కథ చేరింది. కానీ సంక్రాంతి వెళ్ళిపోయిందిగా! ఉగాదికి వేస్తాను! సరేనా !

నవ్వులు — పువ్వులు

జీతరు : ఒరేయ్ ... చిన్నా! చెవులు పుండుపల్ల లాభం ఏమిటి ! ...

చిన్నా : నగం కాల్చిన చుట్టలు. బీడీలు భద్రంగా దాచుకోవచ్చు ! మా తాతయ్య అలాగే చేస్తాడు !

— దవులూరి భారతీ సీతారామ్

జోస్యుడు : అయ్యా ! మీరు అనవసరమయిన ఖర్చులు ఎక్కువగా పెడుతున్నందున ఇబ్బందులు పడుతున్నారు ! అవి తగ్గించండి ! ...

బాటసారి : అయితే ... వెళ్తొస్తా !

జోస్యుడు : నా డబ్బులు ఇప్పించండి !

బాటసారి: అనవసరమైన ఖర్చులు తగ్గించమని మీరే గా చెప్పారు ! ఇదీ అనవసరం ఖర్చే !.

యస్ ఉదయకుమార్,
సికింద్రాబాద్

గోపి : ఒరే సీనూ ! మీ ఇంటి దగ్గర ఓ ఇల్లు వుంటే సూపిఅ! ..కరెంటూ, పంపు లేకపోయినా పర్వాలేదు ! ...

సీను: ఇల్లు వుంది పంపు వుంది: కానీ... టాపులేదు ! ... పర్వాలేదా !.

తండ్రి : ఏరా... మూర్ఖుల ప్రైవేట్ చెప్పించావు ! ఏం నేర్చుకున్నావ్ ?...

కొడుకు : గేదెకు గడ్డి వేయడం, పాలు పితకడం, రొప్పు వద్దకం...

- యస్. వి సుభాన్.



చిన్నారి లోకం
నిర్వహణ గీతా సుబ్బారావ్

పట్టుపురుగు

పట్టుపురుగును కాను
'పట్టుపురుగు'ను నేను.
మల్బరీ ఆకులను
తినిబ్రతుకుతాను
నోటంట ఊరునొక
ద్రవము నాలోనుండి .
అది గాలి కారితే
దారమే తీరును
అట్టి దారము తోడ
గూడల్లు కుట్టాను .
గ్రుడ్లుపెట్టుట కొరకు
నిదురపోతాను
నామగత నిదురలో
మైమరచినపుడు
మీ మనుషులే వచ్చి
గూడెత్తుకెళతారు
వేన్నీళ్ళలో నన్ను
నాగూటి నుంచి .
నన్ను చంపి ఆ పట్టు
తీసికుంటారట
అంతటితో నా బ్రతుకు
అంతమవుతుందట .
పట్టు మీ బటగా
సొంతమవుతుందట!

శ్రీ మెండా ప్రభాకరరావు,
(బి ఎ బి ఇడి.)

ఏనుగు!

మాపూరి దేవాలయంలో ఓ ఏనుగు వుంది. దానిని మా ... టీ రోజూ ఉదయం...వీధులన్నీ తిప్పుతుంటూ...గోదావరికి తీసుకువెళ్ళి స్నానంచేయిస్తూవుంటాడు.

అది వీధిలోకి వచ్చినప్పుడల్లా... అందరూ దానికి... డబ్బులూ...పళ్ళూ... కూరలూ ఇస్తూంటారు, ఆ ఏనుగు తొండంతో అందుకొని...మావటీడుకు అందించి ...

పాట్టికథలు

అది ఇచ్చిన వానిని దీవించేది! అది స్నానం చేసి వచ్చేది కాబట్టి... దాని తొండంలో నీళ్ళ నూర తలపించే వేదే!

ఓ రోజు నేను వరండాలో కూర్చొని చదువుకొంటున్నాను మా తమ్ముడు ఏనుగులా వంగి నడుస్తూ నా దగ్గరకు వచ్చి... ఏనుగు తొండంలా చెయ్యితో పైకెత్తినే... ఫోనే అని లయిదు పైకెత్తాను : వాడు ఆ పైసలు చేతుల్లో వేసుకొని అం చేతితో నా తలమీద దీవిస్తూ .. తుప్పున నీళ్ళుపోశాడు. ..వాడి నోటినిండా నీళ్లన్నాయని అప్పుడు తెలిసింది నాకు !

'అమ్మా చూడవేమేమిరి!'అనికేకలు వేశాను, అమ్మ వచ్చి 'ఏరా... అల్లరి చేస్తున్నావా' అని మా తమ్ముడ్నే గదమాయించింది ...

'లేదు అమ్మా ! దేవాలయం ఏనుగు అట అదేను ! ఏనుగులానే నీళ్ళుపోసి... దీవించాడు!' అన్నాడు తమ్ముడు! .. వాడి మాటలకి మా అమ్మ నవ్వింది! నాకు నవ్వు వచ్చింది! వాడు దుడ్డున పారిపోయాడు!!

- విజయలక్ష్మి, సీత, భారతి భద్రాచలం.

సతారా నియోజకవర్గంనుండి విదేశాంగమంత్రి శ్రీ చావన్ పోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చావన్ మహారాష్ట్రలో తన పాత నియోజకవర్గం సతారానుండి పోటీచేస్తారు. పూనానుండి రక్షణ ఉత్పత్తి శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. ఎన్. గాడ్గిల్ పోటీ చేస్తారు. ఆయన ప్రస్తుతం రాజ్యసభ సభ్యులు.

వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే తిరిగి అహ్మద్‌నగర్‌లో పోటీకి నిలుస్తారు.

మూడున్నర గంటలపాటు జరిగిన కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశంలో మహారాష్ట్రలోని 48 స్థానాలలో 32 స్థానాలకు, ఒరిస్సాలో 21 స్థానాలలో 17 స్థానాలకు అభ్యర్థుల ఎంపిక జరిగింది.

అస్సాంలో మిగిలిన రెండు స్థానాలు, అరుణాచల ప్రదేశ్‌లోని రెండు స్థానాలకు అభ్యర్థులను ఎన్నికచేసింది.

ఒరిస్సాలో పోటీ చేసేవారిలో రక్షణశాఖ స్టేట్ మంత్రి శ్రీ జె. బి. పట్నాయక్, రసాయనాలు ఎరువుల డిప్యూటీ మంత్రి శ్రీ సి. పి. మహంతి ఉన్నారు. శ్రీ పట్నాయక్ తిరిగి కటక్‌నుండి, శ్రీ మహంతి మయూర్‌భంజ్ నుండి పోటీ చేస్తారు.

ఒరిస్సా జాబితాలో ప్రస్తుత లోక్‌సభ సభ్యులు 11 మంది ఉన్నారు. ఎస్. ఎస్. మహాపాత్ర [బాలాసోర్] అర్జున్ సేథీ [భద్రక్] జె. బి. పట్నాయక్ [కటక్] వనమాలి పట్నాయక్ [పూరి] చింతామణి పాణిగ్రాహి [భువనేశ్వర్] జగన్నాథరావు [బెర్హంపూర్] గిరిధర గొమాంగో [కోరాపుట్] భగవతిప్రధాని [నౌరంగపూర్] లక్ష్మీనాయక్ [ఫూల్‌బని] వనమాలి బాబు [సంబల్‌పూర్] గజధరమాఝీ[సుందర్‌ఘర్]

మయూర్‌భంజ్‌లో మహంతికాక మరి కొందరు కొత్తవారు కనిపిస్తున్నారు. బి. సి. మాలిక్ (జాజ్‌పూర్) బి. సి. మహంతి [కేంద్ర పారా] ఆర్. బి. మహాపాత్ర [కియోంఝర్] వాసుదేవ్ మహాపాత్ర [జగత్‌సింగ్‌పూర్] బోలాంగిర్‌లో రాష్ట్ర మంత్రి మండలి సభ్యుడు శ్రీ అనంగ ఉదయసింగ్ పోటీచేస్తున్నారు.

రద్దయిన లోక్‌సభలో ప్రస్తుత సభ్యులయిన అనాదిచరణ్‌దాస్ [జేజ్‌పూర్] కుమార్ మహంతి [కియోంఝర్] ఆర్. ఆర్. సింగ్‌దేవ్ [బోలాంగిర్] ల పేర్లు ఒరిస్సా జాబితాలో లేవు.

గత ఎన్నికలలో బి. యల్. డి. నాయకుడు సురేంద్ర మహంతి తిరిగి ఎన్నికయిన కేంద్ర పారా నియోజకవర్గంలో శ్రీ బి. సి. మహంతి పోటీ చేస్తారు.

శాసనసభ్యుడు శ్రీ బి. మహాపాత్ర పోటీ చేసే జగత్‌సింగ్‌పూర్ నూతన నియోజకవర్గం.

కేంద్ర ఎన్నికల కమిటీ ఇంకా ఎంపిక చేయవలసి ఉన్న నాలుగు నియోజకవర్గాలలో మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీశతపథి భర్త శ్రీ దేవేంద్ర శతపథి ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయన గెలిచారు

శాసనమండలి సభ్యులు శ్రీ చేడీలాల్‌గుప్తా (భండారా), శ్రీ లక్ష్మణరావు దేశ్‌ముఖ్(బీడ్), లకు టిక్కెట్లు లభించాయి. శాసనసభ్యుడు శ్రీ స్వరూప్‌సింగ్‌నాయక్ (నందుర్బార్) పోటీచేయనున్నారు.

గత ఎన్నికల్లో మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుత జనతాపార్టీ నాయకుడు శ్రీ మోహన్ ధారియా గెలిచిన పూనాలో ఇపుడు శ్రీవసంత థోరాట్‌కు టికెట్ లభించింది.

నేటి జాబితాలో లేని ప్రస్తుత సభ్యులు : ఎస్. ఏ. ధమాంకర్ (భివాండీ. థానా అని పేరు మార్చారు) టి. హెచ్. గావిట్ (నందుర్బార్)కె. జి. దేశ్‌ముఖ్ అమరావతి, జె. జి. కాదమ్ [వార్థా] శివాజీరావుదేశ్‌ముఖ్ [పర్బణీ]

రత్నగిరి జిల్లాలో గత ఎన్నికల్లో సోషలిస్టు నాయకుడు శ్రీ మధు దండావతే గెలిచిన రాజాపూర్ స్థానంలో శ్రీ జి. మావేలకర్ పోటీ చేస్తారు.

శ్రీ రామ్ హెడావ్ [ఫార్వర్డ్ బ్లాకు] గతంలో గెలిచిన రామ్‌టెక్ స్థానంనుండి శ్రీ జె పి. బార్వే పోటీచేస్తారు. శ్రీ జె బి థోతే [ఫార్వర్డు బ్లాకు] గెలిచిన నాగపూర్ నుండి శ్రీ జి. యమ్. అవారీ పోటీ చేస్తారు.

కొత్త నియోజకవర్గం హింగోలీయాలో బాబా సాహెబ్ గొర్హేకర్ పోటీకి నిలుస్తారు కేంద్ర మంత్రివర్గంలో ఒకనాడు సైటి మంత్రిగా ఉన్న కీ॥ శే॥ డి. ఆర్. చావన్ భార్య శ్రీమతి ప్రేమలాబాయి కరాడ్‌నుండి పోటీచేస్తారు భర్త మరణించిన తర్వాత ఉప ఎన్నికలో ఆమె గెలిచారు.

రాజ్యసభనుండి లోక్‌సభకు వెళ్ళనున్న వారిలో శ్రీ వి. ఎస్. గాడ్గిల్‌కాక శ్రీ బి ఆర్. మహాడిక్ కూడా వున్నారు.

మహారాష్ట్ర అభ్యర్థుల జాబితా

రాజాపూర్ - శ్రీ గోపాలరావు మావేలకర్, రత్నగిరి (దక్షిణం) - శ్రీ శాంతారాం లక్ష్మణ్ పేజే (ప్రస్తుత సభ్యులు) కొలాబా - శ్రీ శంకరరావు సావంత్ (ప్రస్తుత సభ్యులు), బాంబే - శ్రీ పాండురంగ దేశ్‌ముఖ్ దహాను, (ఎస్.టి) శ్రీ లక్ష్మణ్ కె దుమాడ (ప్రస్తుత సభ్యులు), మాలేగాన్ (ఎస్.టి.) - శ్రీ జాంరయాం ఖాన్‌దోలే (ప్రస్తుత సభ్యులు), ధులియా-శ్రీ జయసింగ్ దిరావత్, నందుర్బార్ (ఎస్.టి.) శ్రీ స్వరూప్‌సింగ్‌నాయక్ [ఎం. ఎల్. ఎ.] ఇరండోల్ - శ్రీ కృష్ణారావు మాధవరావు పాటిల్ [ప్రస్తుత సభ్యులు], జల్గాన్ - శ్రీ యాదవ్‌రావ్ శివరాంమహాజన్ [ప్రస్తుత సభ్యులు], అమరావతి - శ్రీ నానాసాహెబ్ బొండే, రామ్‌టెక్ - శ్రీ జతిరాం సి. బార్వే, నాగపూర్ - శ్రీ జీడాప్ప మంచారిషా అవారి, భండారా - శ్రీ చట్టీలాల్‌గుప్తా (ఎం. ఎల్. సి.), చిమూర్ - శ్రీ కృష్ణారావు దగోజి ఠాకూర్ [ప్రస్తుత సభ్యులు] చంద్రపూర్ - అబ్దుల్ షఫీ [ప్రస్తుత సభ్యులు[, వార్ధా-శ్రీసంతోష్‌రావ్ గోడే ఎడ్‌సూలె శ్రీ ఎస్ ఎన్. జహాడేహింగోలి. శ్రీ బాబాసాహెబ్ గొర్హేకర్, నాందేడ్-శ్రీటి. ఆర్. మహిస్కర్,(రాజ్యసభ సభ్యులు) పర్బని శ్రీ ఎం. బాజీరావు దూహాగొయన్కర్. జాల్నా, శ్రీ మనిక్‌రావు పలోస్కర్ (ప్రస్తుత సభ్యులు) ఔరంగాబాద్ శ్రీ చంద్రశేఖర్ ఎ. వజోక్కర్. బీహిర్ - శ్రీ లక్ష్మణరావు దేశ్‌ముఖ్ (ఎం. ఎల్. సి.) లతూర్ - శ్రీ పి. బి పాటిల్, అహ్మద్‌గర్ - శ్రీ అన్నాసాహెబ్ పి షిండే (ప్రస్తుత సభ్యులు) కొపర్‌గాన్ - శ్రీ ఇ. వి. బాలా సాహెబ్ పాటిల్, (ప్రస్తుత సభ్యులు) పూనా-వసంత్ థోరట్, బారామతిశ్రీవి.ఎన్.గాడ్గిల్(రాజ్యసభసభ్యులు) సతారా - శ్రీ వై. బి. చావన్ [ప్రస్తుత సభ్యులు], కరద్ - శ్రీమతి ప్రమీలాబాయ్ చావన్ [ప్రస్తుత సభ్యులు] సాంగ్లి - శ్రీ అన్నాసాహెబ్ గొర్హెంకె [ప్రస్తుత సభ్యులు].

ఒరిస్సా అభ్యర్థుల జాబితా

మయూరభంజ్ [ఎస్.టి.] శ్రీ సి. పి. మాజి (రాజ్యసభ సభ్యులు), బలసూర్ - శ్రీ శ్యామసుందర్ మహాపాత్ర [ప్రస్తుత సభ్యులు], భాదార్క్ - [ఎస్. సి.] శ్రీ అర్జున్‌సేథీ [ప్రస్తుత సభ్యులు] జాజ్‌పూర్ [ఎస్. సి.] బిష్ణుచరణ్ మాలిక్, కేంద్రపారా - శ్రీ భగవత్ ప్రసాద్ మహంతి, కటక్ - శ్రీ జానకి వల్లభ పట్నాయక్ [ప్రస్తుత సభ్యులు] జగత్‌సింగ్‌పూర్ - శ్రీ వందేబ్ మహాపాత్ర [ఎం. ఎల్. ఎ] పూరి - శ్రీ వనమలి పట్నాయక్ [ప్రస్తుత సభ్యులు, భువనేశ్వర్ - శ్రీ చింతామణి పాణిగ్రాహి [ప్రస్తుత సభ్యులు] బరంపురం - శ్రీ జగన్నాథరావు (ప్రస్తుతసభ్యులు) కోరాపుట్ [ఎస్. టి] శ్రీ గిరిధర్ గొమంగో [ప్రస్తుత సభ్యులు] నౌరంగపూర్ (ఎస్ టి.] శ్రీ భగవతి ప్రధాని [ప్రస్తుత సభ్యులు] పలుభని [ఎస్. సి] శ్రీ లక్ష్మీనాయక్[ప్రస్తుతసభ్యులు] బోలాంగిర్ - అనందఉదయ్ సింగ్ దేవ్ [ఎం. ఎల్.ఎ సంబల్‌పూర్, శ్రీబనమాలిబాబు[ప్రస్తుత సభ్యులు] సుందర్‌గ్రా. [ఎస్ టి.] శ్రీ గజధర మాజిదా [ప్రస్తుత సభ్యులు] కెయాంఝర్ [ఎస్. టి.] శ్రీ రహసవిహార మహపాత్ర.

అస్సాం అభ్యర్థులు

సిల్చార్ - బేగంఫిదాహక్ చౌదరి బార్‌పేట.ఆ హెచ్. ఖాన్[ప్రస్తుతసభ్యులు[

అరుణాచల్ అభ్యర్థులు

అరుణాచల్ పశ్చిమ-రిన్‌చిన్ ఖాండూ ఖిర్మే, అరుణాచల్ తూర్పు.ఎస్.ముంగం.

ఎన్నికల కరపత్రాల ముద్రణపై ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాదు, ఫిబ్రవరి 4

జరగబోయే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పోటీచేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తదితరులు అనేక పోస్టర్లు, కరపత్రాలు వగైరా అచ్చువేయడం జరుగుతుంది

1951 ప్రజా ప్రాతినిధ్యచట్టం సెక్షన్ 127. ఎ ప్రకారం రాజకీయపార్టీలు పోటీ చేస్తున్న అభ్యర్థులు, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ఎన్నికలకొరకు ప్రచురించే కరపత్రాలు, లేక పోస్టర్లు అచ్చువేసినప్పుడు (చేతితో వ్రాసినవి గాకుండా) ప్రింటర్ పేరు, చిరునామా, ప్రచురణకర్త పేరు చిరునామా విధిగా వాటిపై ప్రింటు చేయాలి.

అట్లాంటి పత్రాలను అచ్చు వేయించుకొనే ప్రచురణకర్తనుండి అతని గుర్తింపుకు సంబంధించి ఒక డిక్లరేషన్ (డూప్లికేటు)ను సంతకంతో పొందాలి. ఆ డిక్లరేషన్‌పై ప్రింటర్‌కు తెలిసిన యిద్దరువ్యక్తుల ధృవీకరణ సంతకాలు కూడా చేయుండాలి.

అట్లాంటి పత్రాలు హైదరాబాదులో అచ్చువేయడం జరిగితే, అచ్చు వేసిన ఒక పత్రాన్ని, ఒక డిక్లరేషన్ కాపీని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరుకు ప్రింటర్ పంపించాలి. ఇతరచోట్ల అచ్చువేస్తే వాటిని ఆ జిల్లా మేజిస్ట్రేటుకు పంపించాల్సి వుంటుంది.

పైన ఉదహరించిన సెక్షన్‌లో ఏ ప్రొవిజన్‌ను అయినా ఉల్లంఘించటం జరిగితే 6 నెలల వరకు జైలు శిక్ష లేక రు. 2 వేల వరకు జరిమానా లేక రెండూ విధించబడతాయి.



నా తండ్రి

పీసా లక్ష్మణరావుగారు

గత నెల 8న స్వర్గస్థులైనారు

పెద్దకర్మ 7-2.77 సోమవారం

విజయవాడ, శివాజీమహల్‌దగ్గర ఉన్న మాణిక్యగృహంలో జరుగుతుంది ఇట్లు

పీసా తమ్మాజీరావు

శ్రీ జగ్జీవన్‌రామ్ రాజీనామాపట్ల పలువురి ఖండన

అహమ్మదాబాదు ఫిబ్రవరి 4

కేంద్ర మంత్రివర్గం నుండీ, కాంగ్రెస్ పార్టీ నుండి శ్రీ జగ్జీవన్‌రామ్ రాజీనామా చేయటంపట్ల గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మాధవ్‌సింగ్ సోలాంకి, పి.సి.సి అధ్యక్షుడు శ్రీ కాంతిలాల్ ఘియాలతోసహా పలువురు మంత్రులు, కాంగ్రెస్ లెజిస్లేటర్లు,పార్టీ కార్యకర్తలు విచారం వెలిబుచ్చారు

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా శ్రీ జగ్జీవన్‌రామ్ తీసుకున్న ఈ నిర్ణయం "విద్రోహ చర్య అని... కాంగ్రెస్‌కు, దళిత వర్గాల ప్రజలకు వెన్నుపోటు"అని వారు విడివిడిగా చేసిన ప్రకటనలలో పేర్కొన్నారు

శ్రీ జగ్జీవన్‌రామ్ రాజీనామా వల్ల కాంగ్రెస్‌కు ఎటువంటి నష్టంకలుగదని వారు తెలిపారు.

ఆయన రాజీనామా ప్రకటన తాత్కాలికమైన గందరగోళాన్ని సృష్టించింది. ఇది వెంటనే సద్దుమణుగుతుంది అని వారు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీమాధవసింగ్ సోలాంకి నగరంలో వున్న ఇతర మంత్రులు శ్రీయుతులు జస్వంత మెహతా (హోంమంత్రి), దినేష్‌కుమార్ త్రివేది (ఆర్థికమంత్రి) నర్సింగ్ మక్వాన (పంచాయత్ మంత్రి) గోర్ధన్‌భాయ్‌పటేల్ పబ్లిక్‌వర్క్సుమంత్రి)లు ఒక సంయుక్త ప్రకటనలో శ్రీ జగ్జీవన్ రామ్ చర్యను తీవ్రంగా ఖండించారు. ప్రధాని శ్రీమతిగాంధి నాయకత్వాన్ని తాము గట్టిగా బలపరుస్తున్నామని వారు ప్రకటించారు.

శ్రీ జగ్జీవన్‌రామ్ రాజీనామా సమాజంలోని దళిత వర్గాలకు ద్రోహం చేయటమేనని శ్రీ కాంతిలాల్ ఘియా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన రాజీనామా కాంగ్రెస్‌పై ఎట్టి ప్రభావాన్ని కలిగించదు. వ్యక్తులు పోతారు వస్తారు పార్టీ తన లక్ష్యాలకు, కార్యక్రమాలకు, విధానాలకు కట్టుబడి వున్నంతకాలం కాంగ్రెస్ సంస్థను ఎవరూ ఛిన్నం చేయలేరని ఆయనన్నారు.

పి. సి. సి. కార్యదర్శులు శ్రీ జైరాం భాయ్‌పటేల్. శ్రీ ప్రబోధ్‌రావల్, సిద్ధాంత లోక్‌సభ సభ్యులు శ్రీ సోమ్‌చంద్ సోలాంకి మాజీ మంత్రి శ్రీ యతిల్‌దాస్ మెహతా, శాసనసభ్యులు శ్రీ హరిహర్ ఖంభోల్జా, గుజరాత్ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ కన్వీనర్ శ్రీమతి కోకిలాబ్యాస్‌లు కూడా శ్రీ జగ్జీవన్‌రామ్ చర్యను ఖండించారు.

6 గురు కాశ్మీర్ మంత్రుల ఖండన

శ్రీ జగ్జీవన్ రాజీనామా చేయటాన్ని కాశ్మీర్ మంత్రివర్గంలోని 6 గురు కాంగ్రెస్ మంత్రులు ఒక ప్రకటనలో ఖండించారు.

శ్రీయుతులు రంగీల్‌సింగ్, భగత్ చజ్జురామ్, మహమ్మద్ అస్లామ్, కచు మహమ్మద్ అలి, దేవకర్‌సింగ్,శ్రీమతి జైనాబ్ బేగంలు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

25 మంది బీహార్ హరిజన లెజిస్లేటర్ల ఖండన

కీలక సమయంలో కాంగ్రెస్ నుండి శ్రీ జగ్జీవన్‌రామ్, మరికొందరు రాజీనామా చేయటాన్ని బీహార్‌కు చెందిన 25 మంది హరిజన కాంగ్రెస్ లెజిస్లేటర్లు ఖండించారు.

ఈ లెజిస్లేటర్లు రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ శాహేశ్వర్‌రామ్ అధ్యక్షతన సమావేశమయ్యారు. హరిజన నాయకులుగా వున్నప్పటికి శ్రీ జగ్జీవన్‌రామ్ వారి బాధలను తొలగించేందుకు ఆయన చిత్తశుద్ధితో కృషిచేయలేదని వారు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని హరిజనులు, ఇతర బలహీనవర్గాలవారు గట్టిగా ప్రధానిని బలపరుస్తున్నారని వారు పేర్కొన్నారు.

ఎన్నికల సర్దుబాట్లపై జనతాపార్టీతో చర్చలు జరుపలేదు : జగ్జీవన్‌రామ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

నూతన పార్టీ అధ్యక్షుని పేరు రేపు ప్రకటిస్తానని శ్రీ జగ్జీవన్‌రాం నేడిక్కడ తెలియజేశారు.

ఎన్నికల సర్దుబాట్లపై జనతాపార్టీ నాయకులకు తనకు మధ్య చర్చలు జరగలేదని చెప్పారు. అయితే తనను సంప్రదించిన మీదటనే జనతాపార్టీ అభ్యర్థుల జాబితాకు తుదిరూపం యిస్తామని జనతాపార్టీ నాయకులు శ్రీ చరణ్‌సింగ్ తనకు హామీ యిచ్చారని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ వైఖరిపై వ్యాఖ్య

తన రాజీనామా,నూతనసంస్థ ఏర్పాటుపై కమ్యూనిస్టు పార్టీ వ్యాఖ్యను గురించి ప్రశ్నించగా వివేకంగల వారెవరైనా నా చర్యను బలపరుస్తారని ఆయన అన్నారు. "వారు వివేకవంతులని నేను భావిస్తున్నానని" చెప్పారు.

ఎన్నికల సర్దుబాట్లపై "కమ్యూనిస్టు స్నేహితులతో" ఇంతవరకు చర్చలు జరపలేదని ఆయన అన్నారు.

రానున్న లోక్‌సభ ఎన్నికలకుగాను పార్టీ ప్రణాళికను కొద్ది రోజులలో విడుదలచేస్తామని, ప్రణాళిక చాలా క్లుప్తంగావుంటుందని పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన తెలియజేశారు.

బీహార్‌లోని సాసారం నియోజకవర్గం నుండే తిరిగి పోటీచేస్తానని ఆయన అన్నారు. గత 25 సంవత్సరాలుగా ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ప్రస్తుతం మరో చోటికి మారటానికి కారణాలు లేవని అన్నారు.

ఎన్ని సీట్లకు పోటీ చేయాలని నిర్ణయించారని ప్రశ్నించగా వివిధ రాష్ట్రాల నుండి సమాచారం అందిన తరువాత ఆ విషయాన్ని నిర్ణయించడం [illegible] అన్నారు.

35 మంది మాజీ ఎం.పి.ల విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 4

శ్రీ జగ్జీవన్‌రామ్ తీసుకున్న చర్య కాంగ్రెసుపార్టీకి తీరని ద్రోహం చేయటమేనని 35 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు నేడు ప్రకటించారు.

సుదీర్ఘ కాలం సంబంధమున్న కాంగ్రెస్ పార్టీ విధానాలకు శ్రీ జగ్జీవన్‌రామ్ ద్రోహం చేశారని వారు పేర్కొన్నారు.

ప్రగతిశీల విధానాలను ముందుకు తీసుకు వెళ్ళేందుకు సంఘీభావం కావలసిన సమయంలో ఆయన నిష్క్రమణ ఆయన నిజమైన ఎత్తుగడలను తెలియజేస్తూందని సంయుక్త ప్రకటనలో తెలిపారు. ద్రోహం జరిగినప్పటికి కాంగ్రెసుపార్టీ మరింత బలమైనదిగా ఆవిర్భవించగలదనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

సంయుక్త ప్రకటన చేసిన వారిలో శ్రీ ఆర్. యల్. భాటియా, శ్రీ యస్. ఎన్. సనోడియా. కె. సి. పాండే, రామసుభాగ్ సింగ్, శ్రీమతి సుశీల, అదివరేకర్, యస్. కె. భట్, శ్రీమతి తారకేశ్వరీసిన్హా, సి. యల్. చంద్రాకర్, డాక్టర్ సరోజినీ మహిషి లున్నారు.

జమ్మూ, కాశ్మీర్ కాంగ్రెసు అధ్యక్షుని విమర్శ

ప్రధానమంత్రి వెనుక గట్టిగా నిలబడి వున్న కాంగ్రెసుపార్టీపై శ్రీ జగ్జీవన్‌రాం నిర్ణయ ప్రభావం ఏ విధంగాను వుండదని జమ్మూ, కాశ్మీర్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ముఫ్తీ మహమ్మద్ తెలిపారు.

శ్రీ చిమన్‌భాయ్ పటేల్ ఖండన

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 4

కాంగ్రెసు నుండి శ్రీ జగ్జీవన్‌రామ్ రాజీనామా చేయటం కాంగ్రెసుపార్టీ ప్రగతిశీల విధానాలను, కార్యక్రమాలను [illegible] అభివృద్ధినిరోధక శక్తులకు బలాన్ని చేకూరుస్తుందని గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ నేడిక్కడ అన్నారు.

కాంగ్రెస్ ప్రణాళిక విడుదల వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

ఎన్నికల ప్రణాళిక విడుదలను ఆదివారానికి వాయిదా వేసినట్లు కాంగ్రెస్ ప్రకటించింది.

రేపు మధ్యాహ్నం ప్రణాళికను విడుదల చేస్తామని అంతకు ముందు ప్రకటించారు.

ఖైదీ ప్రతిభ

హైదరాబాద్, ఫిబ్రవరి 4

చంచల్‌గూడ జైలులో జీవిత శిక్ష అనుభవిస్తున్న గోపాలరావు బి. ఎ డిగ్రీ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంనుండి ఆయన ఉత్తీర్ణుడయ్యారని సోమవారంనాడు విడుదల చేసిన పరీక్ష ఫలితాలవల్ల ఈ విషయం తెలిసింది.

గోపాలరావును ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహించింది. పరీక్ష ఫీజు చెల్లించటమే కాక,పరీక్షలకు హాజరయ్యేందుకు ఆయనకు పెరోల్‌పై సెలవును మంజూరు చేసింది.

విద్యపట్ల గోపాలరావు ప్రదర్శించిన శ్రద్ధకు ప్రశంసగా ప్రభుత్వం ఆయనకు "బి క్లాసు"జైలు సౌకర్యాలు కల్పించింది.

ఫిబ్రవరి 15 నుండి గౌలిగూడ ఆర్.టి.సి. డిపోలో టెలివిజన్

హైదరాబాద్, ఫిబ్రవరి 4

ఈ సంవత్సరం ఫిబ్రవరినెల 15 వ తేదీ నుండి గౌలిగూడలోని ఆర్. టి సి. డిపోలో ప్రయాణీకులకు టెలివిజన్ సౌకర్యం ఏర్పాటు చేస్తారు.

టెలివిజన్‌ద్వారా డాక్యుమెంటరీచిత్రాలు, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శిస్తారని ప్రియదర్శిని క్లబ్ సర్క్యూట్ టెలివిజన్ ఉత్పత్తిదారుడు శ్రీ నరసింహారావు తెలిపారు.

ఈ ప్రాజెక్టును గత సంవత్సరం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా హైదరాబాద్‌శాఖ స్వయం ఉపాధికల్పనా పథకం క్రింద అందజేసింది. (వి. వి.)

15 రోజుల పొదుపు ఉత్సవ కార్యక్రమం ఆంధ్రా బ్యాంకుచే

హైదరాబాద్, ఫిబ్రవరి 4

ఆంధ్రాబ్యాంకు దేశవ్యాపితంగా వున్న బ్రాంచీలలో 15 రోజులపాటు పొదుపు ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి ప్రారంభమైంది.

ఈ కార్యక్రమంలో పిల్లలకు "కిడ్డీ బ్యాంకు" విద్యార్థులకు 'కల్పతరువు' భాగ్యలక్ష్మి పథకాలద్వారా డబ్బు పొదుపు కార్యక్రమాన్ని సాగిస్తుంది. పొదుపు ఉత్సవం ఫిబ్రవరి 15 వ తేదీన ముగుస్తుంది.

శ్రీమతి గాంధి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం : శ్రీ ఆస్టిన్ వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 4

ప్రధాని శ్రీమతిగాంధీ నాయకత్వం పట్ల కాంగ్రెస్ కార్యవర్గం పూర్తి విశ్వాసాన్ని ప్రకటించిందని తమిళనాడు, పుదుచ్చేరిలకు ఎ.ఐ.సి.సి ప్రత్యేక ప్రతినిధి శ్రీ హెన్రీ ఆస్టిన్ నేడిక్కడ చెప్పారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికకు తుదిరూపమిచ్చిన పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న శ్రీ ఆస్టిన్ నేడుదయం ఇక్కడకు వచ్చారు.

కీలక సమయంలో "నిరాధారమైన ఆరోపణలతో" శ్రీ జగ్జీవన్‌రామ్ పార్టీ నుండి వైదొలగటం వల్ల కాంగ్రెస్‌పై ఎటువంటి ప్రభావం వుండదని కార్యవర్గం అభిప్రాయపడినట్లు ఆయన చెప్పారు.

ద్రవ్యోల్బణను అరికట్టటంలోను, సుస్థిరతను నెలకొల్పటంలోను భారత్ లో నే ప్రపంచ ప్రజల మన్ననలను కూడా మన నాయకత్వం పొందింది. వీటివల్ల గరిష్ఠ ప్రయోజనం పొందినవారు బలహీనవర్గాలవారు, హరిజనులని ఆయన చెప్పారు.

గౌహతిలో జరిగిన ఎ ఐ సి.సి సమావేశాలలోను, తర్వాత జరిగిన కార్యవర్గ సమావేశాలలోను శ్రీ జగ్జీవన్‌రామ్ స్వయంగా ఈ విషయాన్ని అంగీకరించారు. అటువంటి వ్యక్తి ఇప్పుడు దుందుడుకువాద, అరాచకాలు కలిగించే పార్టీలతో చేతులు కలపటం విచారకరమన్నారు. ఈ పార్టీలు ఇప్పుడు కొత్త పేరు పెట్టుకున్నప్పటికీ, సంయుక్తకూటమి పేరుతో ఓటమి పొందిన పార్టీలేనని ఆయనన్నారు.

తమిళనాడు ఎన్నికల ఏర్పాట్లపై ప్రధానితోనూ, కాంగ్రెసు అధ్యక్షునితోనూ, ఇతర నాయకులతోనూ తాను చర్చలు జరిపానని చెప్పారు. తమిళనాడులో పార్టీ అభ్యర్థుల జాబితా 8 వ తేదీ విడుదల చేయబడుతుందని 6 వ తేదీ తాను ఢిల్లీ వెళతానని ఆయన తెలిపారు.

ప్రధానికి200 మంది బీహార్ కాంగ్రెసువాదుల మద్దతు

ప్రధాని శ్రీమతి గాంధి నాయకత్వంపట్ల నేడు పాట్నాలో సమావేశమైన 200 మంది కాంగ్రెసు కార్యకర్తలు పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు.

పి.సి.సి. ఉపాధ్యక్షులు శ్రీముంగేరిలాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం కాంగ్రెస్ నుండి శ్రీ జగ్జీవన్‌రామ్ రాజీనామా చేయటాన్ని ఖండించింది.

శ్రీ జగ్జీవన్‌రామ్ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెసులోనూ, ప్రభుత్వంలోనూ వుండి పార్టీ కార్యక్రమాలను, విధానాలను రూపొందించటంలో సహాయపడ్డారు. పార్టీలోగాని, ప్రధాని శ్రీమతి గాంధి నాయకత్వంలోగాని ఆయనకు ఏలోపం కనిపించలేదు. ఆయన ఇప్పుడు కాంగ్రెస్‌నుండి రాజీనామాచేయడంలో కాంగ్రెసుకార్యక్రమాల్లో ఆయనకువిశ్వాసం లేదని తెలుపుతున్నది అని సమావేశం ఒక తీర్మానంలో పేర్కొంది.

కేరళ దళిత తరగతుల లీగ్ ఖండన

శ్రీ జగ్జీవన్‌రామ్ కాంగ్రెసుకు రాజీనామా చేయటం పార్టీకి, ప్రజలకు ద్రోహం చేయటమేనని కేరళ దళిత తరగతుల లీగ్ రాష్ట్ర కమిటీ సమావేశం నేడు ఒక ప్రకటనలో ఖండించింది.

[illegible]

[illegible]

విజయవాడ, ఫిబ్రవరి 4

[illegible] సమావేశం [illegible] జరుగుతుంది

[illegible] జిల్లా సమితి కార్యదర్శి శ్రీ [illegible] హాజరవుతారు.

[illegible] మండలి సభ్యులు, శాసనసభ్యులు విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ శాఖ కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు కూడా హాజరు కావచ్చు.

[illegible]

హైదరాబాద్, ఫిబ్రవరి 4

[illegible] అభివృద్ధి [illegible] దుకాణాన్ని ఏర్పాటు చేయడానికి [illegible]

మొదటిసారిగా 300 ఎకరాల్లో రబీ [illegible] పండిస్తున్నారు.

[illegible] సహకార [illegible] హైదరాబాద్‌లో మిర్జాపూర్ [illegible] ఉత్సాహంతో నూతన పద్ధతులను తెలుసుకున్నారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు మాసాల్లో (ఏప్రిల్—అక్టోబర్) ఇంజనీరింగ్ ఎగుమతులు గత ఏడాదితో పోలిస్తే 38 శాతం అభివృద్ధి సాధించాయి.

ఈ కాలంలో ఎగుమతి చేసిన సరుకుల విలువ రు. 79 కోట్లు. 1976-77 ఎగుమతి లక్ష్యం రు. 500 కోట్లు. అయితే పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉన్నందువల్ల దీనిని రు. 550 కోట్లకు పెంచారు. [illegible] ఈ ఎగుమతి కేవలం రు. 125 కోట్లుండేది.

మంగళగిరిలో 500మంది చేనేత కార్మికుల సమ్మె

నూలు రేటు పెంపు; మజూరీ తగ్గింపుకు నిరసన

మంగళగిరి ఫిబ్రవరి 5

నూలు ధరల పెంపు, మజూరీ తగ్గింపుకు నిరసనగా మంగళగిరిలోని 500 మంది చేనేత కార్మికులు గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నారు.

మిల్లు యాజమాన్యాల ఒత్తిడులకు లొంగి నూలు ధరల పెంపును అనుమతించిన ప్రభుత్వ వైఖరిని వారు నిరసించారు.

నిత్యావసరాల సరుకుల ధరలు పెరిగి చేనేత కార్మికులు అనేక కష్టాలకు గురయిన తరుణంలో మజూరి తగ్గించిన కొందరు మాస్టర్ వీవర్ల చర్యను వారు గర్హించారు.

తమ కోర్కెలను ప్రజలు, ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు 6 వ తేదీన ప్రదర్శన, బహిరంగసభ జరిపేందుకు పలుచోట్ల కార్మికులు సన్నాహాలు సాగిస్తున్నారు.

పాతమంగళగిరి, ఇందిరానగర్ తదితర అనేక ప్రాంతాల్లో చేనేత కార్మికసంఘం, యువజన సమాఖ్య కార్యకర్తలు గ్రూపు మీటింగ్‌లు నిర్వహించారు. (వి.వి.)


అవి మీకు సాటిలేని దిగుబడులు యివ్వడం చూడండి



మీ పొలాలకు సాటిలేని పోషణ యివ్వండి.
గ్రోమోర్ ఎన్.పి.కె. 14-35-14 వాడండి.

ఆరోగ్యంగా పెరగటానికి, మనుషుల్లాగే పైర్లకు కూడా సరైన పోషణ చాలా అవసరం. పైరుకు ప్రధాన పోషక పదార్థాలు నత్రజని, ఫాస్ఫేటు మరియు పొటాషు. ఈ ముఖ్య పదార్థాలు మొక్కలకు సరైన పాళ్ళలో లభ్యం కావాలి.

పైరుకు సరైన పోషణ చేకూర్చడానికి బలమైన గ్రోమోర్ 14-35-14 అత్యుత్తమమైనది. దీనిలోని అధిక పాళ్ళలోగల ఫాస్ఫేటు తొలిదశలో మొక్కలకు అత్యవసరమైన బలాన్ని ఇస్తుంది. అట్టి ఆదిబలం పుంజుకుంటేనే మొక్కలు చివరిదాకా బలంగా ఉండి మరింత దిగుబడి నిస్తాయి. ఆదిబలమే ఆద్యంతం ఉండే బలం కూడా. ఇందులో మరో సుగుణం ఏమంటే గ్రోమోర్ 14-35-14లో వున్న ఫాస్ఫేటు —నత్రజనికంటే ఎక్కువగా ఫాస్ఫేటు కావలసిన వేరుశెనగ, ఇతర పప్పుజాతి పైర్లకు అన్నిటికంటే శ్రేష్ఠంగా పనిచేస్తుంది. ఇందులో ఉన్న ఫాస్ఫేటు, పొటాషు కూడా పంటలకు నాణ్యతనిస్తాయి. చీడపీడలకు తట్టుకొనే శక్తి నిస్తాయి. అంతేకాకుండా గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలోను, ఫాస్ఫేటు నీటిలో కరిగే రూపంలోను పైరుకు లభిస్తాయి. అందుచేత మొక్కలు పోషక పదార్థాలను పూర్తిగాను, సరైన పాళ్ళలోనూ తీసుకోగలుగుతాయి.

అందుకే ముందంజవేసే ప్రతి రైతు మొదట కోరుకొనేది గ్రోమోర్ ఎరువులే. గ్రోమోర్ 14-35-14 మీ పొలాలకు వేసి, వచ్చే అత్యధిక దిగుబడులను మీరే చూడండి.

చేనుకు చేవ, రైతుకు రొక్కం—గ్రోమోర్

గ్రోమోర్ 14-35-14

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీ దేవి రోడ్, సికింద్రాబాద్–500 003.

FDSH CFL 766/TL.



అత్తవారిళ్ళు ఆనందనిలయాలు కావాలంటే?...

ప్రతి అత్త... కోడల్ని కన్నకూతురులా
చూసుకోవాలి! అలాగే ప్రతికోడలు
అత్తలో అమ్మను చూడగలగాలి!!
అప్పుడే అత్తవారిళ్ళన్నీ
ఆనందనిలయాలవుతాయి!

చూడండి.. ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

అత్తవారిల్లు

నిర్మాత: ఏ.వి. సుబ్బారావు

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ

నవయుగ

వీర్య వ్యాధులకు ఉత్తమ చికిత్సా కేంద్రం

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమంతా అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ..రండి.

డా॥ దేవర, ఫోన్ 551
[illegible]
[illegible] మద్రాసు-17

సైలెంట్ మూవీహోం సినిమా ప్రొజెక్టర్



ధర రు. 90/-

వివరాలతో ఉన్న కేటలాగుకొరకు 40 పై సల స్టాంపు పంపండి. ఇంగ్లీషులో వ్రాయండి

FILM COMPANY
3, T.C.N. St, Sivakasi.

అందమైన అచ్చుపనులకు

స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్
మాచవరం, విజయవాడ 4



[illegible]



శ్రీమతి కృష్ణవేణి సమర్పించు

అన్నమయ్య మధుసూదన [illegible]

విడుదలైన అన్ని కేంద్రాలలో
అపూర్వ ఆదరణ!
భక్తిరసభరిత చిత్రాలు చూసే
ప్రేక్షకులకు కన్నుల పండుగ!!

లక్ష్మీ ఫిల్మ్స్ కంబైన్స్

చక్రధారి

(కలర్)

దర్శకత్వం: వి.మధుసూదనరావు నిర్మాత: యస్.ఆర్. అనురాధాదేవి

ఆర్ట్ డైరెక్టర్: పూర్ణ లిపి

పంపిణీ: జనతా పిక్చర్స్ ఆంధ్ర యస్.ఆర్.కె ఆర్ట్ కంబైన్స్ (ఖరగ్‌పూర్)

ఫిబ్రవరి 10 ఉదయం ఆటతో విడుదల!

పల్లవి ఆర్ట్ పిక్చర్స్

ఈతరం మనిషి

దర్శకత్వం వి.మధుసూదనరావు

నిర్మాతలు ఎస్.వెంకటరత్నం కె.రవీంద్రనాథ

లక్ష్మీ ఫిలింస్



విజయవాడ: శేష్‌మహల్ A.C
వైజాగ్: గీత్ A.C

ఫిబ్రవరి 11 విడుదల! ఉదయం ఆటతో

ప్రేక్షకులు వెయిక కళ్ళతో ఎదురు చూస్తున్న మధుర ప్రేమగాథ!

రిషికపూర్
నూతన అందాల తార రంజీతా
డేనీ

H.S. రవేల్ సృష్టి....

లైలా-మజ్ను

ఈస్ట్‌మన్ కలర్

సంగీతం మదన్‌మోహన్ & జయదేవ్

— శ్రీ ఫిలింస్

VEEKAY

ఫిబ్రవరి 25 విడుదల! ఉదయం ఆటతో

చిత్రాలయ కంబైన్స్

స్వర్గానికి నిచ్చెనలు

దర్శకత్వం: ఎన్.గోపాలకృష్ణ B.Sc.,

నిర్మాతలు: రామ-చంద్రన్ & పంజు అరుణాచలం

రఘురామ (తారకరామ)
శ్రీతారకరామ
నవభారత్

కృష్ణాజిల్లా హక్కుదార్లు: ప్రభాత్ ఫిలింస్ (విజయవాడ)



ఫిబ్రవరి 16 విడుదల! ఉదయం ఆటతో...

విజయ & సురేష్ కంబైన్స్

సావాసగాళ్ళు

ఘవాజికలర్

నిర్మాత డి.రామానాయుడు దర్శకత్వం బోయిన సు[illegible]

NVKR

ఆంధ్ర-సీడెడ్: నవయుగ నైజాం విజయ సురేష్ పిక్చర్స్